PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ఉదయం

321762

Andhra Patrika Regd (I)VJ No 49 విజయవాడ — బుధవారం — 22-2-84 — సంపుటం : 70 — సంచిక : 318 — పుటలు: 8 — వెల : 50 పైసలు — **

కేంద్రన్యాయశాఖ మంత్రిపై శాసనసభలో హక్కుల తీర్మానం: సభా సంఘానికి నివేదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావుపై ఒక సభ హక్కుల తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ మంగళవారంనాడు సభాహక్కుల సంఘానికి నివేదించింది.

రాష్ట్ర శాసనమండలిని రద్దు చేయాలని శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని పార్లమెంటుకు సమర్పించకుండానే అనధికారికంగా చట్టవిరుద్ధంగా తిరస్కరించడం ద్వారా శాసనసభా హక్కులను కేంద్ర న్యాయశాఖ మంత్రి ఉల్లంఘించారని, ఈ విషయాన్ని సభ హక్కుల సంఘానికి నివేదించాలని ప్రభుత్వ విప్ శ్రీ మాదినేని కిషన్‌రావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

సభా హక్కుల సంఘానికి ఈ విషయం నివేదించాలనే తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యత ప్రతిపక్షనాయకుడు మాలపరగా, "అధికార పక్షం మొండి వైఖరి" నిరసిస్తూ ఇందిరా కాంగ్రెస్ పక్షం సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ తీర్మానంపై సభలో సుమారు రెండు గంటల పు తర్జనభర్జనలు జరిగాయి.

శాసనమండలిని రద్దు చేయడానికి ఒక శాసనం చేయవలసిందిగా పార్లమెంట్‌ను కోరుతూ రాజ్యాంగంలో 169వ ఆర్టికల్ క్రింద తనకు సంక్రమించే అధికారాలలో శాసనసభ గత వర్షం 24వ ఒక తీర్మానం ఆమోదించింది.

పార్లమెంటుకు సమర్పించకుండానే ఈ తీర్మానాన్ని పరిశీలించి, తిరస్కరించే అధికారం రాజ్యాంగరీత్యాగాని, మరే చట్టం ద్వారాగాని ఏ మంత్రికీ లేదు. కేంద్ర మంత్రి మండలికి కూడా లేదు అని శ్రీ కిషన్‌రావు తన తీర్మానంలో పేర్కొన్నారు.

లెజిస్లేచర్‌ను రద్దు చేసే విషయములో పార్లమెంటుకు, రాష్ట్ర లెజిస్లేచర్‌కు మధ్య మధ్యవర్తిగా వ్యవహరించడానికిగాని, పార్లమెంట్ తరపున వ్యవహరించడానికిగానీ కేంద్రప్రభుత్వానికి రాజ్యాంగ రీత్యా అధికారంలేదు అని ఆయన పేర్కొన్నారు.

శాసనమండలి రద్దు విషయంలో ముఖ్యమంత్రికి కేంద్ర న్యాయ శాఖ మంత్రి గత డిశంబరు 31న వ్రాసిన లేఖను కూడా శ్రీ కిషన్‌రావు సభలో చదివారు.

"కేంద్రప్రభుత్వం ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించింది. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి రద్దు కోసం చట్టం చేయాలనే ప్రతిపాదనను అంగీకరించడం అసాధ్యమని ప్రభుత్వం భావించడం లేదు" అని ఆయన ఈ లేఖలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గత ఆగస్టు 9న వ్రాసిన లేఖకు సమాధానంగా ఆయన ఈ లేఖ వ్రాశారు.

ఈ సభా హక్కుల తీర్మానాన్ని చర్చించే అధికారం ఈ సభకు లేదనే అభిప్రాయాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మదన్‌మోహన్ వెలిబుచ్చారు. శాసనమండలిని రద్దు చేయాలనేతీర్మానం ఆమోదించే అధికారం సభకు ఉందని అన్నారు. అయితే ఇప్పుడు ఎదేశాలతో కూడిన ద్విసభ్యత అవలంబించడం సరికాదని నిపుణులతో చర్చించడం అవసరమని అన్నారు.

ఆయన అధికార పక్షాన్ని ఉద్దేశించి "మీరు కేంద్రంతో ప్రతిఘటనకు చాలా కుతూహలపడుతున్నారని, దీనికి చాలా ఎక్కువ ఖరీదు చెల్లించవ సి ఉంటుందని" అనగానే తెలుగుదేశం సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. శ్రీ మదన్ మోహన్ దాదు బెదిరిస్తున్నారని తెలుగుదేశం సభ్యుడు శ్రీ వి. లక్ష్మీనారాయణ అన్నారు.



ఈ 20వ న్యూఢిల్లీలో కుష్ఠువ్యాధి నివారణ 12వ అంతర్జాతీయ మహాసభ ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పాల్గొన్నారు.

కృత్రిమ వజ్రాలు

(టాస్) లెనిన్‌గ్రాడ్‌లోని అఖిల యూనియన్ హైడ్రోటెక్నికల్ కరెంట్ల సంస్థ వారు రెండు కిలోగ్రాముల బరువు గల కృత్రిమ వజ్ర పుటికాన్ని తయారించారు. డ్రిల్లింగ్, లేదర్ సాంకేతికపరిజ్ఞానాన్ని ప్రవర్తిత మొనర్చడంలో యీ కృత్రిమ వజ్రాలు సాయపడతాయి. ఇవి గట్టితనం, బాష్పీకరణ ఉష్ణత, అత్యధిక కాంతి వక్రీకరణ అనుపాతం వంటి ధర్మాలలో సహజ వజ్రాలను పూర్తిగా పోలి వున్నాయి. కృత్రిమ వజ్రాలలో రూపొందించే కళ్లజోళ్లు దాదాపు చదునుగా వుండి, అతి తక్కువ బరువు కలిగివుంటాయి.

అంటార్కిటిక్‌లో సోవియెట్ శాస్త్రవేత్తల అన్వేషణలు

సోవియట్ అంటార్కిటిక్ పరిశోధనా కేంద్రం "సయూజ్" బండ రాళ్లపై గల హిమ శిలల పై నిర్మింపబడి వున్నది. ఈ ఆరవ ఖండమందలి పరిస్థితులు యింతకు పూర్వం మరింత కటినంగా వుండేవని పరిశోధనలు తెలుపుతున్నాయి. ఈ నాడు మంచు లేని నేలల ప్రాంతాలు ఒకనాడు హిమ ఖండంతో కప్పబడి వుండేవి. ఈ హిమ శిలల క్రింద గల యిసుక రాతి పొరలలో బొగ్గు, వృక్ష కాండాల అవశేషాలు వున్నాయని కనుగొనబడింది. వాటి నమూనాలను సేకరించడం, యీ ఖండం నిర్మాణ స్వరూపాన్ని అధ్యయనం చేయడం అడుగడుగునా ముందుకు సాగుతున్నదని 'ప్రావ్దా' విలేఖరి తెలుపుతున్నారు.

ఈ దక్షిణ ధ్రువ మండలం భూగోళపు సహజ రిఫ్రిజిరేటరుగా పని చేస్తున్నది.. భూగోళ వాతావరణ నిర్మాణ క్రమంలో యిది గణనీయమయిన పాత్ర వహిస్తున్నది.ఇప్పుడక్కడ మేనికాలం. సోవియట్ పరిశోధనా కేంద్రమున్న ఎత్తయిన ఒయాసిస్ ప్రాంతంలో వారింజ, ఆకు వచ్చ నాచు మొక్కలు కన్పిస్తున్నాయి. 'సయూజ్' కేంద్రంజరుపుతున్న అంటార్కిటిక్ పరిశోధనలు ప్రకృతి పరిశోధనా రంగంలో నూతన పుటలను ఆవిష్కరించగల పని చెప్పవచ్చు. ఇక్కడ కనుగొనబడిన ప్రాచీన హిమానీ ఖండాల అట్టడుగు నుండి 2 కోట్ల సంవత్సరాల క్రితం ఇక్కడ రూపు దిద్దుకున్న హిమీకరణక్రమాన్ని అవగతం చేసుకుందుకు తోడ్పడతాయి.

"సయూజ్" పరిశోధనా కేంద్రం చుట్టు ప్రక్కల గల సరస్సుల పరిశీలన వల్ల ఆసక్తికరమైన అనేక కొత్త సత్యాలు వెల్లడి కావచ్చు. అంటార్కిటిక్ సరస్సుల పరిశీలన యిటీవలె ప్రారంభమయింది. మంచులో నిండి, తన గర్భంలో అనేక రహస్యాలను దాచుకున్న విక్టోరియా ప్రాంత మందలి వాండా సరస్సు యిటీవలె కనుగొనబడింది. దానిఅడుగు భాగాన గల నీటి ఉష్ణత 25 డిగ్రీల సెంటీగ్రేడుగా వుంది.

బాలల్లో ఎల్.ఎస్.డి. వ్యాప్తి

ఒట్టావా, ఫిబ్రవరి 21: కెనడా బాలల్లో ఎల్.ఎస్.డి. మత్తు మందు వాడకం త్వరితంగా పెరిగి పోతున్నదని వార్తలు తెలుపుతున్నాయి.

ఎక్కడపడితే అక్కడ చౌకగా లభించడం ఇందుకు కారణంగా చెప్పబడుతోంది.

స్కూలు పిల్లల్లో ఈ మత్తు మందు అలవాటును గురించి 1981లో జరిగిన ఒక పరిశీలన ప్రకారం 10 వ తరగతిలో 16 శాతం మంది దీనిని పుచ్చుకున్నట్లు అంగీకరించారు. అయితే నమ్మ మాదకాలకన్నా దీని వాడకం తక్కువట.

కెనడా ప్రజలు ఎల్.ఎస్.డి. ఎంత వాడుతున్నది సరియైన లెక్కలు లేవు. కాని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎల్.ఎస్.డి. ప్రమాణాన్ని చూస్తే పరిస్థితి చాలా దారుణం అనిపిస్తుంది.

1977 లో 34000 యూనిట్లు మందు పోలీసులవశం కాగా, 1980 లో 1,91,758 యూనిట్లకు, 1982 లో 2,06,776 యూనిట్లకు అది పెరిగింది.

పెనవుడు జీవాల సంఖ్య అదుపుకు చిట్కా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ఒక్క ఇంజక్షనుతో పెంపుడు జంతువుల ఉత్పత్తి పెరుగుదలను అదుపు చేసే పద్ధతిని జాతీయ ఇమ్యూనాలజీ సంస్థ (ఎన్.ఐ.ఐ) కనిపెట్టినది. ఈ ఇంజక్షన్‌ను ఆడ జీవాలకు బుతు సమయంలో ఇస్తారు. దానిలో 24 గంటలలో సెక్సు హార్మోనుల ఉద్రిక్తత అణగారి పోతుంది అని ఆ సంస్థ డైరెక్టరు ప్రొ.జి.పి. తల్వార్ నిన్న అంతర్జాతీయ బయో టెక్నాలజీ సదస్సులో చెప్పారు.

ఈ ఇంజక్షన్‌లో మోనోక్లోనల్ అనే నిర్దిష్ట యాంటిబాడీని ఉపయోగిస్తారు. దీనిని ఎన్.ఐ.ఐ. తయారు చేసింది. ఈ తయారీలో హైబ్రిడోమా అనే సాంకేతికవిజ్ఞానాన్ని ఉపయోగించింది. ఈ సంస్థ మరొక మోనో క్లోనల్ యాంటి బాడీని కూడా తయారు చేసింది. దానిని పంపాంజి పై ప్రయోగిస్తే గర్భ నిర్విత్తి జరిగింది. అది మనుష్యులకు కూడా ఉపయోగ పడవచ్చునన్నారు ప్రొ. తల్వార్.

మోనోక్లోనల్ యాంటిబాడీస్ కోట్లకొలది పరిశ్రమకు అవకాశం కల్గిస్తుంది అంటారు ప్రొ. తల్వార్. ఈ యాంటిబాడీస్‌ను వ్యాధి నిదాన పెట్టెల్లో ఎక్కడికైనా తీసుకు వెళ్లవచ్చు. కొన్ని వ్యాధులకు చికిత్సలో వాడవచ్చు.

హైబ్రిడోమా అనే పద్ధతిలో ఎలుక కాన్సరు, సెల్‌ను, కోరిన యాంటిబాడి సెల్‌ను సంకరం చేస్తారని ఆయన చెప్పారు.

గర్భధారణ జరిగిన వారం రోజులలోనే ఆ విషయాన్ని పసిగట్టే కిట్‌ను ఒకాక మోనోక్లోనల్ యాంటిబాడీనను ఉపయోగించి తయారు చేశారు. దానిని ఉపయోగించి ఇప్పుడనేక రకాల కాన్సరులను తొలి దశలోనే గుర్తించవచ్చు అంటారు ప్రొ.తల్వార్.

రాష్ట్రస్థాయిలో శాశ్వత ప్రాతిపదికపై విజిలెన్స్ కమిటీ ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 ప్రభుత్వం ప్రజల కు మరింత సన్నిహితం కావడానికి ప్రజల కష్టనిష్టూరాలను తీర్చడానికి వీలుగా త్వరలో రాష్ట్ర స్థాయిలో శాశ్వత ప్రాతిపదికపై విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంగళవారం ఉదయం శాసనసభలో తెలియజేశారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (బి. జె. పి.) శ్రీ ఎం. రామకృష్ణారావు, (శ్రీ ఎం. ఎర్రయ రెడ్డి, శ్రీమతి మల్లు స్వరాజ్యం (సి పి ఎ) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ సచివాలయంలో తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక ఏర్పాటుచేసిన ఫిర్యాదుల విభాగం పనిచేస్తున్నదని తెలిపారు.

ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి 1984 జనవరి వరకు 39066 ఫిర్యాదులు అందాయని ముఖ్యమంత్రి చెప్పారు. అన్ని కేసుల్లోను చర్య తీసుకోవడం జరిగిందని, 25001 కేసులలో తుది సమాధానాలు అందాయి అని ఆయన వివరించారు.

అనుబంధ ప్రశ్నలకు శ్రీ రామారావు జవాబిస్తూ రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదుల పరిశీలనకు విజిలెన్స్ కమిటి ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఈ కమిటి అబ్కారీ, అమ్మకం పన్ను, ఆటవీ శాఖ మొదలైన వాటికి సంబంధించిన ఫిర్యాదులను పర్యవేక్షిస్తుందని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (సి పి ఎం) ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ జిల్లా స్థాయిలో ప్రతి నెలా జరిగే సమావేశంలో కర్షకులు తమకు వచ్చే ఫిర్యాదులను దీర్మాదం చేస్తున్నారని అన్నారు. ఫిర్యాదుల విచారణ శాసనసభ్యుల ఎదుట్ల ముగా జరగాలని, శ్రీ రాఘవరెడ్డి సూచించారు.

ఫిర్యాదుల విభాగం చేస్తున్న పనిపట్ల ఇంకా తమకు తృప్తి లేదని, ఇంకా కట్టుదిట్టంగా ఉండే విధానాలు రూపొందిస్తామని, ఏ విధంగా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లాలో పరిశీలిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల కష్టనిష్టూరాలు తెలుసుకుని అందరికీ న్యాయం కలిగించాలన్నదే తమ ఉద్దేశమని, అందుకే రాష్ట్ర స్థాయిలో శాశ్వత ప్రాతిపదికపై విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలను కొంటున్నామని ఆయన తెలిపారు.

సచివాలయంలో ఫిర్యాదుల విభాగాన్ని సెక్షను ఆఫీసర్ చేత గాక, సెక్రెటరీ హోదాగల అధికారిచే నిర్వహింపజేయాలని బి. జె. పి. నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు సూచించగా ఆ విషయం పరిశీలించగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

అధికారులకు శాసనసభ్యులు వ్రాసే లేఖలకు సమాధానాలే రావడం లేదని కుమారి త్రిపురాన వెంకటరత్నం (తె. దే.) ఫిర్యాదు చేశారు. కొందరు అధికారులు ప్రభుత్వ విధానాలను సరిగ్గా అమలు చేయకపోవడాన్ని కూడా గమనిస్తున్నామని, వారిపై తీవ్ర చర్యలు గైకొనగలమని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

సి. ఆర్. పి. దళంపై చేతిబాంబులతో దాడి

చండీఘర్, ఫిబ్రవరి21: ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నేటి ఉదయం అమృతసర్‌లోని చట్నారి గలి వద్ద చేతి బాంబులతో సి. ఆర్. పి. ఎస్. దళంపై దాడి చేశారు. వీటిలో ఒక చేతి బాంబుప్రేలిందని, అయితే ఎవరూ గాయపడలేదని అధికార వార్తలు తెలియజేశాయి ప్రేలని మరొక బాంబును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతమంతా గట్టి కాపలా పెట్టారు. ఈ సి. ఆర్.పి. ఎస్. దళానికి డి.ఎస్.పి. శ్రీ బోగీందర్‌సింగ్, నాయకుడుగా వున్నారు.

వీర్రవాదులుగా అనుమానించబడుతున్న కొందరుగుర్తుతెలియని వ్యక్తులు గతరాత్రి భాటిండాపట్టణంలో కొన్నిప్రార్థనాస్థలాలకు నిప్పు పెట్టినట్లు మరొక అధికార వార్త తెలియజేసింది. అయితే ఈ సంటలను అర్పివేయడం జరిగింది.

హెచ్చరిక పూర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో గల టాండా వద్ద ఒక ప్రార్థనా స్థలంపై బాంబు విసరబడిందని, అయితే ఈ బాంబుప్రేలలేదని వేరొక వార్త తెలియజేసింది. వివరాలు అందవలసి వుంది.

పాటియాలాలో మళ్ళీ కర్ఫ్యూ

పాటియాలా, ఫిబ్రవరి 21 : నేటి ఉదయం 10 గంటల నుంచి రేపు ఉదయం 9 గంటల వరకు పాటియాలాలో మళ్లీ కర్ఫ్యూ విధించారు. ఫిబ్రవరి 15 నుంచి ఈ పట్టణంలో విధించిన కర్ఫ్యూ నేడు ఉదయం 9 గంటల నుంచి ఒక గంటసేపు సడలించారు.

హర్యానాలో అల్లర్లను నిరసిస్తూ అఖిల భారత శిఖ్కు సమాఖ్య నేడు ఎగరంలో హర్తాల్‌కు ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని నేడు ఒక గంట మాత్రమే కర్ఫ్యూ సడలించారు. మామూలుగా అయితే 3 గంటల సేపు సడలించాలని అనుకున్నారు.

హర్యానాకు అకాలీదళ్ ఉన్నతస్థాయి సంఘం

అమృతసర్, ఫిబ్రవరి 21: హర్యానాలో ఇటీవల జరిగిన దుర్ఘటన సంఘటనలు పురస్కరించుకుని పానిపట్, కర్నాల్, జింద్‌లలో పరిస్థితిని పరిశీలించడానికి ఉన్నత స్థాయి బృందాన్ని పంపాలని అకాలీదల్ అధిష్ఠాన వర్గం నిన్న రాత్రి నిర్ణయించింది.

అకాలీదల్ అధిష్ఠాన వర్గం నిన్న రాత్రి నాలుగు గంటలపాటు సమావేశమైంది. ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక చర్చలకు హాజరైన నాలుగు పార్టీల నాయకులు పంపదలచిన బృందంలో సభ్యులుగా ఎంపిక చేశారు.వీరు శ్రీయుతులు ప్రకాశ్‌సింగ్‌బాదల్, గురుచరణ్‌సింగ్‌తోహ్రా, సూర్జిత్‌సింగ్ బర్నాలా, బల్వంత్‌సింగ్, రణదీర్‌సింగ్ చీమా.

పార్టీ అధిష్ఠాన వర్గం ఈ నెల 23 వ తేదీన మళ్లీ సమావేశమై ఈ బృందం ఇచ్చే నివేదికను పరిశీలించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

రాజ్యాంగంలోని 25 వ అధికరణాన్ని రద్దుబెట్టడానికి పార్లమెంటు సమావేశం ఈ నెల 27 న ప్రత్యేక జరపాలన్న నిర్ణయం మారే వీలు లేదని అకాలీ అధిష్ఠానవర్గం తెలియజేసింది.

చెకోస్లోవాకియా ప్రధానికి ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : చెకోస్లోవాకియా ప్రధానమంత్రి శ్రీ వాలిమిర్ స్ట్రాగల్ భారత్‌లో మూడురోజుల పర్యటన నిమిత్తం నేటి ఉదయం ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు ఆదర పూర్వక స్వాగతం లభించింది.

విమానాశ్రయం వద్ద ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, విదేశాంగ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు,ఆర్థికమంత్రి ప్రణబ్‌ముఖర్జీ, రక్షణమంత్రి వెంకటరామన్ శ్రీ స్ట్రాగల్‌కు స్వాగతం చెప్పారు. శ్రీ స్ట్రాగల్ ప్రతినిధి వర్గంలో ఉపప్రధాని శ్రీ గెర్లా, విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ అర్బన్‌కూడా వున్నారు.

ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలపై శ్రీమతి ఇందిరాగాంధితో చెక్ ప్రధాని చర్చలు జరుపుతారు.

హోటల్ కార్మికులు సహకార హోటళ్లను ఏర్పాటుచేస్తే సహాయం: ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి21: హోటళ్ల సమ్మెవల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులు సహకార సంఘాలుగా ఏర్పడి హోటళ్లు ప్రారంభిస్తే వారికి ప్రభుత్వం సహాయ సౌకర్యాలు అందజేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు వెల్లడించారు.

ఈ నెల 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా హోటల్ యజమానులు హోటళ్లను మూసివేసిన అంశాన్ని శాసనసభలోని 329వ నిబంధన క్రింద వివిధ పక్షాలకు చెందిన 21 మంది సభ్యులు మంగళవారం సభలో ప్రస్తావించినపుడు ముఖ్యమంత్రి శ్రీ రామారావు సమాధానం చెబుతూ, యీ నెల 20న తిరిగి సమావేశం జరపడానికి ప్రభుత్వం వద్ద అంగీకరించి హోటల్ యజమానుల సంఘం నాయకులు 15వ తేదీనుండి సమ్మె ప్రారంభించడం దురదృష్టకరమన్నారు.

ఈ సమస్యను సామరస్య ధోరణిలో పరిష్కరించుకోడానికి ప్రభుత్వం సంసిద్ధమేనని, అయితే హోటల్ యజమానులు యిచ్చిన మాటకు విరుద్ధంగా ప్రవర్తించారని, ప్రభుత్వానికి కూడా ఒక గౌరవం ఉన్నదని, దీనిని ఎవరికీ అమ్ముకోదని శ్రీ రామారావు స్పష్టం చేశారు. అయితే సమస్య పరిష్కారానికి హోటల్ యజమానులు ఎస్తే వారిలో సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదన్నారు.

హోటల్ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎంతమాత్రం విస్మరించదని ముఖ్యమంత్రి చెబుతూ, వారు సహకార సంఘాలుగా ఏర్పడిగాని, స్వతంత్రంగాగాని హోటల్ ప్రారంభిస్తే వారికి ప్రభుత్వ నిర్ణీతధరలకు నిత్యావసర వస్తువులసప్లయి చేయడమే గాక, ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం చేయప్రయత్నిస్తుందని చెప్పారు.

హోటల్ యజమానులతో ప్రభుత్వం 11 సమావేశాలు జరిపిందని, రెండు సమావేశాలకు తాము హాజరయ్యామని ఆకలిలో అన్నార్తులై వచ్చిన పేదవారు తినే తినుబండారాలకు ప్రభుత్వం [illegible] యించిన ధరలు అమలు జరిపి [illegible] కట్టుకోవలసి దిగా వారిని కోరామని 2వ తేదీన తిరిగి సమావేశం జరుపుతున్న దృష్ట్యా 15 నుండి అమల పరచదలచిన ధరలను 23వ తేదీకి వాయిదా వేసుకున్నామని, అయితే హోటల్‌వారు 15వ తేదీనుండి సమ్మె చేయడానికి నిర్ణయించుకున్నారని ముఖ్యమంత్రి వివరించారు.

ప్రభుత్వం కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నందున హోటళ్ల బంద్ వలన ప్రజలు అంతగా యిబ్బంది పడలేదన్న

(మిగతా 8 వ పేజీలో)

మిగులు జిల్లాల నుండి తరుగుజిల్లాలకుధాన్యంరవాణా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21: లెవీ లేనిబియ్యం రాష్ట్ర వ్యాప్తంగా ధారాళంగా ప్రజలకు లభ్యం కావడానికి వీలుగా మిగులు జిల్లాల నుండి తరుగు జిల్లాలకు ధాన్యం, బియ్యం రవాణాలపై ఆంక్షలు ధించరాదని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లులను ఆదేశించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు మంగళవారం ఒక ప్రకటన చేస్తూ న్యాయమైన ధరలకు బహిరంగ విపణిలో బియ్యం తగి తగా లభ్యం కావడానికి మిగులు జిల్లాల నుండి అభ్యంతరం లేదని ధృవీకరించే సర్టిఫికెట్‌లపై ధాన్యాన్ని తరుగు జిల్లాలకు తీసుకు వచ్చి వాటిని వినియోదారులకు అమ్మింపవలసిందిగా జిల్లా కలెక్టరును ఆదేశించినట్లు ముఖ్య మంత్రి చెప్పారు. రాష్ట్రంలో చేసేసిన బియ్యం చిల్లర అమ్మకాలపై ఎటువంటి నిబంధనలు ఉండ రాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ చర్య వల్ల రాష్ట్రంలో బియ్యం అమ్మకం లభ్యం కాగలదని ధరలు తగ్గుతుతో వెట్టడానికి సాధపడ గలవని ముఖ్యమంత్రి అన్నారు

రాష్ట్రంలో వాయుదూత సర్వీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : కడప, రాజమండ్రి, వరంగల్, విజయవాడ, రేపు పలికలు కలిపి విమాన సర్వీసు నడిపే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో వుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి మేలు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

వాయుదూత విస్తరణ కార్యక్రమం రాయలసీమలో కడప, రాజమండ్రి, వరంగల్ అనుసంధాన జరిపి కేంద్రాలని అయిన చెప్పారు. వాయుదూత పట్టణాల గురించిన సర్వేజరుగుతోందని, ఆర్థికంగా లాభదాయకమని ఈ సర్వేలో తేలితే, ఆ విమానాశ్రయాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

సంజయ్ ఆస్తిలో వరుణ్ వాటా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21:శ్రీసంజయగాంధి ఆస్తిలో శ్రీమతి ఇందిరాగాంధి,శ్రీమతి మేనకా గాంధి, కుమారుడు ఫిరోజ్ వరుణ్‌గాంధిలకు ఒక్కొక్కరికి మూడింట 5 వంతు వాటా వస్తుందని ఢిల్లీ జిల్లా కోర్టు నోటీసు జారీ చేసి నేడు ప్రకటించారు.

శ్రీమతి ఇందిరా గాంధి తన వాటాను తన మనుమనికి యిచ్చినందున వరుణ్ గాంధికి మూడింట రెండు వాటాలు, తండ్రి ఆస్తిలో లభిస్తుందని న్యాయమూర్తి అన్నారు.

మాటలే, చేతలు శూన్యం: మదన్‌మోహన్ విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : తెలుగు దేశం ప్రభుత్వానికి మాటలేగాని, చేతలులేవని శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎ. మదన్ మోహన్, విమర్శించారు.

1984–85 సంవత్సరపు రాష్ట్ర బడ్జెటుపై మంగళవారం శాసన సభలో శ్రీ మదన్ మోహన్ చర్చను ప్రారంభిస్తూ, తెలుగు దేశం ప్రభుత్వంఎన్నికల వాగ్దానాలను అమలు జరుపటం లేదనీ, ఈప్రభుత్వ హయాంలో వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తులు బాగా పడిపోయాయనీ, అన్నారు.

ఈ సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో రు. 113 కోట్లు పైచిలుకు లోటుచూపినప్పటికీ, ఈ ప్రభుత్వం ప్రజలకు మేలుసంపాదించేందుకు అమలు చేసే పథకాల వలన ఈ లోటు రూ. 200 కోట్లకు పెరుగ గలదని, శ్రీ మదన్ మోహన్ హెచ్చరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న కిలోరెండు రూపాయల బియ్యం పథకం పెద్ద మోసం అని ఆయన విమర్శించారు. ఆహార ధాన్యాలతోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని ఆయన అంటూ, కనీసం బియ్యం వ్యాపారం

(మిగతా 8 వ పేజీలో)



కలైడోస్కోప్

అర్జంటుగా మన ఆఫీసులో ఎవరికైనా ఎసరు పెట్టనయ్యా మా అల్లుడికి ఆ ఉద్యోగం కావాలిట!

మంత్రిని తొలగించిన తీరుపట్ల మండలిలో ప్రతిపక్షాల ఆక్షేపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: కార్మిక మంత్రి శ్రీ రామచంద్రరావును ఓటర్ల జాబితాలో యిరికించి అవినీతి పరుడని చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించిన తీరుపట్ల శాసన మండలిలో ప్రతిపక్ష సభ్యులు తీవ్రఅభ్యంతరం చెప్పారు.

శాసన మండలిలో సోమవారం 311వ నిబంధన క్రింద ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ యిలా ఉచ్చువేయడం దేశంలో ఎక్కడా జరుగలేదని అవినీతి అరికట్టడం మంచిదే అయినా దానికి వికృత పద్ధతులు వాడరాదని అన్నారు.

ముఖ్యమంత్రి యిటీవల సభలో మాట్లాడుతూ అవినీతిని అరికట్టడంలో విఫలమయ్యామని చెప్పారు. అయినా అరికట్టే ప్రయత్నం సాగిస్తున్నారు. మంచిదే కాని దానికి అనుసరిస్తున్న పద్ధతి ఏమిటి? అది చట్టసమ్మతంగా ఉండాలి అని ఆయన అన్నారు.

మహిళలపై అత్యాచారం జరిపే వారి తలలు నరికి మీ కాళ్ళవద్ద ఉంచుతాను, కమ్యునిస్టులను పీకివేస్తాను అని ముఖ్యమంత్రి సభలో అన్నారు.

కాని అలా చేయడానికి చట్టం అనుమతించదు. ఏదో ఆయన ఆవేశంలో అన్నారని అనుకొన్నాము. ఇప్పటివరకు ఆయన ఎవరి తలలు నరికలేదు. చట్టం అనుమతించనందువల్ల అలా చేయలేదని అనుకుంటున్నాము. అవినీతి పరులను మేము భుజాన వేసుకోవలసిన అవసరం లేదు. స్వప్రయోజనంకోసం అధికారపార్టీ యే అలా చేయవచ్చు వస్తుంది. అవినీతిపరుడనిచూచాయగా తెలిసినా కారణం చూపకుండా మంత్రిని తొలగించే అధికారం ముఖ్యమంత్రికి ఉంది. కాని ఈ పద్ధతిన తొలగించి క్షాళన చేస్తానడం ప్రజలను మభ్య పెట్టడమే నని ఆయన అన్నారు.

హత్య చేసి పారిపోతున్న వానిని జనం పట్టుకొని కోర్టు ఏలాగో మరణ శిక్ష విధిస్తుందనే భావంతో ప్రజలు హంతకుని కాళ్ళు చేతులు విరగగొట్టడానికి అంగీకరించరు. అలాగే మంత్రిని ఇలా తొలగించడము సమంజసంకాదు.

ఇట్టి సంఘటనలు మున్ముందు జరిగితే వాటికి మార్గదర్శకసూత్రాలు ఏర్పరచడానికి ఈ సంఘటనపై న్యాయవివారణ జరిపించాలని శ్రీ రోశయ్య కోరారు.

ఒకరిని పట్టుకోవడానికి ఉచ్చు వేయడం కూడా నేరమేనని శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (భారతీయ జనతా పార్టీ) అన్నారు. దబ్బు ఎవరిని అడిగాలో అతనిని వంచకుండా రిపైర్డ్ పోలీసుకు దబ్బు యిచ్చి వంచడం ఆనోట్లపై ముఖ్యమంత్రి దస్కతుపెట్టడం నా45 సంవత్సరాల న్యాయవాద వృత్తిలో యిదే మొదటి కేసు.

ఆమంత్రేమో యిదంతా అభూతకల్పన అని ఆరోపణ చేస్తున్నారు. ఈ కేసులో ఇరువురు ముద్దాయిలే ఇద్దరు ప్రాసిక్యూటరులే అని ఆయన అన్నారు.

ఆమాజీ మంత్రిపై లంచం కేసు పెట్టాలి. లేని పక్షంలో కేసు బనాయించిన వేస్తుడుగా ముఖ్యమంత్రి మారుతాడని ఆయన హెచ్చరించారు.

ముఖ్యమంత్రి ఈ సంఘటన జరిగిన మూడు రోజుల వరకు ఏమీ చెప్పకపోవడం ఏదారినే అనుమానం వస్తున్నదని శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (సి. పి. ఐ) అన్నారు. ఇంకో నలుగురయిదుగురు మంత్రులను ముఖ్యమంత్రి హెచ్చరిక చేసినట్లు తెలిసిందని వారిపై కూడా విచారణ జరిపించాలని ఆయన అన్నారు.

అవినీతిని అరికట్టడానికి మంత్రిని తొలగించడం మంచిదే అయినా అదినాటక పక్కీలో జానపద పక్కీలో ప్రజలను మభ్య పెట్టే విధంగా జరిగిందని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు.

ఈ ఆరోపణపై మంత్రిని తొలగించడం చాల సాహసోపేతమైన సముచిత చర్య కాని ఇలా గొడవ జరిగే విధంగాచేసి ఉండవలసిందికాదని శ్రీ మోటూరు హనుమంతరావు (మార్క్సిస్టు) అన్నారు. అవినీతిని పట్టలేము. తప్పించుకునే అవకాశాలు అనేకం బ్లాకు మార్కెటీరులను ఉరితీయాలని ప్రకటించిన జవహర్‌లాల్ తన జీవితకాలంలో ఒకరిని కూడా ఉరితీయలేదు.

ఇది శ్రీ రామచంద్రరావుకు ముఖ్యమంత్రికి మధ్య వ్యవహారం కాదని దీనిపై న్యాయ విచారణ జరిపించాలని శ్రీ సి. నరసిరెడ్డి (జనతా) అడిగారు.

ఇది మంచిదే కాని నాటక పక్కీలో జరుగడం అనుమానం కలిగిస్తోందని శ్రీ ఏ. శ్యామసుందరరావు (ఉపాధ్యాయ) అన్నారు

మంత్రులు ఏమి చేయకున్నా వేళాక్కడినే అవినీతి ఎదుర్కొంటున్నారు అని ముఖ్యమంత్రి ప్రజలను మభ్య పెట్టజూస్తున్నారనే సందేహం వస్తున్నది. ముఖ్యమంత్రి చేపు వినిపిస్తే మంత్రికి వినిపించలేదని దానిని రామకృష్ణ స్టూడియోకి పంపి చేపుద్వని పెంచారని తెలిసింది. ఇది నిజమేనా అని ఆయన ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి తన సన్నిహితులుచెవిలో వూదింది విని యిలా మంత్రులపై చర్య తీసుకుంటే మంత్రివర్గం ఉమ్మడి బాధ్యత ఎలా నిర్వహిస్తున్నదని ఆయన ప్రశ్నించారు.

అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్యతో పది సంవత్సరాలు గడిపి శీలాన్ని శంకించి భార్య శీలం పరీక్షించ వలసిందిగా భర్త ఒకరవుడినీ పంపించిన విధంగా ఏడాది ఆ మంత్రితో గడిపి పరీక్షించవలసిందిగా పోలీసు అధికారిని ముఖ్యమంత్రి పంపారని, సభ నవ్వుమధ్య శ్రీ ఎస్. జనవ పున్నయ్య (ఇం. కాం) చెప్పారు.

మంత్రివర్గంలో ఒక లంచగొండిఉన్నాడని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు. ఇంకా ఎందరుమంత్రులు లంచగొండులు. వారెంతకాలంగా లంచాలు తీసుకుంటున్నారు. అని ఆయన అన్నారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ ఎస్. రామమునిరెడ్డి నెల్లూరుజిల్లా అల్లూరు గ్రామంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ బెజవాడ పాపిరెడ్డి (అధ్యక్షుడు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్), శ్రీ సి. బాలవెన్నయ్య (జిల్లా పరిషత్తు అధ్యక్షుడు), డా. వై. చంద్రశేఖరరెడ్డి (లయన్స్‌క్లబ్ శెక్రటరీ), వై. రాజారాంరెడ్డి (అధ్యక్షులు) కూడా చిత్రంలో ఉన్నారు.

పోలీసు లాఠీచార్జిపై మండలిలో తీవ్ర నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: ప్రభుత్వం ఆమోదించిన కోర్కెలను అమలు చేయాలని కోరుతూ సచివాలయం ముందుప్యాప్తి అధ్వర్యాన ప్రదర్శన చేసిన ఉపాధ్యాయులను శుక్రవారం పోలీసులు దూపించి పాశవికంగా కొట్టడం పట్ల శాసనమండలి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

ఉపాధ్యాయ ప్రతినిధులు ముగ్గురు సభ్యులు తలకు కట్టుతో సభలోకి రాగా సభలో సంచలనం బయలు దేరింది.సభ ఆరంభం కాగానే తమపై జరిగిన దాడిని వారు ప్రస్తావించబోగా ప్రశ్నోత్తరాల సమయం తరువాత చర్చించ వచ్చునని సభాధ్యక్షుడు శ్రీ ముక్తీశ్వర్ షా చెప్పారు.

గాయాలతో వచ్చిన సభ్యులను వెంటనే అసుపత్రికి పంపాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. కాని వారు సభలోనే ఉండి ప్రశ్నోత్తరాల సమయం తరువాత పోలీసుల దురాగతాన్ని వివరించారు.

పోలీసుల దవర్జన్యంపై న్యాయ విచారణ జరిపించాలని తలకు కట్టు గల శ్రీ మార్పు బాలకృష్ణమ్మ (ఉపా) బలహీనమైన స్వరంలో డిమాండు చేశారు.శ్రీడి. రామిరెడ్డి, శ్రీ యం. జె. మాణిక్యరావు కూడా తలకు బ్యాండేజీలతో వచ్చారు.

శాసన సభ్యులు, మహిళలు,ఉపాధ్యాయులు అనే విచక్షణ లేకుండా అనరాని దుర్భాషలాడి నిర్దాక్షిణ్యంగా లాటీలతో కొట్టిన పోలీసు అధికారులను ఎ. సి. పి శ్రీ సత్యనారాయణ సహా బదిలీ చేసి విచారణ జరిపించాలని శ్రీ బాలకృష్ణమ్మ కోరారు.

శాసన మండలి సభ్యులే నే పోలీసులు చితుక కొడితే ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. వంద మందికి పైగా గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని ఎంత ప్రాదేయపడినా రెండు గంటల దాకా పట్టించుకొన్న వారు లేరని ఆయన ఫిర్యాదు చేశారు.

జొన్నల సంచులను, బియ్యం సంచులను లారీలలో కుక్కినట్లు శాసన సభ్యులను ఎత్తి లారీలలో వేసి 20 మంది పట్టే వాహనాలలో 60 మందిని పోలీసులుకుక్కారని శ్రీ డి. రామిరెడ్డి చెప్పారు.

గతంలో శ్రీ రెడ్డి అనే ఒక పోలీసు అధికారి శాసన మండలి ప్రాంగణంలోనేతనతో శ్రీ లోశయ్య శ్రీ మహేంద్ర నాథ్‌లతో దురుసుగా ప్రవర్తించిన విషయం ఆతరువాత అతడు క్షమాపణ చెప్పుకోవలసిన విషయం శ్రీ డి. సూర్య ప్రకాశ రెడ్డి ప్రస్తావించగా ఆ పోలీసు అధికారి పేరు శ్రీ రామ్ భూపాల్ రెడ్డి అని శ్రీ షాగురుత్తు చేశారు.

మంత్రుల మెప్పు కోసం పోలీసులు నిర్దాక్షిణ్యంగా టీచరులను కొట్టారని చెప్పుతూ ప్రజలసేవం తృప్తి పాత్రులు అధికారులు, మంత్రి గారల మతులు మందమైన అని శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ ఒక పద్యం చదివారు.

శ్రీ కె. కోటేశ్వరరావు శ్రీ డి. శివరాజు రాజు: శ్రీ ఎ.శ్యామసుందర్, శ్రీ తాడేపల్లి ముసలయ్య, శ్రీ కె. రోశయ్య ప్రభృతులు కూడా పోలీసు దుశ్చర్యలను ఈసడించారు.

విద్యామంత్రి శ్రీ పి. ఆనందగజపతి రాజు ఈ సంఘటన పట్ల విచారం వ్యక్తపరచారు. ఉపాధ్యాయ ప్రతినిధులలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. అయితే టీచరుల కోర్కెలన్నీ అంగీకరించడానికి ప్రభుత్వ వనరులు చాలవని ఆయన అన్నారు.

లాటీఛార్జిచేయడం హైకోర్టు వ్యవహారమని దీనిపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు రెండు మాటలలో సమాధానంముగించారు.

ఈ విషయం తనకు బాధ కలిగించిందని ఉపాధ్యాయులు ఒకవైపు, శాంతి భద్రతలు కాపాడే పోలీసు అధికారులు అటువైపు ఉన్నారు. అన్నీ తెలుసుకుని ఆలోచించి న్యాయం చేస్తా అని ముఖ్యమంత్రిహామీ యిచ్చారు. దీనితో సభ్యులు తృప్తిచెందక పోలీసు అధికారులతో క్షమాపణ చెప్పించాలని గట్టిగా కోరారు.

నీవ పదాలు వాడి ఉంటే అధికారులచేత క్షమాపణ చెప్పించ చదానికి తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

తణుకు తాలూకా పిట్టంబేమవరం గ్రామములో సుమారు లక్షరూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించిన సహకారసంఘ భవనానికి ప్రారంభోత్సవం చేస్తున్న (సొసైటీ స్థల దాతలు) గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ మండా సూర్రెడ్డిగారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్న సంతర్పణ జరిగింది.

కనిపిస్తే కాల్చివేత: హర్యానాలో ఉత్తర్వు

చండీఘర్, ఫిబ్రవరి 21 : దేవపూజా పవిత్ర స్థలాల పట్ల దూషణతిరస్కార దోరణిలో అవమానకర చర్యలనూ హింసా దవర్జన్య కార్యకలాపాలనూ అరికట్టటానికి అక్రమ చర్యలను సాగించే వారిని "చూడగానే కాల్చివేతకు"హర్యానా ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్, దేశీయాంగ మంత్రి శ్రీ పి. సి. సేటీని కలుసుకున్న మీదట, యీ ఉత్తర్వులను శ్రీ భజన్‌లాల్ జారీ చేశారు.

పానిపట్టులోనూ జింద్‌లోనూ దవర్జన్య హింసాకాండసాగి సుమారు 20 మంది మృతి చెందిన వర్యావసానంగా యీ ఉత్తర్వులు చేయ బడినవి.

పానిపట్‌లో జరిగిన సంఘటనలలో మృతి చెందిన వారి సంఖ్య 8కి పెరిగింది.

హర్యానా అంతటా సెక్షన్ 144 సి.ఆర్. పి. సి. క్రింద నిషేధాజ్ఞలు విధించ బడినవి. పూరేగింపులూ బహిరంగసభలను రాష్ట్రం అంతటా నిషేధించారు.

జింద్‌లో రెండు మతవర్గాలవారు సంఘర్షణకు తలపడగా, వారిని విడదీసి చెల్లా చెదురుగా తరిమి వేసే నిమిత్తం పోలీస్ వారు కాల్పులు జరిపినప్పుడు, 25 మంది గాయపడ్డారు.

గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం అందరినీ విడుదల చేశారు.

హర్యానాలోని గోహనా రైల్వేస్టేషనులో రైలు బాటపై అడ్డంకులు కల్పించి బొంబాయి ఎక్స్‌ప్రెస్ బండి ఆలస్యం కావటానికి కారకులైన కొందరు విద్యార్థులను పోలీస్ వారు చెల్లాచెదరు చేశారు.

కయాధర్‌లో శనివారం నాడు ఒకవ్యక్తి మృతికి నిరసన తెల్పే నిమిత్తం జరుపబడిన మరొక పూరేగింపు ప్రదర్శకులను కూడా పోలీస్, చెల్లా చెదురుగావించారు.

పానిపట్, కర్నాల్‌లలో సరిహద్దు భద్రతా దళం (లేక బి ఎస్ ఎస్) సిబ్బందినీ, రాష్ట్ర పోలీస్ దళాలనూ వెలకొల్పారు.

ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ వెంటరాగా, దేశీయాంగ మంత్రి శ్రీ పి. సి. సేటీ, పానిపట్, కర్నాల్‌లను సందర్శించి తిరిగి ఢిల్లీ చేరుకొన్నారు.

జలంధర్‌లో కర్ఫ్యూ 22 ఉదయం వరకు పొడిగింపు

జలంధర్‌లో కర్ఫ్యూ నేటి ఉదయం 6 వరకు 14 గంటల సేపు సడలించి అత్యాత 22 ఉదయం 6 గంటల వరకు జలంధర్ జిల్లా మేజిస్ట్రేటు శ్రీ ముకుంద్ బోసే కర్ఫ్యూ పొడిగించారు.

గ్రెనేడ్ కొనటంలో కేంద్రం విఫలంఅయిందని సి పి ఐ (ఎమ్) పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్ సింగ్ సూర్‌జిత్ నిన్న ప్రధాన మంత్రికి వ్రాసిన ఒక లేఖలో విమర్శించారు.

రాంచి, ఫిబ్రవరి 21: గుంతకు 20 కి. మీ దూరంలో శనివారం ప్రయివేటు బస్సు బోల్తా కొట్టిన ప్రమాదంలో 40 మంది ప్రయాణికులు గాయపడ్డారు.

రాజ్యసభ ఎన్నికలు: తెలుగు దేశంకి మార్క్సిస్టు మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 21: మార్చిలో రానున్న రాజ్యసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మార్క్సిస్టు పార్టీ మద్దతు ప్రకటించింది.

పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు 18 — 19 తేదీలల్లో ఇక్కడ శ్రీ కె. సత్యనారాయణ అధ్యక్షతన జరిగాయి. కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య సమావేశ నిర్ణయాలను పత్రికలకు వివరిస్తూ, ఇందిరా కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలతోనూ, ఇందిరా కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలతోను తెలుగు దేశం పార్టీ సిబ్బందితోనూ దృష్ట్యా, ఆ పార్టీ విజ్ఞప్తిని ఆమోదించాలని నిర్ణయం తీసుకొన్నట్లు వివరించారు.

కడపజిల్లా ఆలంఖాన్‌పల్లి కాల్పుల సంఘటనపై న్యాయ విచారణకు ఉత్తర్వు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అసలు సమస్యను అన్ని పక్షాలతో చర్చించి పరిష్కార చర్యలు గైకొనాలని సమావేశం కోరింది.

రాయలసీమ సమస్యపై ఒక తీర్మానం చేస్తూ, అక్కడ ఇతర ప్రాంతాలకు చెందిన వారు 22 వేల మంది ప్రభుత్వోద్యోగాలలో వున్నారని జరుగుతున్న ప్రచారం అతిశయోక్తితో కూడినదే అయినా, పరిస్థితిని క్రమేపీ సర్దుబాటు చేసుకోవాలని, ఉద్యమం సాగిస్తే విచ్ఛిన్నకరి శక్తులకు ఉపయోగపడు తుందని గతంలో రెండు ఉద్యమాల వలన జరిగిన నష్టాన్ని గుర్తుంచుకోవాలని మార్క్సిస్టు పార్టీ హెచ్చరించింది.

రాయలసీమకు నదీ జలాల విషయంలో అన్యాయం జరిగిందని, అందుకు ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వంతో పాటు రాయలసీమ కాంగ్రెసు నాయకులది కూడా బాధ్యత వున్నదని, అదనంగా 100 టి. ఎం. సి. నీరు అంటే 10 లక్షల ఎకరాల సాగుకు నీరు ఇవ్వడం న్యాయం, సాధ్యం అని పేర్కొంటూ, తుంగభద్ర హైలెవెల్ కాలువ ద్వారా అనంతపురానికి అదనంగా నీరు పుచ్చేట్లు కాలువలు త్రవ్వాలని శ్రీశైలం కుడి కాలువను మైలవరం వరకు పొడిగించి పూర్తి చేయాలని పులివెందుల, ఆదోనిలకు, హెన్నార్ కాలువలను చేపట్టాలని అలాగే తెలంగాణా తదితర దుర్భిక్ష ప్రాంతాల సంక్షేమానికి వినియోగపడే ప్రాజెక్టుల కార్యాన్ని చేపట్టాలనిసమావేశం కోరింది. ఇందుకనుగుణంగా నిధుల కోసం రాష్ట్ర ప్రజలంతా కలసి కేంద్రంపై ఆందోళన జరిపి సాధించుకోవాలని సూచించింది.

శ్రీ వంకాయల సత్యనారాయణ తీర్మానం చేస్తూ, పి టి పార్టీ తన కొల్లడాన్ని మార్క్సిస్టు పార్టీ ఖండించింది. శ్రీ వోంకార్‌కు మద్దతు ఇస్తున్న జిల్లా సభ్యులు సర్వశ్రీ సూర్యనారాయణ, ఆగమ్య, వరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, సుందర్ పాక సుందరయ్యలను పార్టీ సభ్యత్వంనుంచి తొలగిస్తూ తీర్మానించింది. ఓంకార్ సంగం పార్టీ దోరణిని ఆయన వారికి పార్టీలో స్థాన లేదని సమావేశం స్పష్టం చేసింది.

26 న చెన్నారెడ్డి అనుచరుల సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 21: మాజీముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి నేతృత్వంలో సూర్యరాజేశ్వరి సారి నెలకొల్పాలని కోరడానికై ఈ నెల 26 న విజయవాడలో డా. చెన్నారెడ్డి అనుచరుల సదస్సును పెద్ద ఎత్తున జరుపనున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎం. అంబిరెడ్డి తెలిపారు. బల్కంలో డా. చెన్నారెడ్డి అభిమానులు మొన్న సాయంత్రం శ్రీ అంబిరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఆ సదస్సులో గుంటూరు జిల్లా నుండి వేలాది మంది పాల్గొనాలని నిశ్చయించారు. మాజీ పి. సి. సి. (ఐ) కార్యదర్శి శ్రీ వనమద్దిపాటి కోటేశ్వరరావు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో వ్యవసాయ ధరల కమిషన్‌కు యత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు చేయుటానికి ప్రభుత్వం యోచిస్తోంది. ఈవిషయాన్ని లోతుగా పరిశీలించి, త్వరలోనే తగు నిర్ణయం తీసికొంటామని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కె. జానారెడ్డి సోమవారంనాడు శాసనసభలో వెల్లడించారు.

రాష్ట్ర వ్యవసాయ ధరల కమిషన్ వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయిస్తే రాష్ట్రంలోని రైతులకు, ప్రయోజనకరంగా వుంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు, ప్రశ్నోత్తరాల సమయంలో అల్లాడ జనార్దన రావు ప్రశ్నకు సమాధానం ఇస్తూ మంత్రి చెప్పారు.

గుజరాత్, తమిళనాడులలో రాష్ట్ర వ్యవసాయ ధరల సంఘాలు ఏర్పాటయినట్లు తెలిసినదనీ, వాటి గురించి తెలుసుకొనటానికి ప్రయత్నిస్తున్నామనీ, మంత్రి తెలిపారు.

కేంద్రం అనుమతి లేకుండానే యీ రాష్ట్రస్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయుటానికి వీలుందేమో పరిశీలిస్తామని కూడా ఆయన అన్నారు. ఈ విషయంలోకేంద్ర అనుమతి అవసరం లేదని శ్రీ వెంకయ్య నాయుడు (బి. జె. పి.) అన్నారు. కేంద్ర స్థాయిలోని వ్యవసాయ ధరల కమిషన్, దేశంలోని రైతుల ప్రయోజనాలనుప్రతిబింబించడం లేదని అన్నారు. రాష్ట్రం త్వరగా యీవిషయంలో నిర్ణయం తీసుకొంటుందా? అని ప్రశ్నించారు.

ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు

రాష్ట్రంలోని ప్రయివేటు ఉపాధ్యాయ శిక్షణ సంస్థల వ్యవహారం పరిశీలించటానికి త్వరలోనే ఒక ఉన్నత సమావేశం ఏర్పాటు చేయుచున్నట్లు విద్యామంత్రి శ్రీ పి.ఆనంద గజపతి రాజు, వెల్లడించారు. 1983—84లో, ప్రయివేటు ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు విర్జేసిస్తే, వాటిపై నిర్ణయం తీసికోన వలసిందిగా గత జూన్‌లో జిల్లా విద్యాధికార్లకు ఆదేశాలు జారీ అయ్యిందనీ, అయినప్పటికీ ఇలాంటి కొన్ని సంస్థలను నిర్వహిస్తున్నట్లు అభ్యర్థులనుంచి హెచ్చు మొత్తాలనువసూలు చేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందనీ, విచారణకోసం యీ ఫిర్యాదులను ప్రాంతీయ జాయింట్‌డైరెక్టర్‌లకు, పంపామనీ మంత్రి తెలిపారు. ఈ ప్రయివేటు సంస్థల కరస్పాండెంట్లు, రిటర్ పిటిషనులు దాఖలు చేయగా ఈ సంస్థల యాజమాన్యాలను ప్రాసిక్యూట్ చేయకుండా హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసిందనీ, మంత్రి తెలిపారు. శ్రీ ఎన్. నారాయణరావు ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి యీ వివరాలు తెలిపారు.

23 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ఫిబ్రవరి23న పార్లమెంటు ఉభయ సభల సంయుక్తసమావేశంలో రాష్ట్రపతి చదివే ప్రసంగాన్ని కేంద్ర మంత్రివర్గం నిన్న ఖరారు చేసింది.

దేశంలోను విదేశాలలోను ప్రభుత్వ విధానాలను సమీక్షించడంతో పాటు జాతీయ సమైక్యత, సమైక్యతల దృష్ట్యా పంతసూత్ర పరిరక్షణ అవశ్యకతను రాష్ట్రపతి వివరించవచ్చు.

ఈ సంవత్సరంకు ప్రభుత్వ లెజిస్లేటివ్ కార్యక్రమాన్ని కూడా రాష్ట్రపతిప్రసంగం సూచిస్తుంది.

ఈ సమావేశాలు మే 9 వ తేదీ వరకు సాగగలవని భావిస్తున్నారు.

రైల్వే బడ్జెట్ ఫిబ్రవరి 24 న సాధారణ బడ్జెట్ మామూలుగానే నెలాఖరున అనగా ఫిబ్రవరి 29 న సమర్పిస్తారు. ఫిబ్రవరి 27 న ఆర్థిక మంత్రి 1983—84 సంవత్సరం ఆర్థిక సర్వేన సభకు ప్రతిపాదిస్తారు. ప్రభుత్వం రంగం సంస్థలన్నీ సర్వేను నలో రోజు ప్రతిపాదిస్తారు.

వివిధ శాఖలపై రద్దులపై చర్చలు-వోటింగ్ మార్చి 20 న ప్రారంభ మవుతుంది. ఏప్రిల్ 17 దాక కొనసాగుతుంది.

సమావేశం మొదటి రెండు వారాలు, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సాగుతుంది.

ద్రవ్య వినియోగం బిల్లుపై చర్చించడానికి లోక్‌సభలో పద్దులపై వోటింగ్ తీర్చి కావడానికి ముందుగా రాజ్య సభ కొద్ది రోజుల పాటు వాయిదాలో ఉంటుంది.

జనతా అధ్యక్షపదవికి పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: 1977లో జనతా పార్టీ ఏర్పాటు అయినప్పటి నుంచి తొలిసారిగా యిప్పుడు అధ్యక్ష పదవికి పోటీ జరుగనున్నది

శ్రీ చంద్రశేఖర్ డా. సుబ్రహ్మణ్యస్వామి పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 23 న ఉపసంహరణకు ఆఖరు గడువు. ఆవసరమయితే పోలింగ్ మార్చి 4 న జరుగుతుంది.

వర్ణాశ్రమ వ్యవస్థపట్ల సదవగాహన అవసరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 21: "వర్ణాశ్రమ వ్యవస్థ పట్ల సదవగాహన లేనివారంతా వర్ణాశ్రమ వ్యవస్థ లక్ష్యాల గురించి వక్రమయిన భాష్యాలు చెప్పడం వలన కుల తత్వాలు, స్పర్థలూ, మానవులలో పెరిగిపోయాయని కృష్ణ తత్వ ప్రచారకులు శ్రీ భక్తి స్వరూప దామోదరస్వామి వ్యాఖ్యానించారు. 'భగవద్గీత' లో చెప్పబడిన వర్ణాశ్రమ వ్యవస్థ 'గుణకర్మ విభాగస్యా..' అనే సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని చెప్పబడినదే కాని, ఒక కులం గొరవించదగినది, మరొక కులం అగౌరవించ దగినది అని చెప్పబడలేదు అని స్వామీజీ అన్నారు.

అమెరికాలోని కాలిఫోర్నియా యూనివర్సిటీలో సైన్సు విద్యలో పి. హెచ్. డి. పొందిన శ్రీ భక్తి స్వరూప దామోదర స్వామి, అమెరికాలో కృష్ణతత్వ ప్రచారంలో జీవితం గడుపుతున్నాడు. వారి శిష్య బృందంలో విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ విజ్ఞాన శాస్త్ర ప్రతిపదికపై మత ప్రచారం చేయడం తమ సంస్థ ధ్యేయం అని అన్నారు. మతానికి విజ్ఞాన శాస్త్ర ప్రతిపదిక లేకపోతే అది అర్థంలేని మతం అవుతుందని కూడా శ్రీ స్వామీజీ అన్నారు. వర్ణ వ్యవస్థ గురించి వివరిస్తూ, మానవ సమాజ పురోగతికి వర్ణ వ్యవస్థ రూపొందించ బడిందని, ఆయన అన్నారు. వర్ణ వ్యవస్థని సరిగ్గా వివిధ అవయవాలతో పోల్చవచ్చునని ఆయనఅన్నారు. శరీరం పని చేయడానికి మెదడు అలోచిస్తుంది. మెదడు చెప్పిన పనులు కాళ్ళూ, చేతులూ చేస్తాయి. చేతులకీ, కాళ్లకీ, ఆలోచించే శక్తి లేదు. మెదడుకి పని చేసే శక్తి లేదు. గుండె మెదడుకీ, కాళ్ళూ చేతులకీ బలాన్ని చేకూరుస్తుంది కాని, ఆలోచించే శక్తి కాని, పని చేసే శక్తి కాని వుండదు. ఈ విధంగా నే కులాలు కూడా వివిధ సమాజాన సరాలకి పని చేస్తూ సమాజ ప్రగతికి పాటు పడతాయి" అని ఆయన అన్నారు.

"ఆధునికసమాజంలో కులాలుపోయాయి కదా? " అని ఒక విలేఖరి ప్రశ్నించగా, "సిద్ధాంత రీత్యా కులాలు పోయాయని అందరికులు చెబుతున్నా కులాలు ఎప్పటికీ పోలేని మన అందరికీ తెలుసు. కులాలు వున్నాయి, వుంటాయి కూడా". అని కూడా ఈ వాక్యంలో చేరారు.

శ్రీ స్వామీజీ అన్నారు. "దేవుడు వున్నాడంటారా?"అనిప్రశ్నించగా "ఏదో ఒక మానవాతీతశక్తి లేకుండా ఈవిశ్వసృష్టి అంతా ఇంత నియమబద్ధంగా సాగడం సాధ్యమా అనేది మనం ఆలోచించాలి. ఈ మానవాతీత శక్తికి ఎవరు ఏ పేరు పెట్టినా అభ్యంతరం లేదు. అతడే దేవుడు అవవచ్చు" అని శ్రీ స్వామీజి అన్నారు.

కృష్ణ తత్వ (హరే రామ హరేకృష్ణ) ప్రచార సంస్థ మతాతీత సంస్థ అని, ప్రపంచంలో అన్ని మతాల వారూ ఈ సంస్థలో సభ్యులుగా వున్నారని ఆయన అన్నారు. ఈ సంస్థకి అమెరికాలో ఎక్కువ మంది సభ్యులుగా వున్నారని, అందులో 85 శాతం సభ్యులు క్రిస్టియన్‌మతంనుంచి వచ్చి ఈ సంస్థలో చేరారని, ఫ్రాన్స్‌లోనూ, పిజీస్థాన్, బంగ్లాదేశ్‌లోనూ హాంగ్‌కాంగులోనూ ఈ సంస్థ శాఖలు పని చేస్తున్నాయని, రష్యాలో అనేకమంది ఈ సంస్థలో సభ్యులుగా చేరారని శ్రీ భక్తి స్వరూప దామోదరస్వామి తెలియ చేశారు.

జూనియర్ లెక్చరర్లు విధులకు హాజరు

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 21: పశ్చిమ గోదావరి జిల్లా జూనియర్ లెక్చరర్ల సంఘం హామీ మేరకు వి. గో. జిల్లా కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజి లెక్చరర్లు 5 రోజుల అనంతరం తరగతులకు హాజరు అగుటకు నిశ్చయించు కున్నారు. సంఘ అధ్యక్షుడు శ్రీ అప్పల స్వామి, కార్యదర్శి శ్రీ మార్టి

ఇచ్చంపల్లిపై ముఖ్యమంత్రుల చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి21: గోదావరిపై ఇచ్చంపల్లి వద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల తరపున సంయుక్త సంస్థాన్ని ఏర్పాటు చేస్తామని, తర్వాత ప్రాజెక్టు నివేదికను కేంద్రజల విద్యుత్ కమిషన్ ఆమోదానికి నివేదించడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు మంగళవారం ఉదయం శాసన సభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయమై తాము ఇటీవల బొంబాయి వెళ్లినప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరిపామని, త్వరలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో కలసి ముగ్గురు ముఖ్యమంత్రుల సమావేశం జరపగలమని అన్నారు.

పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని తె. దే. సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు చేసిన సూచన గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి, తాను తె. దే. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1983 ఫిబ్రవరిలో ప్రధాన మంత్రిని కలసుకున్నప్పుడు ఇటువంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరించలేవని భాక్రానంగల్ ప్రాజెక్టు వలె పోలవరం ప్రాజెక్టు ను కేంద్రం చేపట్టాలని కోరామని అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించే రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకుకూడా బియ్యం సరఫరా చేస్తున్న విషయాన్ని తాను ప్రధానికి వివరించానని శ్రీ రామారావు పేర్కొన్నారు.

అంతకు ముందు శ్రీమతి గంధి మాధవి (తె. దే.) అడిగిన ప్రధాన ప్రశ్నకు నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సమాధానమిస్తూ, పోలవరం వద్ద గోదావరిపై ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి దశకు రు. 884.17 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని అన్నారు. మొదటి దశలో ఆయకట్టు నిర్మాణం, ఎడమ కాల్వ విద్యుదుత్పాదన కూడా చేరి వుందని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికి సంబంధించిన నివేదిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వం అనుమతి కై గత ఏడాదిఏప్రియల్‌లో కేంద్ర జల విద్యుత్ కమిషన్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఆ నివేదికపై కేంద్రం 10 వ్యాఖ్యలకు సమాధానాలు అడిగిందని, అందు వ్యాఖ్యలకు సమాధానాలు యివ్వబడినవని మిగిలిన వాటికి త్వరలో సమాధానాలు పంపనున్నట్లు శ్రీ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు.

పని మొదలయిన పుటి నుండి 15 ఏళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుందని, కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఆమోదించాక దీన్ని కేంద్ర పథకముగా చే చేపట్టవలసిందిగా కోరడంజరుగుతుందని మంత్రి వివరించారు.

శ్రీమతి మాధవి అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు విశాఖపట్నం అవసరాలు తీర్చడానికి ఏలేరు రిజర్వాయరు నుండి నీరు సరఫరా జరుగుతుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యాక ఏలేరు రిజర్వాయరు నీటిపారుదల ప్రాజెక్టుగా వినియోగింపబడుతుందని ఆయన తెలిపారు.

శ్రీరామ్‌సాగర్

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు క్రింద కాకతీయ కాల్వ 234 కి.మీ. నుండి 284 కిలో మీటర్ల వరకు నిర్మాణానికి మొదటి దశలోనే చేర్చి, పని జరుగుతూ సాగిస్తున్నట్లు ఇందుకు పరిపాలనా పరంగా 96 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డి శ్రీ ఎం. జగన్నాథం, శ్రీ ఎం. రామచంద్రారెడ్డి (ఇం.కాం) అడిగిన మరో ప్రశ్నకు బదులు చెప్పారు.

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు రెండవ దశకు కేంద్ర జల విద్యుత్ కమిషన్ ఆమోదం భవవలసి వుండగానే, 234 కి.మీ.ను డి 284 కి. మీ. వరకు మొదటి దశలోనె చేర్చడమయిందని, ఈ ప్రాజెక్టుకు 1983—84 బడ్జెట్‌లో రు. 37.5 కోట్లు, 1984—85 బడ్జెట్‌లో రు. 40కోట్లు కేటాయించ బడిందని మంత్రి చెప్పారు. ఆటంకం లేకుండా పని కొనసాగుతుందని ఆయన చెప్పారు.

శ్రీ శీలం సిద్ధారెడ్డి (ఇం.కాం.) అడిగిన ప్రశ్నకు శ్రీ శ్రీనివాసులురెడ్డిసమాధానమిస్తూ, పోలవరం ప్రాజెక్టుకు,ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు ప్రభుత్వం సమానప్రాధాన్యం యిస్తుందని అన్నారు.

ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు రు. 500 కోట్లు ఖర్చు అవుతుందని, దీనినిర్మాణం వల్ల లభించే నీటిని కృష్ణా నదికి మళ్లించే వీలు వుందని,తద్వారా ఇప్పుడు ప్రబలుతున్న ప్రాంతీయ దోరణులను నివారించవచ్చునని, దానికి ప్రాధాన్యం యివ్వాలని శ్రీ సిద్ధారెడ్డి సూచించారు.

పెళ్ళి ఆపిన లారి ప్రమాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 21: పెళ్లికి వెడుతున్న మగ పెళ్లివారి బృందంలో ఒక బాలిక లారీ ప్రమాదానికి గురయి మరణించడంతో వివాహం ఆగిపోయిన సంఘటనతెలియవచ్చింది. తాటవూడి నుండి మగపెళ్లి వారి బృందం 50 మంది టూరిస్టు బస్సులో కావేరి సమీపంలోని కావూరుకు వెడుతూ నిన్న మధ్యాహ్నం ఇక్కడకు సమీపంలోని కాండ్రుపాడు వద్ద కాలకృత్యాలకై ఆగారు.

పెళ్లి కుమారుడి మేనకోడలు కేశాలక్ష్మి (12) రోడ్డు దాటుబోగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొని అక్కడికక్కడే మరణించింది. పెళ్లికని బయలుదేరిన బృందం పోలీస్‌స్టేషన్ పాలయింది. పోలీసులు లారీ డ్రైవర్‌ను అరెస్టు చేశారు. సి. ఐ. శ్రీ డి. వి. శాంబాబు ధర్యర్యం ఎస్. ఐ. శ్రీ కె. బాబురావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మదన్‌మోహన్ విమర్శ

(11 వ పేజీ తరువాయి)

అయినా, ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టాలన్నారు.

వ్యవసాయోత్పత్తులకు ధరల నిర్ణాయక సంస్థాన్ని రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధరలు నిర్ణయిస్తేయీ ప్రభుత్వం, రైతు శేయస్సును కోరుతోందని తాము విశ్వసించ గల మన్నారు. ప్రభుత్వం ప్రకటించిన భూమిశిస్తు రద్దు చిన్నరైతులకు లాభం చేకూర్చదని ఆయన అంటూ, చిన్నరైతులకు నీటి తీరువాను రద్దుచేయాలన్నారు.

ఎన్నికల ముందు నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కార్చిన తె. దే.పా. అధికారంలోనికి వచ్చాక 2 లక్షల మంది నిరుద్యోగులు పెరగటంలో ఉపాధి కల్పనా కేంద్రాలలోని వారి సంఖ్య 20 లక్షలకు పెరిగినదని,అన్నారు. అంతేగాక సదనీ నివసణ వయస్సు తగ్గింపు ద్వారా 30 వేలమంది ఉద్యోగులను రోడ్డుపాలు చేసిందని ఆయన అన్నారు.

హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని గూర్చి పదేపదే చెప్పే యీ ప్రభుత్వం గతఏడాదికన్న వారి సంక్షేమానికి బడ్జెటు కేటాయింపులో రు. 6 కోట్లు తగ్గించిందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో యీ ఏడాది 2 లక్షల 20 వేల గృహాలు నిర్మిస్తాం అని ప్రకటించి కొన్ని వందల ఇండ్లను మాత్రమే నిర్మించ గలిగిందన్నారు.

మండల్ కమిషన్ నివేదికను తూ. చ. తప్పక అమలు జరుపు తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఆ నివేదికను చదివారా? అని శ్రీ మదన్ మోహన్ ప్రశ్నించారు.

మురళీధర రావు సంఘం చేసిన సిఫార్సులను అమలు చేయుటలో, రాష్ట్రప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ఆయన అడిగారు.

పన్నులు విధించే ముందు నిపుణులసంఘాలతో చర్చించి, ప్రభుత్వం నిర్ణయించటం, అనవాయితీ అనీ, అంటే యీ ప్రభుత్వానికి, నిపుణుల పట్ల సమ్మకం ఉన్నట్లులేదనీ, పంగా ఒక విధానంకూడా ఉన్నట్లు లేదనీ, ఆయన అన్నారు. ఈరోజు చెప్పక పోయినా, పన్నులు విధించే అవకాశం వున్నదని ఆయన హెచ్చరించారు.

రాష్ట్రంలో విద్యుత్ లోవోల్టేజీ వలన అనేక మోటార్‌లూ, ట్రాన్స్‌ఫార్మర్‌లూ, కాలిపోవటం గురించి శ్రీ మదన్ మోహన్ ఆందోళన వ్యక్తపరిచారు.

సుమారు 200 కోట్లు ఖర్చు కాగల విజయవాడ థెర్మల్ స్టేషన్ రెండవ దశకి, యీఏడాది బడ్జెట్ కేటాయింపు చాలాతక్కువగా వున్నదనీ, ఇలా కేటాయిస్తే, అని ఎన్ని ఏళ్ళకి పూర్తి అవుతుంది అని ఆయన ప్రశ్నించారు.

పారిశ్రామిక పెట్టుబడులకు ప్రోత్సాహక పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: దేశంలో పారిశ్రామిక పెట్టుబడులకు ప్రోత్సాహక పథకాలను కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. డి. తివారి నేడు ప్రకటించారు.

పారిశ్రామికాభివృద్ధి విధానం అమలుపై గోష్ఠికి మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, జాతీయాభివృద్ధి కృషిలో పాల్గొనే భారతీయులకు గాని, విదేశాల్లోనివసించే భారతీయులకు గాని ప్రభుత్వం తగు సౌకర్యాలు కల్పించగలదని అన్నారు.

పారిశ్రామిక రంగాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, విదేశాల్లో నివసించే భారతీయులు దేశంలో పారిశ్రామిక పెట్టుబడులు పెట్టడానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని, పారిశ్రామిక లైసెన్సులు కాని, విదేశీ సహకారానికి అనుమతి పత్రాలు గాని, యంత్రాల దిగుమతికి గాని వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ముడి సరకులు , విడి భాగాలు, సాంకేతిక సహాయం దిగుమతి విషయంలో నిబంధనలు సడలించటం జరిగిందని శ్రీ తివారి చెప్పారు. అంటే మన దేశంలో సాంకేతిక నైపుణ్యత అభివృద్ధి కృషికి విఘాతం కలిగించడం జరగదని ఆయన అన్నారు.

చలపతి-గణపతి — కళాధర



1986 ఫిబ్రవరినాటికి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తొలిదశ ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : విశాఖపట్నం ఉక్కు కర్మాగారం పని నిర్విరామముగా సాగుతోందని, 12 లక్షల టన్నుల శక్తిగల తొలి దశ ఉత్పత్తి 1986 ఫిబ్రవరినాటికి ప్రారంభం కాగలదని భావించబడుతోందని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఆర్. సంగమేశ్వరన్ చెప్పారు.

34 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తిగల రెండవ దశ 1988 ఫిబ్రవరి నాటికి సిద్ధం కాగలదని భావిస్తున్నట్లు శ్రీ సంగమేశ్వరన్ సోవియెట్ భూమి పత్రికకు యిచ్చిన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఈ ఉక్కు ఫ్యాక్టరీపై ఇంతవరకు 4,22,000 ఘనపు మీటర్ల కాంక్రీట్ వినియోగించడం జరిగిందని, 51 వేల టన్నుల ఇనుప కట్టడాల అమరిక జరిగిందని, 1,92,000 టన్నుల మేరకు పరికరాలు, 1,03,000 టన్నుల మేరకు రిఫ్రాక్టరీలకు అర్డర్లు పంపడం జరిగిందని, ఆయన చెప్పారు. ఈ కర్మాగారానికి 4,000 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనావేయగా, ఇంతవరకు 600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

దేశంలో తొలిసారిగా పెక్కు ఆధునిక సాంకేతిక ప్రక్రియలు ఇక్కడ అమలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 75 మంది సోవియెట్ నిపుణులు ఇక్కడ పనిచేస్తున్నారు.

సోవియెట్ యూనియన్‌లో ఉక్కు తయారీలో ప్రత్యేక శిక్షణ పొంది వచ్చిన శ్రీ సంగమేశ్వరన్ విశాఖ ఉక్కు కర్మాగారానికి గల ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ పాంతంలో ఇది తొలి ఉక్కు కర్మాగారమని, అత్యం ఆధునికమైనదని ఆయన తెలిపారు. దేశంలోని మిగిలిన సమగ్ర ఉక్కు కర్మాగారాల కన్నా యిది ఒక తరం ముందుంటుందని ఆయన చెప్పారు.

విశాఖ ఉక్కు కర్మాగారంలోని రెండు దశలకు సోవియెట్ యూనియన్ 500 కోట్ల రూపాయలు పరపతి అందజేస్తుంది. కర్మాగారాని కావలసిన మొత్తం యంత్ర పరికరాలలో 20 శాతం అందజేస్తుంది. ఈ ఫ్యాక్టరీకి కావలసిన పరికరాలలో 70—75శాతం దేశంలోనే తయారీలవుతాయి. భారీ ఇంజనీరింగ్ సంస్థ, మైనింగ్ యంత్రాల సంస్థ వంటివి ఈ యంత్ర పరికరాలను సమకూర్చి చేస్తాయి.

విశాఖపట్టణానికి 26 కిలో మీటర్ల దూరంలో 27 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుంది. సుమారు రు వేల ఎకరాల స్థలంలో టౌన్‌షిప్ నిర్మిస్తున్నారు. దీనిలో 7 వేల నివాస విభాగాలవుతాయి. నాలుగు వేల విభాగాల నిర్మాణం పూర్తి అయింది. మరో 1800 నిర్మాణం సాగుతోంది.

బలహీన వర్గాలకి ఇండ్ల పట్టాలు

బాపట్ల, ఫిబ్రవరి 21: బాపట్లతాలూకాలోని వివిధ గ్రామాల బలహీన వర్గాల వారికి 239 ఇండ్ల స్థలాల పట్టాలనుస్థానిక శాసన సభ్యులు శ్రీ చంపాటి విజయ రావు రాజు పంచారు.

బాపూజీ విగ్రహానికి సోషల్ వర్కర్ శ్రీ వేముల పూర్ణచంద్రరావు, స్వాతంత్ర్యసమర యోధులు శ్రీ దాసరి చెన్న కృష్ణారావు, పూలమాలలు వేసి పిల్లలకు స్కూలు పంచారు. యూత్ సర్వీస్ సంస్థ కార్యక్రమంలో డాక్టర్ యస్. వి. చలపతిరావు జాతీయ జెండాను ఎగుర వేశారు.

ఎ. వి. వి. హైస్కూల్లో రోటరాక్టు సభలో శ్రీ కె. మోహన్ కుమార్ పేదవిద్యార్థినీ విద్యార్థులకు దుస్తులు పంచారు. శ్రీ బాబూ నాగేంద్ర, వి. దక్షిణామూర్తి, కుమారి వి. యస్. పద్మావతి, సి. హెచ్. శ్రీరామశర్మ ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్సు ఫెడరేషన్ స్థానిక శాఖ 17 మంది ఉపాధ్యాయులకు సన్మానం జరిపింది. సంస్థ అధ్యక్షులు శ్రీ వి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. విద్యాశాఖాధికారి శ్రీ కె. సి. పెంచలయ్య, సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. వి. నరసింహారావు, సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తుల వెంకటేశ్వర్లు ప్రసంగించారు. సన్మానితులపక్షాన శ్రీ సి. అన్నాజీరావు మాట్లాడారు. శ్రీ వి. ఆర్. కె. బాపూజీ వందన సమర్పణ చేశారు.

హిందీ ప్రేమీ మండలి వారి కార్యక్రమానికి ఘండలి అధ్యక్షులు శ్రీ పేరలి వెంకట కృష్ణయ్య అధ్యక్షత వహించగా, డా. కె. వి. సత్యనారాయణ చార్యులు, శ్రీ యస్. రామారావు మాట్లాడారు. హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి యస్. యస్. జానియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ బి. వి. రాధా కృష్ణయ్య సరి ఫికెట్లుపంచారు. శ్రీ వి. రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. పిల్లలకు విటామినులువంచారు. (క)

—— : o : ——

రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : శనివారం బాంబులర్ వెలిగించడంతో రామగుండం సూపర్ థర్మల్ ప్రాజెక్టు రెండవ యూనిట్‌కు ప్రారంభ కార్యక్రమం మొదలయింది.

త్యాగరాజ ఆరాధనోత్సవం

బాపట్ల, ఫిబ్రవరి 21: స్థానిక భావపురి సంగీత సభ ఆధ్వర్యాన శ్రీ త్యాగరాజ, పురందరదాసు ఆరాధనోత్సవం జరిగింది. ముందుగా కుమారి పిల్లట్ల అనసూయాదేవి పిఠాకచేరి చేశారు. శ్రీ ముద్దా సుబ్రహ్మణ్యం మృదంగంతో సహకరించారు. అనంతరం మద్రాస్ శ్రీమతి సుమతీ నారాయణన్ గాత్ర కచేరి తమ గురువైన కలకత్తా కృష్ణమూర్తి రచన కదన కుతూహల రాగంలో ఆదితాళ వర్ణంతో ప్రారంభించారు.

సంత్ పీకనాథ్ ఖనన్‌తో కచేరి ముగిసింది. శ్రీ కె. శివరామన్ వయొలిన్‌లోను, శ్రీ రామయ్య మృదంగంతో సహకరించారు.

శ్రీమతి కస్తూరి కృష్ణమూర్తికుమారి అనసూయాయను,శ్రీకిష్ట్రారాజశేఖరంమద్రాసు కళాకారులను సత్కరించారు. కార్యదర్శి శ్రీ డి. వి. పి. రంగారావు వందనసమర్పణ చేశారు. (వి)

కార్మికశాఖపై ప్రశ్నకు ఎవరుసమాదానంఇవ్వాలి?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : శాసన మండలిలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో, కార్మికశాఖ మంత్రి. ఈయన వలసిన సమాధానాలను అర్థిక మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఇచ్చారు. కార్మికశాఖ ఇప్పుడు ముఖ్యమంత్రిది కావటంతో శ్రీ భాస్కరరావు సమాధానం చెప్పటానికి వీలు లేదని, ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరంచెప్పారు.

ఈ ఒక్క ప్రశ్నకి తాను సమాధానం చెప్పటానికి ముఖ్యమంత్రి తనకి అధికారం ఇచ్చారని శ్రీ భాస్కరరావు చెప్పారు. అయితే దానికి, గ్రహస్థితి, తిథి, వార నక్షత్రాలు చూడాలి కదా అని ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. లోకయ్య వ్యంగ్య ధోరణిలోఅన్నారు.

ముఖ్యమంత్రి పోర్టు పోలియోలు అన్నిటికీ సమాధానం చెప్పే బాధ్యతలని,ఇప్పుడు బదిలీ చేయటం సరి కాదని, సభ్యులు అనగా, కార్మికశాఖకి చెందిన యీ ఒక్క ప్రశ్నకే తాను సమాధానం ఇస్తానని శ్రీ భాస్కరరావు అన్నారు.

అయితే మీరు కార్మికమంత్రి చెప్పులలో కాళ్ళు పెడతున్నట్లు ఉన్నారు అని శ్రీ వి. రామారావు, (భా. జ.)భావ గర్భితంగా అన్నారు.

అలా జరుగదనే నాశక అని అర్థికమంత్రి కూడా పర్మ గర్భంగా చెప్పారు.

అతర్వాత శ్రీ డి. రామ రాజు అడిగిన ప్రశ్నకి మంత్రి సమాధానం ఇస్తూ,కార్మిక శాఖనుంచి బర్తరఫ్ అయిన ఉద్యోగి లేబర్ లా అండ్ మేనేజిమెంటు అనే దుకాణం పెట్టాడని చెప్పారు. దుకాణం అనే మాట మినగానే ఇకకథ అంతా తనకి అర్థంఅయిందని సభాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ షా అన్నారు.

బస్‌డిపోకై విజ్ఞప్తి

పెద్దాపురం, ఫిబ్రవరి 21 : పెద్దాపురంలో బస్‌డిపో ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మెన్ శ్రీ మువ్వల రామారావు,లైన్స్ క్లబ్ ప్రెసిడెంటు డాక్టర్ గోలి బాబ్జీ,రోటరీ ప్రెసిడెంటు డాక్టర్ ఎస్. సురేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ప్రస్తుతం బస్‌స్టేషన్ వున్న స్థలం, కొనుగోలు కాంట్రాక్ట్ కట్టుటకు సరిపడే స్థలం ఆర్. టి. సి. వారు కొనడం జరిగిందని, స్టేషన్ పూర్తిగా మిగిలిన స్థలం ఖాళీగానే వుండి పోయిందనీ అక్కడ డిపో ఏర్పాటు చేయాలని కోరారు.

అయితే, ఇక్కడ నుండి రామచంద్రపురం, తుని, అమలాపురం వెళ్లే బస్‌లు బయలుదేరుతున్నాయని, డిపో ఏర్పాటుచేస్తే మరికొన్ని ప్రాంతాలకు ఇక్కడ నుండి బస్‌లు బయలుదేరడమే గాక, ఏ బస్ సమయానికి రాకపోయినా, డిపో నుండి వెంటనే పంపించే అవకాశ ముంటుందని, ఆ విధంగా ప్రయాణికులు ఇబ్బంది పడే అవకాశ ముండదని వారన్నారు.

కాకినాడ నుండి రాజమండ్రి వెళ్లే బస్ స్టాపు బస్‌లు పెద్దాపురంలో హాల్టు ఏర్పాటు చేయాలని, కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్‌లు ఈ రూట్‌లో అన్ని వైపులకూ వేయాలని కూడా వారు కోరారు. (క)

ప్రత్తి కొనుగోలులో మార్క్ ఫెడ్‌కు అనుమతి నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 రాష్ట్రంలో చిన్న రైతులనుంచి ప్రత్తి కొనుగోలుచేసే పర్మిట్ మార్క్‌ఫెడ్‌కు యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి యివ్వలేదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ కుందూరు జానారెడ్డి మంగళవారం శాసన మండలిలో తెలిపారు.

ఇట్టి పర్మిట్‌లు మహారాష్ట్ర, గుజరాత్‌లకు యిచ్చి, మనరాష్ట్రానికి నిరాకరించడం దురదృష్టకరమని ఆయన వివరం ప్రకటించారు మనమార్క్ ఫెడ్‌కు 50వేల బేళ్ళ ప్రత్తి ఎగుమతికోటా కేటాయించ వలసిందిగా కేంద్రాన్ని కోరామని ఆయన అన్నారు. పర్మిట్ యిచ్చే విషయం పున : పరిశీలించ వలసిందిగా కేంద్రాన్ని మరొకసారి అర్థిస్తామని చెప్పారు.

శ్రీ పి. వర్మిరెడ్డి (ఇం. కాం) శ్రీ డి. సూర్య ప్రకాశరెడ్డి, (ఉపాధ్యాయు) ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ప్రత్తి ఎగుమతిని గత డిసెంబరులో కేంద్రం నిషేధించడంతో ప్రత్తి ధరతగ్గుముఖం పట్టిందని మంత్రి తెలిపారు. కేంద్రం ప్రతి పాదించిన సహాయ ధరలే మార్కెట్‌లో ఉన్నాయన్నారు.

భారత ప్రత్తి సంస్థ కొనుగోలు కేంద్రాలను తోడుగా మార్క్‌ఫెడ్ విభాగాలు,ఆదిలాబాద్ జిల్లాలో నెరిజక కేంద్రాన్ని తెరచిందని ఆయన చెప్పారు.

ప్రత్తి సేకరణ కోసం రూ. 5 కోట్ల రుణం యివ్వవలసిందిగా రాష్ట్ర సహకార బ్యాంకును మార్క్‌ఫెడ్ కోరింది. ఈరుణం యివ్వడానికి వీలుగా రిఫరెన్సు సౌకర్యాన్ని జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకుకు రాష్ట్ర సహకార బ్యాంకు దరఖాస్తు చేసింది కాని ప్రత్తి సేకరణకు రీఫైనాన్సు చేయడానికి వీలు మేదీ లేదని గ్రామీణాభి వృద్ధి బ్యాంకు తెలిపిందని శ్రీ జానారెడ్డి చెప్పారు.

మార్క్‌ఫెడ్ యిక వాణిజ్య బ్యాంకుల నుండి ఋణం పొందడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 కోట్లు మేరకు హామీ యిస్తుందని బ్యాంకురుణం లభించినవెంటనే మార్క్‌ఫెడ్ ప్రత్తి సేకరణ కేంద్రాలు తెరుస్తుందని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో గత ఏడాది అయిదు లక్షల 90 వేల బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి అయినట్లు అయన అన్నారు.

శ్రీశ్రీ పై విద్యార్థులకు కవితల పోటి

విజయవాడ, ఫిబ్రవరి 21 : మహాకవి శ్రీ శ్రీ సంస్మరణార్థం విశాఖ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి కవులకు స్వర్ణ, రజత, పతకాలను పంపిణీ చేయడానికిసిద్ధయ మయింది. విశాఖ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా శ్రీ బి. ఆర్. నాయుడు కన్వీనర్ శ్రీ బి. బసవ పున్నయ్య ఒక ప్రకటన చేస్తూరాష్ట్రంలోని విద్యార్థులు దేశంలోని ఇతర ప్రాంతాలలోని తెలుగు విద్యార్థులు శ్రీ శ్రీ భావనలో సగటుమనిషవడు అనే అంశంపై కవితరాసి ఈనెల28లోగా బి ఆర్. నాయుడు, అధ్యక్షుడు, విశాఖప్రెస్ క్లబ్, పిఠాపురం కాలనీ, విశాఖ—3కి పంపాలన్నారు.

శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి పారిశ్రామిక వేత్త శ్రీ ఎం వి విఎస్ మూర్తి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వెంకటేశ్వర రావు న్యాయ నిర్ణేతలుగా వుంటారు. బహుమతి గెలుచుకున్న వారికి ప్రయాణ ఖర్చులు యిస్తారు.

నార్మిక ఉపాధి శాఖలు

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : మంత్రి శ్రీ టి. రామచంద్రరావును లాంగింటి నందున కార్మిక ఉపాధి శాఖలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నిర్వహిస్తున్నారు.

పంజాబ్ పరిణామాలపై శివశంకర్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: పంజాబ్ ప్రజల మనోభావాలను తెలుసుకోవడానికి నిన్న అమృతసర్ వెళ్లిన కేంద్ర ఇంధనం శాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ నేడిక్కడకు తిరిగి వచ్చారు. త్వరలో కొన్ని చెప్పుకో తగిన పరిణామాలు సంభవించగలవన్న ఆశాభావాన్ని శ్రీ శివశంకర్‌వ్యక్తపరచారు.

ఇక్కడకు తిరిగి వచ్చిన వెంటనే ఆయన శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని అకాలీదళ్ నాయకులతోను, ప్రతిపక్ష నాయకులతోనూ వివిధ మతాల వారితోను మాట్లాడి వచ్చిన విషయాలను వివరించారు.

అమృతసర్‌లో శ్రీ శివశంకర్ కొంత మంది జానియర్ అకాలీదళ్ నాయకులను కలుసుకున్నారు.

కాంగ్రెసు (ఇ) జనరల్ పార్టీ, దుర్గియాన ఆలయం హిందూ సుక్ష్మ సమితి ప్రతినిధులను కలుసు కున్నారు. అమృతసర్ మాత్రమే వెళ్ళ వలసిందిగా శ్రీ శివశంకర్‌ను కోరినందున ఆయన అక్కడకు మాత్రమే వెళ్లి వచ్చారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక సచిత్ర వారపత్రిక, బాలతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజెంట్లు కావలెను.

ఊరు		జిల్లా
కైకరం	—	పశ్చిమగోదావరి
పూళ్ళ	—	"
గుండిగొలను	—	"
లక్కవరం	—	"
అన్నదేవరపేట	—	"
కానూరు	—	"
దేవరోలు	—	"

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రమాదాన్ని ఖచ్చితంగా తెల్పే సాధనం మీకు అవసరం.

మీ మోటారు యొక్క ప్రమాదకర స్థితిని గుర్తించటానికి, మీకు కావాలి ఎల్‌టి-ఎల్‌కె టైపు ఎమ్‌కె 1. విద్యుచ్ఛక్తి భారం అధికమైనప్పుడల్లా, మోటారుకి ప్రమాదకరం. అప్పుడు మోటారు అధిక విద్యుచ్ఛక్తి గ్రహించి కాలిపోవటానికి అవకాశం వుంది ఎల్‌టి-ఎల్‌కె టైపు ఎమ్‌కె 1తో మీకు ఈ బాధ తప్పుతుంది. మోటారు పూర్తి బాధ్యత ఎమ్‌కె 1 స్టార్టరుదే.

ప్రమాదకర పరిస్థితిని సరియైన కాలంలో మరొకరు గుర్తించటం మీకు ఎంతో హాయినిస్తుంది.

ఎల్‌టి-ఎల్‌కె స్టార్టరు టైపు ఎమ్‌కె 1, మోటారు అధిక విద్యుచ్ఛక్తిని గ్రహించిన వెంటనే ప్రమాదాన్ని గుర్తిస్తుంది. ఎమ్‌కె 1 యొక్క సరియైన కొలతగల థర్మల్ ఓవర్ లోడ్ రిలే, వెంటనే మోటారు టెర్మినల్స్‌ను వేరుచేసి కాలిపోకుండా చూస్తుంది. ఇందులోని కాంటాక్టర్ కాయల్ విద్యుచ్ఛక్తి సరఫరా తక్కువగా వున్నప్పుడు, మోటారుకు విద్యుచ్ఛక్తి సరఫరా లేకుండా చేసి, అండర్ వోల్టేజ్ రిలీజ్‌గా కూడా పనిచేస్తుంది.

మీకోసం మరొకరు ప్రమాదకర స్థితిని గుర్తించి, ఆపటం ఎంతో సంతోషకరమైన విషయం.

ఎల్‌ట

ఆంధ్రపత్రిక

శోవలెంటి శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. మాఘ బ. షష్ఠి : బుధవారం

1984వ సం. ఫిబ్రవరి 22 బుధవారం బ షష్ఠి : ప. 11.44, స్వాతి : ప. 3.12, వర్జ్యం : ప 9.40 మొదలు 4 47 దాకా

1984వ సం ఫిబ్రవరి 23 గురువారం బ. సప్తమి: ప 10.50, విశాఖ: ప 9.22, వర్జ్యం ప 1.27 మొదలు 3.05 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. మాఘ బ. షష్ఠి బుధవారం

శ్రీ రామచంద్రరావు తొలగింపు

కొంతకాలం కింద సుప్రసిద్ధ న్యాయవాది, రాజకీయ వ్యాఖ్యాత అయిన శ్రీ నూరానీ (భారతదేశంలో) "మంత్రులలో అవినీతి"ని గురించి ఒక పుస్తకం రాశారు అది చదివిన వారికి ఒక విషయం బాగా కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది అదేమిటంటే భారత దేశంలో మంత్రులలో అవినీతి చరితను సృష్టించినవారు ఆంధ్రులే నన్న విషయం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారూ, దేశభక్త కొండా వెంకటప్పయ్యగారూ తమ అవినీతి ఆరోపణల వివాదంతో దేశం అంతటా సంచలనం కలిగించారు. ఆంధ్రులలోనే కాకుండా ఇతరులలో కూడా మంత్రులు ఉన్నారు, తెలుగు వారికి తప్ప ఇతరులకి అవినీతి తెలియదనటానికి వీలులేదు కాని ఆరోపణలూ, ఖండనలూ, అధిష్ఠానవర్గాలూ, వివరణలూ మొదలయినవి ఈ ఆంధ్ర నాయకులద్వారానే గుర్తింపు పొందామని శ్రీ నూరాని గ్రంథం చదివిన వారికి అనిపిస్తుంది అప్పటి రోజులలో అవినీతి స్థాయి అంతగా ఉండేదికాదు [ఆంధ్ర రాజకీయాలంటే టంగుటూరు, గుండుగోలను కరణాల మధ్య ఆరోపణలేనని కొందరు చమత్కరించే వారు!] భారతదేశంలో అభివృద్ధి బాగా జరగటంతో అవినీతి కూడా దానికి తగినట్లు పెరుగుతూ వచ్చిందంటే కాదనే వారు ఎక్కువ మంది ఉండకపోవచ్చు అభివృద్ధికి మించిన అవినీతి పెంపొందుతోందని కూడా కొందరు వాదించవచ్చు చక్రవర్తి రాజగోపాలాచారిగారు "లైసెన్స్-పర్మిట్ రాజ్యం" అనే నినాదాన్ని తయారుచేశారు ఆ నినాదమూ, దానితోబాటు అవతరించిన స్వరాజ్య పక్షమూ కాలగర్భంలో కలిసిపోయాయి. ఇప్పుడు ధనం సేకరణ, వ్యయం- ఇవి రెండూ రాజకీయాలలో ప్రధానమయిన అంశాలుగా నిలిచిపోయాయనే అనుకోవలిసి వస్తోంది ధనం పుష్కలంగా ఉంటే దానిని కర్చు చెయ్యటానికి అవకాశాలు తోచకుండా ఉండవు [రాజకీయ బాదులని లంచగొండులని విమర్శించేవారు ధన వ్యామోహంతో వోటు వేసే వారి సంగతి మర్చిపోతున్నారని వాదిస్తారు కొందరు] కిటిలో ప్రచారం ఒకటి జాతీయోద్యమంలో ఆదర్శులుగా స్మరించబడేవారు ఇతరులకి ఆదర్శ పాయలుగా ఉండే వారు వారు నిజంగానే త్యాగాలు చేశారు. తాము బోధించినదంతా ఆచరించి చూపించేవారు వృత్తులూ వ్యాపారాలూ, వగయిరాలు చేసి ధనార్జన చేసినవారిలో తమ సర్వస్వాన్ని కోల్పోయినవారూ ఉన్నారు; తగినంతగా త్యాగాలని చేసిన వారూ ఉన్నారు కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలలో కొత్తరకం ధోరణులు మొదలయ్యాయి వ్యాపారంలో చేసే ప్రచారం వంటిది రాజకీయాలలోనూ ప్రధానం అయిపోయింది ప్రచార సాధనాల ద్వారా తమ "కీర్తి"ని విస్తరింప చేసుకోవటం ఒక పద్ధతి అయిపోయింది [ప్రచారం కూడా అతి ప్రాచీనమయినదే కాని ఇరవయ్యవ శతాబ్దంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రకటనలు ఒక గణనీయమయిన పరిశ్రమని సృష్టించాయన్న అభిప్రాయం ఉంది] దీనికి ధనబలం బాగా కావాలి ఇది లేనివారు రాజకీయాలలో రాణించలేరు- ఈ యదార్థాన్ని తలచుకుంటే విషాదం కలగవచ్చు కాని దానిని తప్పించుకోవటానికి వీలులేదు భారతదేశంలోని వివిధ పత్రికలని చదివే వారికి అవినీతి ఆరోపణలకి కొదువలేదని తేలికగానే తెలిసిపోతుంది వోటులో కూడా, కనీసం చట్టంప్రకారం, అక్రమంగా డబ్బుల చేసుకునే వారి పట్ల ఆగ్రహం కనిపించదు వారికే కనుక లంచగొండుల మీద బాగా కోపం ఉంటే దేశంలోని ఇన్ని ఉన్నత పదవులని కొందరు అలంకరించే వారు కారు అవినీతికి పాల్పడినవారుగా ఇంచుమించు నిర్ధారణ అయినప్పటికీ కొందరు ఎన్నికలలో ఘనంగా గెలుస్తున్నారు కొందరు జాతీయ నాయకులుగా స్తుతింపబడుతున్నారు, మరి కొందరు జాతిని ఉద్ధరించే వారుగా వాదాపు ఆరాధింపబడుతున్నారు. ఇంత క్రితమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామారావు చేత స్వయంగా పన్నబడిన పథకాలలో పదినవారుగా వర్ణించబడుచున్న మాజీ కార్మిక శాఖ మంత్రి శ్రీ రామచంద్రరావు తొలగింపునిగురించి ఆలోచించినప్పుడు పూర్వ రంగాన్ని కొంతయినా స్మరించక తప్పదు. జానపద సాహిత్యంగా పిలవబడే దానిలో రాజుల మారువేషంలో రాత్రుల పూట తిరిగి విశేషాలు తెలుసుకునే వారిని దెప్పబడుతూ ఉంటుంది అప్పటి పరిస్థితులు వేరు, అప్పటి చట్టాలూ పద్ధతులూ వేరు నేడు న్యాయస్థానాలూ మొదలయినవి నేటి పరిస్థితులకి అనుగుణంగా వ్యవహరిస్తున్నాయి కాల్పనిక జగత్తుని సృష్టించుకుని వాస్తవాలని తాత్కాలికంగా నయినా విస్మరించటానికి ప్రయత్నించే వారికి ఈ పరిణామం అవగాహన కాకపోయినా వింతలేదు శ్రీ రామచంద్రరావు ఉదంతం మీద న్యాయ విచారణ జరిగి దాని పూర్తి వివరాలు వెలువడగలవని ఆశించాలి.

దినఫలం

22-2-1984 బుధవారం

శక సం 1905 ఫాల్గుణం - 3

★ మేషం గృహ విస్తరణ కార్యక్రమం చేపడుతారు దాన కాలంగా చేతికి అందని ద్రవ్యం అందటం అవసరాలు తీరటం గమనించగలరు. వృత్తిలో క్రమాభివృద్ధి కనిపిస్తుంది.

★ వృషభం హటాత్తుగా బంధువులో మిత్రులో యింటికి రాగలరు. పెద్దల ఆదరణకు, రాజకీయంగా అనుకూలతకు అవకాశమున్నది. వృత్తి యందు మార్పు కనిపిస్తుంది

★ మిథునం లేదా పోని తగాదాలలో తల దూర్చవలసి రావచ్చు వ్యాపారం యధాతథం సాటి వారి పోటీ హెచ్చటం, రాజకీయంగా అనుకూలత ఏర్పడటం గమనించగలరు

★ కర్కాటకం ఆరోగ్యంలో పెద్దగా లోపం కనిపించదు అనుకుండా బంధు వర్గీయులు యింటికి రాగలరు. ఆశించిన డబ్బు అందటం అవసరాలు తీరటం గమనించగలరు. ఆశించిన ప్రమోషన్ రాగలదనేవార్త వింటారు.

★ సింహం : వృత్తి యందు అనుకూలమైన మార్పు రానున్నది. ఉత్తమ ఫలితం అందుకొనుటకు ఆక్షేపణలేదు. అంటే క్రయ విక్రయ మూలంగా ఆదాయమని అర్థం.

★ కన్య రాబడి విషయంలో చెప్పదగిన మార్పు లేదు మిత్ర సాంగత్యం సభాకార్యక్రమంలో అగత్యం పాల్గొనవలసిన పరిస్థితులుంటాయి.

★ తుల మీ మేలు గోరిన వారు తటస్థపడుతారు అవసరాలు తీరేటంత మాత్రమయినా ధనాదాయం సంభవం నూతనాంశాలు గ్రహించి పగలగుతారు

★ వృశ్చికం రాజకీయంగా మీకు అనుకూల దినం. శ్రమించి మేలు పొందండి ప్రజా సమూహంలో పేరు ప్రతిష్ఠలు రాగల అవకాశాలున్నాయి

★ ధనుస్సు వస్తు వాహనాలు ఆభరణాలు నూతన వస్త్రాదులు సమకూర్చుకొను యత్నాలు సేస్తారు కొందరకు శుభ సంబంధమై ప్రస్తావనలుండగలవు కొందర యింట శుభం కూడా జరుగ గల దినమే.

★ మకరం ఆదాయంలో లోపం కనిపించదు గాని ఏదో విధంగా చికాకు ఏర్పడే అవకాశమున్నది కొందరకు నూతనోద్యోగం లభించగలదనే వార్త వింటారు.

★ కుంభం ప్రభుత్వం నుండి రావలసిన డబ్బు సకాలంలో అందనున్నది వత్తిలో మెరుగు కనిపిస్తుంది. అప్రయత్నంగా ధనం లభించే అవకాశం కూడా కలదు.

★ మీనం ఉత్తమ ఫలదాయకదినం. మాటకు విలువ పెరుగుతుంది అధికారుల వలన జరుగవలసిన పనులు సులభంగా నెరవేరగలవని. తద్వారా మేలున్నదని గ్రహింపగలుగుతారు. ఉత్తమ ఫలదాయక దినమే.

విద్వాన్ కొట్ట నిత్యానందయ్యశాస్త్రి

క్రికెట్‌లో తొలిసారిగా ఇంగ్లాండ్‌పై న్యూజిలాండ్ విజయం

1984 సంవత్సరపు తొలి క్రికెట్ సిరీస్ 3 టెస్టులు న్యూజిలాండు, ఇంగ్లండులనడుమ న్యూజిలాండులో చాలా ఆసక్తిదాయకంగా జరిగినవి గత కొద్ది సంవత్సరాలుగా న్యూజిలాండు క్రికెట్‌టీముల ప్రతిభ పాలవటమే కాకుండా ఈ సిరీస్‌లో స్పష్టముగా కనిపించటమేగాక 55 సంవత్సరాల ఇంగ్లండు-న్యూజిలాండుల క్రికెట్ చరిత్రలో తొలిసారిగా న్యూజిలాండు ఇంగ్లండుపై సిరీస్‌గెల్చింది ఈ విజయపరంపరా ఎరాజట్టు రథసారథి గెడ్‌హావర్ కాగా హాడ్లీ కోనె, క్రో, వయిట్ ఇయాన్‌స్మిత్‌లు పంచపాండవులవలె విజృంభించారు. తెయిస్, బాట్‌పీల్డ్ బుస్‌లు రిచార్డ్స్ హాడ్లీకు కాచలనినంత సహకారమిచ్చి బవులింగు డిపార్ట్‌మెంట్‌కు వన్నెతెచ్చారు. వెల్లింగ్‌టన్, ఆక్‌లాండ్‌లు టెస్టులు డ్రాగా ముగియగా, క్రయిస్‌చర్చ్‌టెస్టు న్యూజిలాండ్ గెల్చి సిరీస్‌ను 1-0 లేదాతో గెల్వగలిగింది. ఇంగ్లాండు తరపున ఇయాన్ బోతమ్, రాండాల్‌లు బ్యాటింగ్ బాగా చెయ్యగా బవులర్లు సరిగ్గా బవులింగు చెయ్యలేకపోవటం వారి పరాజయానికి ప్రముఖకారణాలు

మొదటిటెస్టు వెల్లింగ్‌టన్‌లో జనవరి 10న ప్రారంభమయింది న్యూజిలాండు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 219 పరుగులకు అంతా అవుటయ్యారు. క్రో 62, కోనె 27, హాడ్లీ 24, స్మిత్ 24 పరుగులు చేయగా ఇయాన్‌బోతమ్ 6వికెట్లు పిల్లీస్ 3 వికెట్లు తీసుకున్నారు. దీనికి జవాబుగా ఇంగ్లండు 463పరుగులు చేసి మొత్తం అవుటయ్యారు బోరమ్ 138, రాండాల్ 164 గోవర్ 33 పరుగులు చేయగా తెయిస్ 7. హాడ్లీ 2 వికెట్లు తీసుకున్నారు. ఇంగ్లండు గెల్వగలదు అనుకున్న ఈ టెస్టులో రెండవ ఇన్నింగ్స్‌లో కోనె, క్రోల అద్భుత బ్యాటింగ్ మరియు ఇంగ్లండు బవులింగు సరిగ్గాలేని కారణాన డ్రాగా ముగిసింది న్యూజిలాండు రెండవ ఇన్నింగ్స్‌లో 537 పరుగులు చేశారు కోనె 174 అవుటుకాలేదు, క్రో 100, తెయిస్ 64పరుగులు చేయగా బుస్ 3 పిల్లీస్ 2వికెట్లు తీసుకున్నారు చివరి రోజు ఇంగ్లాండ్ రెండవఇన్నింగ్స్‌లో 69 పరుగులకు వికెట్టు నష్టపోకుండా డెవరె 36, స్మిత్ 30 పరుగులు చేయగా టెస్టు డ్రాగా ముగిసింది.

చరిత్రాత్మక రెండవటెస్టు ఫిబ్రవరి 3న క్రయిస్‌చర్చ్‌లో ప్రారంభమయింది మొదట బ్యాటింగుప్రారంభించిన న్యూజిలాండు 307 పరుగులకు అంతా అవుటయ్యారు రిచార్డ్స్‌హాడ్లీ 99 క్రో 47 కోనె 41. స్మిత్ 32 అవుటుకాలేదు కాగా పిల్లీస్ 4, కాడన్స్ 3, విగట్ 2వికెట్లు తీసుకున్నారు దీనికి జవాబుగా ఇంగ్లండు శేవలం 82 పరుగులుచేసి ఫాలో ఆన్ అయ్యారు గాటింగ్ 19, బోరమ్ 18పరుగులుచేయగా హాడ్లీ 3, తెయిస్3 బాట్‌పీల్డ్ 3వికెట్లు తీసుకున్నారు. రెండవ ఇన్నింగ్స్‌లోకూడా ఇంగ్లండు రాండాల్ 25. టేలర్ 15, బోథమ్ 10పరుగులు ప్రముఖంగాచెయ్యగా కేవలం 93 పరుగులకే అవుటయ్యారు హాడ్లీ అద్భుతంగా బవులింగుచేశారు అతనికి 6వికెట్లుగా బుస్ 3 తీసుకున్నారు ఈ విధంగా న్యూజిలాండు ఈ టెస్టు ఇన్నింగ్స్ 132 పరుగులతో గెల్చింది.

అతిథి మూడవటెస్టు ఫిబ్రవరి 10న లేదీన ఆక్‌లాండ్‌లో ప్రారంభమయింది న్యూజిలాండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి 496 పరుగులు 9 వికెట్లకు డిక్లేర్ చేశారు. వయిట్ 130 క్రో 128. ఇయాన్‌స్మిత్ 113 అవుటుకాలేదు ప్రముఖంగాఆడాడు వర్షమురూపంలో మొదటి రెండురోజులూ సరిగ్గాఆడగని ఈ టెస్టులో ఇంగ్లండు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 429 పరుగులుచేసి ఫాలో ఆన్ తప్పించి ప్రాణం కుదుట పరచుకోగల్గింది. రాండాల్ 104 క్రిస్మిత్ 91 బోరమ్70, లాంబ్ 49 పరుగులు ప్రముఖంగా చేశారు బుస్ 3, హాడ్లీ 2, తెయిస్ 2 బాట్‌పీల్డ్ 2 వికెట్లు తీసుకున్నారు. న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్‌లో వయిట్ 11పరుగులు చేయగా మొత్తం వికెట్టు నష్టపోకుండా 16పరుగులు చేశారు. ఈ విధంగా ఈ టెస్టు డ్రా అయింది.

ముఖ్యవిశేషాలు :-

(1) మొదటిటెస్టులో 6వికెట్లుతీసుకున్న ఇంగ్లాండు నాయకుడు బాథమ్‌పీల్డ్ మొత్తం 310వికెట్లు తీసుకొని, ప్రపంచ అత్యధికవికెట్లు తీసుకున్న థ్రూమన్ 307. గిఫ్స్ 309ని దాటి రిచ్లీ 355కు వెనకవుంది రెండవ వారయ్యారు.

(2) ఇంగ్లాండు న్యూజిలాండుల 55 సంవత్సరాల క్రికెట్ చరిత్రలో ఇంగ్లండ్ మొదటిసారిగా సిరీస్ ఓడారు;

(3) ఈ శతాబ్దంలోనే మొదటిసారిగా ఇంగ్లండు తమ రెండు ఇన్నింగ్స్‌లోనూ 100 పరుగులు కూడా చెయ్యలేకపోయారు

(4) మొదటిటెస్టులో బోథమ్ రెండవ టెస్టులో హాడ్లీ మరియు మూడవటెస్టులో ఇయాన్‌స్మిత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను సంపాదించారు.

—బొడ్డు భాస్కర్

ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ మహాసభలు

కావలిలోని డాక్టర్ మల్లిరెడ్డి పట్టాభిరామరెడ్డి, ఆయన సహచరులు, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతాలలోని కొందరు చరిత్ర అధ్యాపకుల పిలికి తోడు జవహర్ భారతి కళాశాలచేయూత, శ్రీరామప్రసాదు బ్రహ్మాణ్యానాయకుత్వం రుద్రయ్య చౌదరి కృషి వెరసి ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సంస్థ అవతరణకు, కావలిలో ప్రథమ మహాసభ జరగడానికి దోహదం చేశాయి. బెజవాడ, వరంగల్లు, గుంటూరు, హైదరాబాదు మొదలైన ప్రదేశాల జరిగిన యీ సదస్సులు, ఈసారి కాకినాడలోని ఇడియల్ కళాశాలలో, "కంభంపాటి నగర్"లో వైభవోపేతంగా జరిగాయి.

ఈ సదస్సులను, ఎన్. వి. యూనివర్శిటి మాజీ కులపతి, ప్రసిద్ధ తత్త్వవేత్త శ్రీ కొత్త సచ్చిదానందమూర్తి ప్రారంభించారు. ప్రాచీన విభాగ సెమినార్‌కు డాక్టర్ వి. వి. కృష్ణశాస్త్రి, మధ్యయుగ విభాగ సెమినార్‌కు డాక్టర్ పి. శ్రీరామ శర్మ నవీన విభాగానికి ఆచార్య పి. రఘునాథరెడ్డి, స్వాతంత్ర్య, సమకాలీన విభాగ సదస్సుకు ఆచార్య హరవాల్ అధ్యక్షత వహించారు వివిధ సెమినార్‌లలో పలువురు అధ్యాపకులు చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తంపై ఏభయి మూడు పరిశోధన పత్రాలను ఈ సదస్సులో సమర్పించడం జరిగింది.

ప్రముఖ స్వాతంత్ర్య యోధులు, భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ సంస్థాపకులలో ఒకరు ఆంధ్ర దేశ చరిత్రను గూర్చి విశేష పరిశోధన చేసి ఆంధ్ర సంస్కృతిపై గ్రంథాలు రచించిన కీర్తి శేషులు కీ॥కంభంపాటి వారి స్మృతికి అంకితం చేయబడ్డ స్మారక సంచికను, కాకినాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ జోస్యుల సీతారామమూర్తి ఆవిష్కరించారు.

శ్రీ పేటుకూరి బలరామమూర్తి ఆవిష్కరించిన సావెనీర్‌లో, తూర్పు గోదావరి జిల్లా చరిత్ర, మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు కొనసాగించిన ఏజన్సీ పోరాటం, కాకినాడ కాంబుకేసు, కాకినాడ తీరం మొదలైన స్థానికంగా ఆసక్తిగల విషయాలు దర్పణం పట్టబడ్డాయి.

డాక్టర్ వి.రామకృష్ణ రచించిన "ఆంధ్ర దేశంలో సాంఘిక సంస్కరణ" ('సోషల్ రిఫార్మ్ ఇన్ ఆంధ్ర') అనే వికాస్ పబ్లిషర్స్ ప్రచురించిన పుస్తకాన్ని, శ్రీ కొత్త సచ్చిదానందమూర్తి వెలువరించారు. కాకినాడ సాహిత్య సభలను గూర్చి కూడ డాక్టర్ వి. రామకృష్ణ వ్రాసిన వ్యాసం సావెనీర్‌లో చోటు చేసుకుంది.

ఇక ఈ సభల సందర్భంగా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ఉపన్యాసాలు, అర్కియాలజీలో, ఆలయ చరిత్రలో ప్రసిద్ధ చరిత్ర కారులు డాక్టర్ ఎ. కే. నర్మ స్టంయిల్ పాయంతో కూడ విశదీకరించినవి ఆందరి మెప్పును పొందింది.

వ్యాస సమర్పణలో, వేర్వేరు కూటములుగా చరిత్ర కారులు కూర్చొని; చరిత్రకు సంబంధించిన విభిన్న అంశాలపై చర్చలు జరిపారు. ఆంధ్ర దేశంలో ఇటీవలి కాలంలో జరుగుతున్నపురావస్తు పరిశోధనలు, ప్రాచీనాంధ్ర సమాజంలో వర్ణ వ్యవస్థ. ఆర్యుల విస్తరణ మొదలు నైజాం పరిపాలన, రాయలసీమ కరువు కాటకాలు, స్థానిక చరిత్ర వరకు వివిధ అంశాలపై, వ్యాసాలు సమర్పించి చర్చించారు. తెలంగాణా పోరాటం, ఆధునికయుగంలో లెగలు, చారిత్రక ప్రముఖులను గురించి కూడ వ్యాస సమర్పణ, చర్చావేదిక జరిగింది.

డా. సరోజినీ రేగాని, డా. పి. విరంజీవి కుమారి డాక్టర్ పి. వి. ఎస్ రాజు తదితరప్రముఖులు యీ సభలలో పాల్గొన్నారు.

ప్రొఫెసర్లు శ్రీ గుత్తి వెంకట్రావు, బి. ఆర్. కే. శాస్త్రి, జేమ్సు గారల స్మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, చరిత్ర అధ్యయనానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ, మహాసభ సంతాప తీర్మానాలను ఆమోదించింది.

మామూలు తీర్మానాలతో, గత ఎనిమిది వత్సరాలుగా, చరిత్రకు ఆంధ్రుల వైభవ చరిత్రకు ఎంతో దోహదం చేస్తూ, సభలు నిర్వహిస్తూ, సంఘటాలను ప్రచురిస్తున్న విధా ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్‌కు ప్రస్తుత రాష్ట్ర తె.దే. ప్రభుత్వం సాయం అందజేయవలసిందిగా తీర్మానం చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఒకసారి కూడా యీ సభకి ఇవ్వబడలేదు.

ఈ సభల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడ ఏర్పాటు చేయబడినవి. స్థానిక పౌర సంబంధ శాఖవారు ఏర్పాటు చేసిన ఫిల్మ్ ప్రదర్శనలో స్వామి వివేకానంద, ఆంధ్ర సంస్కృతికి చెందిన ప్రదర్శనలు అందరిని ఆకర్షించాయి. స్టేట్ ఆర్కైవ్స్ వారు శారదరెడ్డి నేతృత్వంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

కేవలం అనుబంధ కళాశాలల్లో పని చేసే అధ్యాపకులకు మాత్రమే "అన్ డ్యూటీ" అనుమతిని యిచ్చిన ప్రభుత్వం, ప్రభుత్వ కళాశాలలో పని చేసే చరిత్ర అధ్యాపకులకు కూడ యీ అనుమతిని విస్తరించితే బాగుండేది. చరిత్రకు సంబంధించిన అలయిడ్ అంశాలయిన పాలిటికల్ సైన్సు, ఎకనామిక్సులాంటి శాఖల అధ్యాపకులకు యీ అనుమతి యిస్తే మంచిది.

ఆంధ్రులకు సంబంధించి, తెలుగుతనాన్ని తెలుగు సంస్కృతిని గురించి వలువూర్కు మాటలాడే మన తెలుగుదేశ ప్రభుత్వం యీ ఏ. పి. హిస్టరీ కాంగ్రెస్ నిర్వహణకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం సమంచితం. కాదంటారా?

—కాకుటూరు నాగరాజరావు

సంపన్నుల కష్టాలు



ఆంధ్ర మన ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు తమ ప్రభుత్వము సినిమా టిక్కెట్ల ధరని పెంచడాన్ని సమర్థిస్తూ ధియేటర్ల యజమానులు తమ భార్యల పుస్తెలు తాకట్టు పెట్టి అతి కష్టమ్మీద సినిమా హాళ్ళు నిర్వహణ కొనసాగిస్తున్నారని అన్నారు అంతకు ముందు సిటీ బస్సుల జాతీయం విషయంలో కూడ ఆయన ప్రైవేటు బస్సుల యజమానులు తమ మద్దతు ప్రకటిస్తూ ఎంతో కాలంగా బస్సులను నడిపి కొంటున్న వారి నోటి దగ్గర కూడు ఒక్కసారిగా తీసివేయడము ధర్మం కాదు చెప్పారు అయితే శ్రీ రామారావు తమ ప్రభుత్వోద్యోగుల పదవీ కాలాన్ని ఒక్కసారిగా మూడేళ్ళు తగ్గించి సుమారు 80 వేల మందికి పైగా ఉద్యోగులకి ఉద్వాసన చెప్పారు దీనిని బట్టి సినిమా హాళ్ళు సిటీ బస్సులు కలవారి కన్నా ప్రభుత్వోద్యోగులే తరతరాలు కూర్చుని తిన్నా తరగని డబ్బు కూడబెట్టి పన్నులు ఎగగొట్టడం ద్వారా సంపన్నులైన వారని అనుకోవాలి మరి ...

వై రామకృష్ణారావ్ బొ. బాబు మేడ వద్ద, 9/2 అరుందతి పేట గుంటూరు-5: 2002

తుఫాను నిధి

ఆర్యా మనరాష్ట్రంలో కొన్ని జిల్లాలు తుఫానుకు గురియై కొన్ని లక్ష మంది ప్రజలు తమ సర్వస్వం కోల్పోయి అనాథలై రోడ్లమీద నిలబడ్డారు.

అరికోట్ల ప్రజల అన్నగా పిలవబడే రాజయోగి అని చెప్పుకొనే సన్యాసిగారుమన్వవాగ్దానాలుమాత్రమే సంపాదించిన ఆస్తిని తన పిల్లలతో పాటు రమ్యులకు (ప్రజలు) ఇవ్వవచ్చు గదా.

ఎమ్. నిర్మల్‌రావు, కామేపల్లి దేవరకొండ తాలూకా (నల్లగొండ) 508258.

రిజర్వేషనులు

ఆర్యా, 4-1-84 తారీఖున ఆంధ్ర పత్రికి వెయిలీలో రామిరెడ్డిగారు వ్రాసిన వ్యాసం "అరికి పిలిగతులపై రిజర్వేషన్‌లు" చదివాను ఆయన ఉద్దేశంలో షెడ్యూలు కులాలవారికి, వెనుకబడినవారికి కేవలం ఈ ప్రాతిపదికపై యిచ్చేస్తున్నారు అని బాధపడిపోతున్నారు. ఆయన వుద్దేశం రాజ్యాంగం అమలులోనికి వచ్చిన యీ 34 సం॥రాలలో యీ కులాలవారు ఎలా బాగుపడిపోయారనుకుంటున్నట్లున్నారు. రిజర్వేషన్ సౌకర్యం కేవలం అర్థికి స్థితిగతులపై ఇవ్వబడిందికాదు ఆ కులాల వారికి అతి ముఖ్య విషయం వారి సాంఘిక జీవన ప్రమాణాలపై ప్రతి వూళ్ళోనూ షెడ్యూల్డు కులాలవారు ఎవరు వుంటున్నారు? గ్రామశివార్లలో. నా వుద్దేశంలో యీ కులాల సాంఘిక జీవన ప్రమాణం గణనీయంగా పెరగలేదు. ఉద్యోగాలు చేసుకొంటున్నవారి స్థితి ఎలా వుంది యీ రోజు? అర్బన్ ఏరియాలు అని చెప్పుకొంటున్న పట్టణాలో వుండడాన్కి ఇళ్ళు దొరుకుతాయా? ఏ కులం మిది? అయితే బ్రహ్మం అని పట్టిగ్గా చెబుతున్నారు. దీన్ని రామిరెడ్డిగారు అభివృద్ధి అంటారేమో?

ఈయన అంటున్న స్థితి ఇంకా యీ దేశంలో రాలేదు ముందుగా సాంఘిక స్థితి మెరుగు పడాలి అటుపై ఆర్థికి పరిస్థితి.

ఈయన అంటున్నది మిగతా కులాలలో లేరా ఆర్థికంగా వెనుకబడినవారు అని? ఎందుకు లేరు వున్నారు కాని అది ప్రధాన విషయంకాదు. మిగతా కులాల వారికి సాంఘికంగా బాగుంది. ఆర్థికంగా వెనుకబడిన మిగతా కులాల వారు యీ షెడ్యూలు కులాల వారిని ఎలా చూస్తారు? యీ షెడ్యూల్డు కులాలకు, తరగతులకు రిజర్వేషన్ సమవాయం వీరి సాంఘిక పిలిగతులు మెరుగు పడేవరకూ కొనసాగాల్సిందే

బి. నరసింహయ్య, ఆర్థి, 8-16-6/1 బి ప్రతాపనగర్ కాకినాడ 33 004.

ప్రాంతీయ వార్తలు

పునః ప్రసార వార్తలా?

ఆర్యా విజయవాడ కేంద్రమువారు ప్రసారంచేయు ప్రాంతీయ వార్తా ప్రసార కార్యక్రమంలో వార్తలు చాలవరకు పునః ప్రసార వార్తలు గోచరించుచున్నవి వార్తలలో నవ్యత నాణ్యత రానివచ్చుటలేదు కాపున విస్తృతి ఎరిగాణములో వార్తలు సేకరించి ప్రాధాన్యతా క్రమము నెనుసరించి ప్రచారం చేయాలి.

కలిగొట్ల కృష్ణారావు, లెక్చరరు, యండగండి-523 41 6.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభ స్వామి

67 వ సర్గ

తే వానరా భిన్నహతా వశేషాః
పర్యంత మాత్రిత్య తదా విషణ్ణాః
ప్రవేపితాంగం దదృశు స్సు
. హోరం
నరేంద్ర పక్షోధిత సన్నిపాతమ్ 155

కుంభకర్ణుని చేతి దొరకక తప్పించుకు పారిపోయి అల్లంత దూరాన నిల్చుండి పొగవారిన మొగాలతో ఉన్న వానరులు రామ కుంభకర్ణుల యుద్ధం చూస్తూ గజగజ వణకుతున్నారు

స కుంభకర్ణో ఉత్త్రస్తకృత్తశిరహస్తపాసి కృత్తా గ్ర ఇవావలేంద్రః
ఉత్పాటయామాస కరేణ వృక్షం
తతోఽభిదు ద్రావ రణే నరేంద్రమ్ 156

రామ బాణానికి భుజం తరిగిన కుంభకర్ణుడు శిరం తెగిన కొండలాగే ఉన్నాడు. ఇటూ అటూ దూకాడు పెద్ద చెట్టు కనిపించింది గబగబా వెళ్ళి ప్రేళ్ళతో సహా దాని పెల్లగించాడు రాముని మీదికి ఉరికాడు.

తం తస్యబాహుం సహతుళ్ళ వృక్షం
సముద్యతం పన్నగ భోగ కల్పం
వైనాత్రయు క్తేన జహార రామో
బాణేన జాంబూనద చిత్రితేన. 157

చెట్టుపటుకుని పరుగు పరుగున వస్తూన్న కుంభకర్ణుణ్ణి చూసి రాముడు లీలగా వింట సంధించాడు బాణం అది వెంద్రాప్రముగా అభిమంత్రించాడు

మనం వచ్చేముందు ఉత్తరం రాయకుండా ఉండాల్సింది కాంతం!

KVRAO

పశేషం!

లండన్, అమెరికాల్లో నాటక కళలో శిక్షణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21: లండన్‌లోని ది డ్రామా స్టుడియో అనే సంస్థ నటులకు దర్శకులకు, సంగీతకారులకు పైన్నుంచి స్వాలంబన ఇస్తుంది. అక్కడి వారు తమకు ప్రాణ విలువలు తెలుసుకోవచ్చునని నాటక అకాడెమీ కార్యదర్శి శ్రీ బి.కృష్ణంరాజు, డిప్యూటీ సెక్రటరీ శ్రీ చెలుపర్మన్, డైరెక్టర్ శ్రీ ఎ.ఎల్. కృష్ణ తెలుపుతున్నారు.

శ్రేయస్సు : ప్రేయస్సు

నీలప్రసాద్

కొందరు మహాభక్తులవలె కనిపిస్తారు నాటకాలలో, సినిమాలలో భక్తులు అంటే బాహ్యాడంబరమంత బహు వేగంగా అమర్చుకుంటారు కొన్ని వారాలో, నెలలో సాధన చేశామంటారు. ఇక తమకు దర్శనమిచ్చే బాధ్యత దైవానిదేనన్నట్లు ధీమాగా కూర్చుంటారు. భగవంతుడు సాక్షాత్కరించినప్పుడు, మన పౌరాణిక సాంప్రదాయం ప్రకారము, ఆ జగద్రక్షకుడు ఈ భక్తశిరోమణిని వరం కోరుకోమని అనకతప్పదు. ఆ సమయంలో ఏమి కోరుకోవాలో ముందేనిశ్చయించుకోకపోతే కొంత ప్రమాదం వుంది. 'ఈ కొస్తే, కోరుకున్నామే'నని తడుపరి విచారించవచ్చు. "అనాలోచితంగా ఏదో కోరుకొని మనల్ని మనం వంచించుకున్నామే"నని దుఃఖించవచ్చు అందుచేత మహాభక్తులనుకున్న వారందరూ దైవం వత్యక్షమైనప్పుడు "ఏమి కోరుకొనాలనే విషయం ముందే ఆలోచించుకొని పెట్టుకుంటే మంచిది. అందుకు ఈ చిన్న ఉదంతం ఉపకరించవచ్చు.

ఒక రాజుగారు తన మంత్రుల్ని పరీక్షిద్దామని నిశ్చయించుకున్నాడట. బాలా విలువైనటువంటి సుందరమైన వస్తువుల నానేకం పట్టుకొచ్చి ఒక మైదానంలో పెట్టి ప్రదర్శించమన్నాడు. వాటి మధ్యలో తను సింహాసనంపై ఆసీనుడై నాడు. సూర్యోదయమించి లోగా ఎవరికి కావలసింది వారిడిగి పట్టుకుపోవచ్చని ప్రకటింపచేశాడు

ఎవరికిష్టమైనది వారు తీసుకోడానికి మంత్రులూ అధికారులూ తదితరులూ తోసుకుంటూ ముందుకు వచ్చారు. కానీ వస్తువు తీసుకున్న తర్వాత రాజుగారు అనుమతించేవరకు అక్కడి నుండి కదిలి వెళ్ళిపోకూడదనే షరతు పెట్టి నందువల్ల వాళ్ళు ఆ మైదానంలోనే కూర్చుండిపోతున్నారు.

వాగ్దానం చెల్లిస్తారా ?

మైదానమంతా చాలా సందడిగా వుంది. ఒకరినొకరు నెట్టుకుంటూ ఎవరికి కావలసింది వాళ్ళు అడిగి తీసుకున్నారు ఈలోగా అక్కడికో పల్లెటూరి వడుచు వచ్చింది. ఈవిడ ఏమి అడిగి తీసుకోనున్నదో అని అందరూ కుతూహలంతో చూస్తున్నారు. ఆ వడుచు సింహాసనం మీద కూచున్న రాజుగారి వద్దకెళ్ళి "మీ ప్రకటన విన్నాను. ఈ మైదానంలో ఏదైనా అడిగి తీసుకోవచ్చనే మాట భాయమేనా?" అని అడిగింది.

"ముమ్మాటికి భాయమే. కానీ నీ కా సందేహ మెందు కొచ్చినట్లో?" అన్నాడు రాజుగారు.

"ఊరికే భాయం చేసుకుందామని అడిగానులెండి" అన్నది ఆవిడ.

"నీ ఇష్టమొచ్చింది అడిగి తీసుకో" అన్నాడు రాజుగారు చిరునవ్వుతో.

"నాకు మిరే కావాలి మహారాజా" అన్నది ఆ పల్లెపడుచు మృదువుగా.

అందరూ ఆశ్చర్య చకితులైనారు. మంత్రివర్యులకైతే అగ్రహం కూడా వచ్చింది. "వొళ్ళు దగ్గరుంచుకొనే మాట్లాడుతున్నదా?" అని వళ్ళు పట పట కొరుక్కున్నారు

కానీ రాజుగారు మాత్రం "అన్ని వస్తువులతోబాటు నేనూ ఈ మైదానంలోనే వున్నాను. మీ కిందరికీ నా వస్తువుల మీద ఆశ ఎక్కువగా ఉంటం మూలాన వాటినే చేజిక్కించుకున్నారు. ఈ అమాయకమైన పల్లెపడుచు నన్నే కోరుకొన్నది. అడిన మాట తప్పే వీలులేదు. కాబట్టి ఇప్పుడు నేను ఈవిడికే చెందుతాను. ఇక నావస్తువులు, నా అధీనంలో వున్నవాతందరూ ఈ విడకు స్వాధీనమే" అని ప్రకటించాడు.



కమ్మని గాత్రకచేరి

ఇటీవల ఎర్రపాడుపేటలో గురజాడ కళామందిరంలో పద్మశ్రీ కళాసమితి వారు నిర్వహించిన వాగ్గేయకారుల ఆరాధనోత్సవాలు, గాయకుడు భారతి శ్రీ శ్రీ టి. వి. గోపాలకృష్ణన్ గాత్రకచేరితో ప్రారంభం కాబడ్డది.

శ్రీ గోపాలకృష్ణన్ పట్టం సుబ్రహ్మణ్య అయ్యర్ కూర్చిన "నరసుడా" అని సావేరి వర్ణంతో కచ్చేరి ప్రారంభించి అరుదుగాపాడే రాగాలలోనే కృతులతో రసికుల అలరించగలిగారు.

శ్రీ త్యాగరాజ రచించిన నాదతనుం అనిశం అనే కృతిని చిత్తరంజని రాగంలోనూ, బ్రవమ్మ అను శ్యామశాస్త్రి కృతిని భావ ప్రాధాన్యంగానూ, దీక్షితార్ కృతి హిరణ్మయీంలక్ష్మీంను లలిత రాగంలో భక్తి భరితంగానూ ఆలాపించారు.

అనంతరం, బహుదారి రాగంలో

''భావ భార మా రఘు రామా, శ్యామశాస్త్రి విరచితమైన ''బ్రోవ మమ్మా అనుకృతిని మంజీర రాగంలోనూ ఆలాపించారు. కళ్యాణి రాగాభినవాల్గు స్థాయిలలోను నడచింది ''ఏ తావున నిలకడనీకు అను త్యాగరాజ కృతి ఎన్నుకొని శ్రీ గోపాలకృష్ణన్ తన మనోధర్మాన్ని చక్కగా ప్రదర్శించారు. అనంతరం మిశ్రమహాడీలో భక్తతుకారాంకృతిని లలితాదాసర్ విరచితమైన'' పావన గురు పవనపురేశం ''జగదోద్ధారణ అనుకృతుల ఆలాపించి శ్రోతలను అలరించ చేశారు.

శ్రీ టి వి. గోపాలకృష్ణన్ కర్నాటక సంగీతంలోనే గాకుండా, హిందూస్థానీ సంగీతంలోనూ గూడా ప్రథమ శ్రేణి కళాకారులగా పేరుపొందారు. కర్నాటక సంగీతం చెంబై వైద్యనాథ భాగవతార్ వద్దనూ, హిందూస్థానీ సంగీతాన్ని పండిత కృష్ణానంద వద్దనూ అభ్యసించారు. సర్వ ప్రస్థారంలో, అనన్యమైన నైపుణిని, ప్రదర్శించి శ్రోతల మన్ననల పొందారు. స్వయంగా మృదంగ విద్వాంసుడుగావడం చేత, లయ విన్యాసానికి అధిక ప్రాముఖ్యాన్ని యిచ్చి, మృదంగంతో సహకరించిన మృదంగసామ్రాట్ శ్రీ యల్లా వెంకటేశ్వరరావులోని పాండిత్యాన్ని ఉద్దీప్తం చేశారు

శ్రీ యల్లా మృదంగ వాదనం, పండిత, పామరుల మన్ననల అందుకొనడమే గాకుండా, శ్రీ టి వి గోపాలకృష్ణన్‌వంటి ఉద్దండ పండితుని బహిరంగ ప్రశంసకు కూడా పాత్రమైనది

మృదంగంపై ఆయన నడపిన వివిధ గతులు లలితమధురంగాను, ప్రచండంగానూ వుండి, తమ లయ విహితమైన గమనంతో శ్రోతలు హృదయాలను రవళింప చేశాయి. వివిధవాద్యనుంధ్వనులను మృదంగంపై పలికించగల ధిషణశ్రీయుల్లాకువున్నదనుటలో అత్యుక్తి కాదేమో !

వయోలిన్‌పై పుట్టందుడైన శ్రీ చంద్రశాఖరన్ చక్కగా సహకరించారు. 12 2 84 నాడు శ్రీ ఎం. చంద్రశేఖరన్ వయోలిన్ సోలోకు శ్రీ టి వి. గోపాలకృష్ణన్ మృదంగ సహకారం అందించారు.

13 2 84న మూడవ రోజున ఆలిండియా రేడియో విజయవాడ గాయకులు శ్రీ ఎస్. సి హెచ్ కృష్ణ మూర్తార్యులు శ్రీ త్యాగరాజస్వామి వారి జీవితాన్ని గూర్చి, హరికథను చక్కగా చెప్పారు

ఈ రీతి కార్యక్రమాలలో పరస్పరం గట్టిగా సంభాషణలు, పొగడ్తాగుమూ వక్కవారిని హింసించుట సభా సాంప్రదాయం కాదేమో !

—పాలపర్తి వీరాంజనేయులు

అకాలవర్షంవల్ల చిత్తూరుజిల్లాలో పంటలకు అపారనష్టం, పెక్కు పట్టణాలు జలమయం

చిత్తూరు, ఫిబ్రవరి 21. ఈ జిల్లా కోతకు వస్తున్న సమయంలో భారీవర్షాలు పడడం వల్ల పరి పైరుకు తీవ్రమైన నష్టం కలిగింది. వర్షాలు జిల్లా అంతటా పడ్డాయి. గడచిన 40ఏళ్లగా ఇంతటి వర్షం పడలేదని వృద్ధులు అంటున్నారు.

తిరుమల మీద ఈదురుగాలులు మహా వేగంగా వీచడం వల్ల రాళ్ళు దొర్లిపడుతాయనే భయంతో అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఘాట్‌రోడ్డులో యాత్రీకుల రాకపోకలు ఆపివేశారు పాతరోడ్డులో మాత్రమే రాక పోకలు సాగుతున్నాయి. గోగర్భం, పాపనాశనం డాములనిండి పారి, పొరుతున్నాయి.

రేణిగుంట వీధులలో వాననీరు ప్రవహిస్తున్నది. శ్రీకాళహస్తి చుట్టుపట్ల వున్న 10 చెరువులు తెగిపోవడం వల్ల పట్టణ వీధులు జలమయమయాయి. చిత్తూరు, మదనపల్లె, పలమనేరు పట్టణాలలో 63,45,23 మిల్లిమీటర్ల వర్షం పడినట్టు తెలిసింది. (కం)

ముత్యాల చెరువుపద్ద బస్సులు ఆపాలని విజ్ఞప్తి

కదిరి, ఫిబ్రవరి 21 : కదిరి తాలూకా ముత్యాల చెరువు వద్ద ఆర్ టి సి బస్సులు ఆగడం లేదు. బస్సుస్టాపుకు చుట్టుపక్కల పల్లెలవారు వచ్చివుధాగా తిరిగిపోతున్నారు. కదిరికి ఇది బరు స్టైళ్ల దూరంలో వుండే పల్లె గనుక కాలేజీ విద్యార్థులు, స్కూల్ పిల్లలు బస్సులు ఆగనందున చాల కష్టపడుతున్నారు. ప్రజాసేవే మాకర్తవ్యమనే నినాదం ఇచ్చే ఆర్. టి. సి. అధికారులు ప్రజల పరిస్థితిని గ్రహించి బస్సులు ఆగే సౌకర్యం కలిగించాలని నెహ్రూ యువజన సంఘం వారు కోరుతున్నారు. (క)

ప్రెస్ క్లబ్

అనంతపురం, జనవరి 21 : అనంతపురం జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం ఈ నెల 12న టవున్‌హాలులో జరిగింది. నూతన కార్యవర్గం క్రింద పేర్కొన్న సభ్యులతో ఏర్పడింది.

గౌరవాధ్యక్షులు : ఐ. సదాశివన్, అధ్యక్షులు: ఎ. డి. బి. రఘునాథరావు, ఉపాధ్యక్షులు:డి. భావనపంతులు, కార్యదర్శులు ఎం. వి. కృష్ణమూర్తి, గోపాలకృష్ణ, ఉపకార్యదర్శులు: వై. కాశీపతి, సుబ్బయ్య చౌదరి, కోశాధికారి: ఎస్. రామారావు, కార్యవర్గ సభ్యులు: డాక్టర్ వీ. జయచంద్ర, రఘోత్తం, వెంగమనాయుడు, విశ్వనాథ్, శేషాచార్యులు,గోవిందరాజు,మహమ్మద్ అలీ, ఈశ్వరరెడ్డి, రామకృష్ణ, బత్తుల వెంకట రామిరెడ్డి, ఎం. వేణుగోపాల్, సి. రామచంద్ర.

ప్రెస్‌క్లబ్ నిర్మాణం త్వరలో పూర్తి చేయాలని, దానికయ్యే వ్యయానికి నిధులు సేకరించాలని తీర్మానించారు. (వి)

మారుపేరుతోవున్న కార్ల, స్కూటర్ల దొంగ అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 21: 1980 నుంచి కార్లు, స్కూటర్లు వంటి వాటిని దొంగిలిస్తున్న రాజు,జి. ఎస్ కుమార్ అనే మారు పేర్లతో వ్యవహరిస్తున్న సర్దార్ గుర్జీత్‌సింగ్ అనే మాజీ నిందితుని మహాంకాళి పోలీసులుఈనెల 8వ అరెస్టుచేసి జుడిషియల్ కస్టడీలో పెట్టారు.

ఇతడు 1980, 81,82 లలో సర్దార్ సవేందర్‌సింగ్ సర్దార్ భూపేందర్‌సింగ్, సర్దార్ జస్వీర్‌సింగ్‌లనే అమృత్‌సర్ వాసులతో కలిసి కత్తులతో బెదిరించి, బెంగుళూరు,హైదరాబాద్,నగరపరిసరాలలో కార్లు, స్కూటర్లు దొంగిలించారు.

సవేందర్‌సింగ్, భూపేందర్‌సింగ్(ఇద్దరు సోదరులు) సికింద్రాబాదులో మహేందర్ టాకీస్ వద్ద "ఎవరెస్ట్ ఆటోమొబైల్స్ కన్సల్టెంట్" అనే పేద్ద షెడు పెట్టి దొంగ సరకు సంబాబు రాష్ట్రం ఆర్ సి బుక్స్ రిజిస్ట్రేషన్ పేర దొంగరిజిస్ట్రేషన్ చూపి రాష్ట్రంలో అమ్మేవారు

జి ఎస్ కుమార్ ఇంతవరకు దొంగిలించిన 70 వేల రూపాయలవిలువ చేసే ఏడుస్కూటర్లను పోలీసులు స్వాధీనంచేసుకొన్నారు. కేసును మహాంకాళి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం సత్యనారాయణరెడ్డి, బేగంపేటపోలీసుస్టేషన్ఇన్‌స్పెక్టరు శ్రీ కె. జానకిరాములు దర్యాప్తు చేస్తున్నారు

రామగోపాల్ పేరు డివిజన్ అసిస్టెంట్ కమిషనర్శ్రీ ఎస్ ఎల్ ఎన్. రెడ్డి హైదరాబాద్ వార్త్ బోర్ డివ్యూటీ కమిషనర్ శ్రీ ఎ కె మూర్తి పర్యవేక్షణ చేస్తున్నారు. దర్యాప్తులో మహాంకాళి పోలీసు స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. ఎం. వరీక్ తోడ్పడుతున్నారు.

పరామర్శ

అనంతపురం, ఫిబ్రవరి 21 అనంతపురం జిల్లా, ఉరవ కొండ తాలూకా తెలుగు యువత కన్వీనరు శ్రీ ఏ. నాగభూషణం, స్కూటరు మీద పోతూ క్రిందపడి కుడి చేయికి దెబ్బ తగిలింది. ఈ విషయం తెలియగానే ఉరవకొండ శాసన సభ్యుడు శ్రీ వై. బీమరెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ వారు, యితర అభిమానులు వెళ్ళి ఆయనను ఆస్పత్రికి తీసుకపోయి వైద్య చికిత్స చేయించారు. (వి)

క్వార్టర్లఅప్పగింపై గేబియల్ ప్రకటన: ఉద్యోగుల నిరసన

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1 : తెలంగాణా ప్రభుత్వోద్యోగుల సంఘం సచివాలయ శాఖ అధ్యక్షుడు శ్రీ గేబియల్ ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులున్న క్వార్టర్లను వారికి అమ్మడాన్ని ప్రతిఘటిస్తూ చేసిన ప్రకటన వాస్తవికతా దూరమని మహబూబ్ నగర్‌జిల్లా నారాయణపేట, జడ్చెర్ల తక్కువ రాబడి వర్గం గృహ నిర్మాణ సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. రామయ్య విమర్శిస్తూ పత్రికా ప్రకటన చేశారు. ఆయన తమ ప్రకటనలో ఇలా వివరించారు.

తెలంగాణా ప్రాంతంలో జీవితభీమా కార్పొరేషన్, తక్కిన సంస్థలు పెక్కు క్వార్టర్లు కట్టించాయి, అవి ప్రభుత్వోద్యోగులకు కేటాయించడమూ జరిగింది. 12సంవత్సరాలుగా ఈ క్వార్టర్లను మాకు అమ్మవలసిందని కోరుతున్నా ప్రభుత్వం మిన్నకున్నది.

''ఈ సంగతిని మేము తెలంగాణా ఎన్ జి వో ల సంఘాలకు పెక్కుసారులు తెలియజేశాము. కాని అవి మా అభ్యర్థనను ఉపేక్షించాయి. తెలంగాణా ఉద్యోగుల సంఘం సచివాలయ శాఖ ఉద్యోగులందరి సంక్షేమ దృష్టితో గృహనిర్మాణ కార్యకలాపాలు కొనసాగించవలసిన మూడు జిల్లాలలో యెంత మేరకుసాగుభూమికి నీటిసౌకర్యమేర్పడుతుందో అంతమేరకు ఒక్క నెల్లూరు జిల్లాకే అందజేయడంలో ప్రభుత్వ పక్షపాతం తేట తెల్లమయింది అయిన అన్నారు

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి రాయలసీమజిల్లాలలో ఒక్కకొత్తరైలుమార్గమైనా నిర్మించలేదు ఎంతో ఆదాయం వస్తున్న గుంతకల్లు, రేణిగుంటమార్గాన్నైనా రెండు రైళ్ల కార్యక్రమం దశాబ్దాలు క్రిందట చేబట్టినా, యింతవరకు పూర్తిగానించేందుకు ఎట్టి గట్టి ప్రయత్నాలు చేయడం లేదని, కనీసం కీలకమైన ఎర్రగుంట్ల—నంద్యాల రైల్వేలైను సర్వేను అంగీకరించి వెంటనే లైను నిర్మాణాన్ని చేపట్టవలసిన తీవ్ర అగత్యమున్నదని ఆయన తెలిపారు.

రాయలసీమ న్యాయసమ్మతమైన కోర్కెలను పదవగాహన చేసుకొని, సమస్యల పరిష్కారానికి పూనుకొనకుండా ఉండేందుకు ఇది పేర్చాలు ఉద్యమమనే రంగు పులుమడానికి కొన్ని శక్తుల ప్రయత్నించడం దారుణమని, రాయలసీమ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌నుండి విడిపోవాలని రాయలసీమ వాసుల అభిప్రాయం ఏమాత్రము కాదని ఆయన స్పష్టం చేశారు. (క)

రాయలసీమ సమస్యల సత్వర పరిష్కారానికై విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 21. తరతరలుగా క్షామబాధతో ఆర్థికంగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతము స్వాతంత్ర్యానంతరము కూడ, గత 35 సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంతర నిరాదరణకు గురై, అభివృద్ధిని నోచుకోని దుస్థితిని గమనించి, ప్రజలు చైతన్యవంతులై, తమకు న్యాయము జరగాలని, యెలుగెత్తి కోరుతూన్న ప్రస్తుత పరిస్థితిని కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వాలు సదవగాహన చేసుకొని, యీ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను సరిదిద్ది, ఆదుకోవాలని కడప జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ వి. సీతారామిరెడ్డి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు

కొన్ని దశాబ్దాలుగా శాశ్వత క్షామమనిరణచర్యగా, అతిస్వల్ప వర్షపాతంగల, రాయలసీమకు కృష్ణాజలాల మళ్లింపును గురించి యెన్నో సూచనలు వచ్చి, పథకాలు రూపొందించబడినా, కృష్ణాజలాల వల వాంఛక్కువగా ప్రయోజనం పొందుతున్న ప్రాంతము రాయలసీమని, కృష్ణాజలాల వినియోగంలో మిగిలిన చిట్టచివరి అవకాశాన్నయినా నియోగించుకోవాలని ముక్తకంఠంతో రాయలసీమ ప్రజల ఘోషిస్తూంటే, ప్రభుత్వం ఏవో కుంటిసాకులతో సమస్యను దాటవేయడానికి ప్రయత్నించడం దారుణమైన విషయమని, ఖనిజసంపదతోఅలరారుతున్నా, ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఎలాటి పట్టించర్యలు గైకొనలేదని, వెనుకబడిన ప్రాంతాలు అవసరాలు స్థితిలో పడకుండా యేర్పాటు చేయబడిన అరు మాత్రాల పథకం పక్షమంగా చిత్తశుద్ధితో అమలు పరచకపోవడం వల్ల రాయలసీమ వాసులకు రావలసిన 50 వేల ఉద్యోగాలు ఇతర ప్రాంతాల వారికై వచ్చాయని ఆయన తమ ప్రకటనలో అన్నారు

కృష్ణాజలాల వినియోగంలో రాయలసీమ అవసరాలనుపూర్తిగా గాతిస్తేందుకు ప్రయత్నం చేయవలసి వుండగా, తెలుగుగంగ పథకంలో రాయలసీమ మూడు జిల్లాలలో యెంత మేరకుసాగుభూమికి నీటిసౌకర్యమేర్పడుతుందో అంతమేరకు ఒక్క నెల్లూరు జిల్లాకే అందజేయడంలో ప్రభుత్వ పక్షపాతం తేట తెల్లమయింది అయిన అన్నారు

''ఉద్యోగులందరూ కలిసికట్టుగా తమకు ప్రస్తుత క్వార్టర్ల అమ్మకం కోసం,రాష్ట్రంలో ఇతోధికంగా క్వార్టర్లు కట్టించడం కోసం ప్రయత్నించవలసిన ఈ తరుణంలో ఈ నాయకుడు శ్రీ గేబియల్ ఉద్యోగుల పట్ల తన ప్రతికూల వైఖరిని ప్రదర్శిస్తున్నారు.

''అన్ని ప్రభుత్వోద్యోగి సంఘాలు గమనించి కోసం పోరాడుతున్న వారి న్యాయమయిన కోర్కెను సమర్థించాలని కోరుతున్నాము''.

వివాహం

కదిరి, ఫిబ్రవరి 21 : అనంతపురం వాస్తవ్యులు బి. వెంకట రమణారెడ్డికి (కీ. శే ఎస్. శివరామిరెడ్డి కుమారుడు, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి తమ్ముడు) అనంతపురం కాలూకా పుద్దిపుడుగు నివాసి శ్రీ పి.వెంకటరెడ్డి ప్రథమ పుత్రిక చి. సౌ. అమరావతికు అనంతపురంలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మంటపంలో వివాహం ఈనెల 8వ తైభోపేతంగా జరిగింది. (కం).

రావూరు భరద్వాజకు బి. ఎస్. ఎం. సంఘాల ఘన సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 21: సుప్రసిద్ధ రచయిత, కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమానాన గ్రహీత డాక్టర్ రావూరు భరద్వాజను ఈ నెల 13న సనత్‌నగర్‌లోని ఆల్విన్ యూనియన్ కార్యాలయంలో భారతీయమజ్దూర్ సంఘ్ నగర యూనియనులు ఘనంగా సన్మానించాయి.

ఈ సన్మాన సభకు రాష్ట్ర భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు శ్రీ టి. ఎస్ రామారావు అధ్యక్షత వహించారు. సాహిత్య అకాడెమీ బహుమతి పొందిన డాక్టర్ రావూరి రచన జీవన సమరంను అంకితం పుచ్చుకున్న మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ కా టి. పున్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీ బంగారు లక్ష్మణ్ భరద్వాజ రచనా వైభవాన్ని ప్రశంసించి కార్మిక సంఘాల పక్షాన ఒక నిధిని ఇత్తడి ఫలకాన్ని భరద్వాజకు అందజేశారు డాక్టర్ భరద్వాజ కృతజ్ఞతలు తెలిపారు (కం)

వెంకటాయపాలెంకు నాగార్జునసాగర్ నీరు

హైదరాబాద్, ఫిబ్రవరి 21: ఖమ్మం జిల్లా వెంకటాయపాలెంకు పంపుల ద్వారా నాగార్జునసాగరుఎడమకాలువ వెంకటాయపాలెం డిస్‌కట్ నుంచి మంచినీరు సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ రూరల్ వాటర్‌సప్లై సూపరింటెండింగ్ ఇంజనీరుకు అనుమతి ఇచ్చింది

మార్చి 5 నుండి గీత కార్మికుల నిరవధిక సమ్మె

హైదరాబాద్, ఫిబ్రవరి 21. కల్లు కంట్రాక్టర్ల వద్ద వేతనాలపై పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు జరపాలని కోరుతూ యితర కోర్కెల సాధనకు మార్చి 5నుండి నిరవధికసమ్మె జరపడానికి ఆంధ్రప్రదేశ్ గీత పనివారిసమావేశం నిర్ణయించింది.

ఈ నెల 25న కోర్కెలదినం జరిపేందుకు కూడా నిర్ణయించారు.

ప్రతికార్మికునికి రెండుజతల బట్టలు, ఒక జత చెప్పులు, సైకిల్ అలవెన్స్,కంబళి టార్చిలైటు ఇవ్వాలని, వైద్య సౌకర్యం నిమిత్తం రు 200లకుతగ్గకుండా వార్షిక వైద్యసహాయం అందించాలని, తాటి, ఈత తోపులో వర్షం, ఎండ, చలినుండి రక్షించబడుటకుపనీలుగా షెడ్డులు నిర్మించాలనిత కార్మికులు కోరుతున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన ఈ క్రింది కనీసవేతనాలనుకాంట్రాక్టర్లుఅమలు చేయనందున సమ్మెకు పూనుకోవలసి వచ్చిందని వివరించారు ఈతచెట్లు గీచే కార్మికులకు రు 427, తాటిచెట్లు గీచే కార్మికులకు రు. 513, ముసీంలకు హెచేజర్లకు రు. 672,అమ్మేవారికి రు 329, సూపేవారికి రు.320,సీసాలు శుభ్రంచేసేవారికి, నింపేవారికి రు. 329. చాకీదార్లకు రు 320, కల్లురవాణా చేసే డ్రైవర్లకు రు 425, క్లీనర్లకు రు. 310, ఇతర కార్మికులకు రు. 305.

Bharat Petroleum

భారత్ పెట్రోలియం కార్పొరేషన్‌లిమిటెడ్

రిటైల్ ఔట్‌లెట్ డీలర్‌షిప్ కొరకు నోటీసు

(Lone H.S.D.)

1. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఈ క్రిందిచోట్ల డీలర్ — స్వంతమైన రిటైల్ అవుట్‌లెట్ కొరకు డీలరును నియమించడానికి నిరుద్యోగ పట్టభద్రుల నుంచి (నిరుద్యోగ ఇంజనీరింగు పట్టభద్రులు సహా)నియమించాలని ప్రతిపాదిస్తున్నది.

ప్రదేశము	పట్టణం/ఏరియా	రెవిన్యూ జిల్లా	రాష్ట్రం
పేరేచర్ల	పేరేచర్ల	గుంటూరు	ఆంధ్రప్రదేశ్

2. అర్హత :

ఈ దిగువ షరతులను నెరవేర్చు దరఖాస్తుదారుల నుండి ఎంపిక చేయబడును:

ఎ) జాతీయత : భారతీయుడు.

బి) వయస్సు : దరకాస్తు చేసేతేదీనాటికి 21 సంవత్సరాలకు తగ్గకుండా 35 సంవత్సరములకు మించకుండా ఉండవలెను.

సి) విద్యార్హతలు : గుర్తించబడిన ఏ యూనివర్శిటీ నుంచైనవనూ ఏ డిసిప్లిన్ నందంయినవనూ పట్టభద్రులై ఉండవలెను. ఏ యూనివర్శిటీ/ఇన్‌స్టిట్యూట్ నుంచైనవనూ అన్ని సబ్జక్టులలో 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్‌గ్రాడ్యుయేషన్.

డి) నివాసం : గుంటూరు రెవిన్యూజిల్లాలో కనీసం గత మూడు సంవత్సరాలనుండి నివసిస్తూ ఉండవలెను. అయితే సెలకొల్పనున్న ఈడీలర్‌షిప్ ఉన్న పట్టణం / ప్రాంతంలో నివసించేవారికి ప్రాధాన్యత యివ్వబడును. దరఖాస్తుదారులు తమ మాతృజిల్లాలోగాక ఇతరచోట్ల చదివిఉంటే వారి తల్లి దండ్రులు లేదా (చట్టరీత్యా సంరక్షకులు) సంబంధిత జిల్లాలో కనీసం 3 సంవత్సరములు నివసించి ఉంటే పరిగణనకు తీసుకొనబడును.

ఇ) దరఖాస్తుదారుని లేక అతని/ఆమె యొక్క ఈ దిగువ బంధువులు దేశంలోని ఏ ప్రాంతంలోను ఏ ఆయిల్ కంపెనీయొక్క ఏ పెట్రోలియం ఉత్పత్తుల డీలరు/డిస్ట్రిబ్యూటర్/ఏజంటు అయి ఉండరాదు.

1. భార్య/ భర్త.
2. తండ్రి/ తల్లి.
3. సోదరుడు/ సోదరి.
4. కుమారుడు/ కుమార్తె.
5. అల్లుడు/ కోడలు.
6. అత్త/ మామలు.

ఎఫ్) ఆదాయము : దరఖాస్తుదారుని యొక్క అతని/ఆమె: తల్లిదండ్రులయొక్క భార్య లేక భర్త యొక్క వారిపై ఆధారపడిన పిల్లలయొక్క నెలసరి ఆదాయం మొత్తము అంతా కలిపితే నిడాదికి రు.24,000లకు మించరాదు. ఆదాయం అన్నదానిలో అన్ని ఆధారాల నుంచి వచ్చే ఆదాయం అంటే జీతం, ఆస్తి, వడ్డీ, డివిడెండ్, వ్యాపారం, వృత్తి, ఒకేషన్, వ్యవసాయం తదితర ఆధారవనల నుంచి వచ్చే ఆదాయము చేరును. వివాహిత స్త్రీల విషయంలో రు 24,000ల మొత్తము సం.రపు ఆదాయంలో ఆమె ఆదాయము, ఆమె భర్త ఆదాయము, ఆమె ఆత్మమామల ఆదాయం, ఆమె పిల్లల ఆదాయం కూడా చేరి యుండును.

జి) డీలర్‌షిప్‌ను అతని/ఆమెయొక్క ముఖ్య ఆదాయపు వనరుగా వర్కింగ్‌డీలర్‌గా డీలర్‌షిప్‌ను నడుపుకొనుటకు సంసిద్ధులై ఉండవలెను.

హెచ్) తగు వ్యాపారపరిజ్ఞానం, పూచిక, అమ్మకపు నేర్పరితనము పరిచయ యాజమాన్యపు నైపుణ్యం కలిగి ఉండవలెను.

ఐ) నిరుద్యోగులైన పట్టభద్రులు, దరఖాస్తులు చేయుట లేదికి ముందు కనీసం ఒక సంవత్సరం వారు నిరుద్యోగులై ఉండవలెను. రెగులర్ కాని/పర్మనెంట్ కాని పాడిగించబడని ఉద్యోగాలలో ఉన్నవారిని కూడా పరిగణించెదరు. స్వయం ఉపాధి కలవారు కూడా దరఖాస్తు చేయవచ్చును.

3. భాగస్వామ్యము : ఒకవేళ భాగస్వామ్యము అయితే భాగస్తులు అందరూ (పైన (2) వ పేరాక్రింద తెలుపబడిన దాని ప్రకారం) అర్హత విషయములో ఒక్కొక్కరూ అన్ని షరతులూ నెరవేర్చువారై ఉండాలి. భాగస్తులందరూ కలిసి ఈ ఇంటర్వ్యూకు హాజరుకావలసి ఉంటుంది.

ఎ) రిజిస్టర్డు — కో—ఆపరేటివ్ సొసైటీలు :—

కో—ఆపరేటివ్ సొసైటీలోని ప్రతి సభ్యుడు కూడా పై (2) వ పేరాలోని అర్హతల నిబంధనలు కలిగి యుండవలెను.

4. ఇంటెంట్ పత్రము జారీచేయబడ్డ నాలుగు నెలల లోపల దరఖాస్తుదారు ఆవసరమయిన స్థలము/ఇతర సదుపాయములు పరికరము అర్హతనుబట్టి అమరుచేసుకొనగలిగిఉండవలెను అట్లాచేయకపోతేడీలర్‌షిప్‌అప్పగిస్తు వారుకోల్పోవుదురు.

5. ఈ ప్రకటనలో సూచించబడ్డ డివిజనల్ కార్యాలయములో లభించే నిర్ణీత ఫారములపై జీరాక్సుద్వారా దరఖాస్తు చేయవలెను. నిర్ణీత ఫారములు డివిజనల్ కార్యాలయమునుంచి స్వయముగావచ్చి ఉచితంగాతీసుకొనవచ్చును. లేదా రిజిస్టర్డుపోస్టుద్వారా వ్రాతపూర్వకంగా అడిగి పొందవచ్చును. దరఖాస్తు ఫారములు, దానిలో జతపరిచే పత్రాలు కూడా డూప్లికేటులో సమర్పించాలి.

భాగస్వామ్యము అయితే ప్రతి భాగస్తుడు విడివిడిగా దరఖాస్తు ఫారాలను (డూప్లికేటులో) దాఖలు పరచవలెను. అవన్నీ ఒకే చోటుగా చేర్చవలెను. దరఖాస్తు ఫారముల ఏ రీత్యాఅయినా అసంపూర్తిగా ఉన్నట్లయితే అవి తిరస్కరించబడును.

6. నిర్ణీత ఫారముపై దరఖాస్తులు సరిగా పూర్తిచేసి అందులో సూచించబడిన ప్రకారముకావలసిన అఫిడవిట్/డాక్యుమెంట్స్‌పత్రములతోపాటుగాబాంబాయిలో చెల్లించుటకు వీలుగా (భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌పేరున తీసుకోబడిన) రూ 100 (వంద రూపాయలు) మాత్రము అకౌంట్ పేయీ బ్యాంక్ డ్రాఫ్టు లేదా క్రాస్‌చేసిన పోస్టలఆర్డర్‌రూపంలో (వాపసుచేయబడ ఎటి)ప్రీజతోపాటు ప్రకటన తేదీనుండి 30రోజులలోగా రిజిస్టర్డుపోస్టులో

డివిజనల్ మేనేజర్,
భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,
ప

ప్రకటన

విజయవాడ వాస్తవ్యులైన వెలుగొండ నరోజనీదేవి,లూయింకుటనాగాంజనేయనివాసు కలసి తమ తాలూకు రంగనాయకుల పేటలోని 11—5—8 9 చోట నెంబరు గలవేడ బిల్డింగ్‌ను 5—10—1983 తేదీ గల విక్రయ ఎగ్రిమెంటుద్వారా నా క్లయింటు అయిన మాకాల రామారావుగారికి విక్రయించిన ప్రతిఫలమునకు విక్రయించుటకు అంగీకరించి ఉన్నారు. ఇటీవల కొందరు స్వార్థపరులు దురాశాధనలకు లోనై సదరాస్తిని ఇతరత్రా అన్యాక్రాంతములు చేయ నుద్యుక్తులు కానున్నట్లు తెలియవచ్చినది. అక్రమ లాభాపేక్షతో చేయు అట్టి అన్యాక్రాంతములు "లా" ప్రకారం చెల్లకపోవుటయే గాక నా క్లయింటును ఎంత మాత్రము బైండు చేయజాలవనియు అన్యాక్రాంతము పొందు వారికి ఎట్టి హక్కులు సిద్ధింపజాలవనియూ అందరికినీ ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డి. ఆర్. ఎస్. పూర్ణచంద్రరావు,
అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషను లిమిటెడ్,
రాజమండ్రి

రి. నెం. 6 5.01 / ఎఫ్.ఎన్.2/84
తేది 10.2.1984

తూర్పు గోదావరి జిల్లాలోని, కార్పొరేషన్ వారి 1983—84 సంవత్సర ఫారెస్టు కూపులలో గుర్తులుగా పేర్చబడిన సుమారు 20,000 ఘ. మీ. రాజమండ్రి, మరియు నూదికొండ జోనులలోని కూపుల మారు జాతి బంగుచెరకు మరియు నూదికొండ జోను కూపులలో తీసి లాట్లుగా పెట్టిన మోడులు సుమారు 42 టన్నులు ది. 29.2.1984 బుధవారము ఉదయము గం. 11.00 ల నుండి, రాజమండ్రి, దానవాయిపేట, కుంచట్లవారి వీధి, డోరనెం. 46—14—8, నందు గల ఫారెస్టు కార్పొరేషన్ డివిజనల మేనేజరు వారి కార్యాలయమున వేలము చేయబడును

ఇతర సమాచారము సదరు కార్పొరేషన్ కార్యాలయమునందుగాని లేక రాజమండ్రి, జగ్గంపేట (తూర్పు గోదావరి) నందలి ఎక్స్‌ప్లాయిటేషన్ మేనేజరు వారి కార్యాలయం నుండి స్వయంగా గాని, పోస్టు ద్వారాగాని, ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

(సం.) డి. హరినాథరావు,
డివిజనల మేనేజరు.
రాజమండ్రి, తేది:10.2.84.

DIPR No. 113/Advt-II/C4/84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ
వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునది ఏమనగా అటవీ రక్షణారి బంగ్లా ముందుగల హైదరాబాద్—కరీంనగర్ రోడ్డుపై హైదరాబాద్ నుండి 45 కి.మీ.పోస్టు దూరములో) వద్ద తేది: 3—3—84 ఉదయం 11 గంటలకు అటవీ మండలాధికారి (కలప నేకరణ) నిజామాబాద్‌గారిచే లేదా వారిచే నియమించబడిన ఏ ఇతర అధికారిచే గాని "సీల్డ్" టెండరులు (50) పు. మీ. మ వేలము చేయబడును.

ఇతర వివరములకు అటవీ మండలాధికారి (కలప నేకరణ) నిజామాబాదు లేదా అటవీ క్షేత్రాధికారి (కలప నేకరణ) ఎల్లారెడ్డిగారినిగాని సంప్రదించవచ్చును.

వేలం నిరతైన మన పరిమాణము వేలము రోజున తెలుపబడును.

పి. భాస్కర్‌రెడ్డి,
అటవీ మండలాధికారి,
కలప నేకరణ మండలము,
నిజామాబాద్.

DIPR No. 836/Advt-1/C2/84

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లి.
ప్రాజెక్టు డివిజను
వరంగల్ (ఉత్తరము)
వేలము ప్రకటన

ఫ్లాష్ టేకును కూపం నుండి తీయబడిన సుమారు 700 ఘ. మీ. టేకు మరియు మారు జాతి కలప కార్పొరేషను కలప డిపో భూపాల్‌పల్లిలో తేది. 27-2-84 మరియు (అనంతర షైడులో) తేది 28-2-84 ఉదయము 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

కలప కార్పొరేషన్ డిపో భూపాల్‌పల్లి మరియు ప్రాజెక్టు ఆఫీసు వరంగల్ (ఉత్తరము) నుండి గాని పొందవచ్చును.

మహరాజ్ ప్రసాద్ మాథూర్
ప్రాజెక్టు ఆఫీసు వరంగల్ ఉత్తరము
అటవీ అభివృద్ధి సంస్థ

DIPR No. 111/Ad.II/C4/84

తణుకు స్టేట్‌బ్యాంక్‌చే గృహ నిర్మాణం

అత్తిలి, ఫిబ్రవరి 21: కోమర్రు గ్రామములో తణుకు స్టేట్ బ్యాంకు ఋణ సహాయంతో చేనేత కార్మికులకు 65 సహకార గృహాలు నిర్మిస్తున్నారు. ఒక్కొక్క గృహానికి 11 వేలు ఖర్చుకాగా 3,750 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తోందని, నిర్మాణం చురుకుగా సాగుతోందని గ్రామ సర్పంచ్ శ్రీ మువిరెడ్డి రామారావు చెప్పారు. (క)

'సింహాద్రి ఎక్స్‌ప్రెస్ అత్తిలిలో ఆపాలి'

అత్తిలి, ఫిబ్రవరి 21: ఈ నెల 16 వ తేదీనుంచి సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను భీమవరం వరకు పొడిగించి, అత్తిలో ఆపవందుకు నిరసనగా స్థానిక బస్సు ప్రయాణికుల సంఘం పిలుపు మేరకు రైలు ప్రయాణికుల సంఘం అధ్యక్షులు, నవత యూత్ వింగ్‌ల ఆధ్వర్యంలో భీమవరం వైపు వెళ్లే సింహాద్రి రైలును 5 నిముషాలు తిరిగి వచ్చేటప్పుడు 12 నిముషాలు ఆపి సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును అత్తిలిలో ఆపాలని నినాదాలుచేశారు నిరసన అనంతరం అధికారులకు అత్తిలిలో ఆపే అవకాశం కల్పించాలని టెలిగ్రాంలు ఇచ్చారు ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. (క)

మార్కెట్ ధరలు

వెండి, బంగారం ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 21:

	రూ	పై
బంగారం 10 గ్రాములు	2035	00
వెండి (కిలో)	3590	00
వెండి 10 గ్రాములు	36	55
22 క్యారట్ల బంగారం	189	25

మద్రాసు మార్కెట్

కిలో	రూ	పై
వేరుశనగ గింజ	520	00
వేరుశనగ మూవె	1480	00
వేరుశనగ పిండి	132	00
కొబ్బరిమూవె (16.6 శా.)	608	00
నువ్వులమూవె	1630	00

బొంబాయి మార్కెట్

బంగారం	1965	00
వెండి	3490	00

కోడిగుడ్ల ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 21

విజయవాడ	100కి	40.00
నెల్లూరు	"	43.50
నెల్లూరుపేట	"	44.00
హైదరాబాద్	"	40.00
మద్రాసు	"	47.00

కాకినాడ పురపాలక సంఘ కార్యాలయము

ఆర్ సి నెం. J1/14241/83
తేది 18—3—1984

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కాకినాడ మునిసిపాలిటీకి చెందిన మార్కెట్లు, కబేళాలు, లోడ్డు మార్జినులలో ఫీజు 1984—85 సంవత్సరమునకు వసూలు చేసుకొను హక్కు వగైరా ది 7—3—84 తేది బుధవారం ఉదయం గం 10—00ల నుండి మునిసిపల్ ఆఫీసులో బహిరంగంగా వేలంచేయబడును.

ఇందుకు కావలసిన సాల్వెన్సీసర్టిఫికేటులు వగయిరాలతో పాటులోపాల్గొనవచ్చునని యు మిగిలిన వివరములకు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకోనవచ్చునని యు ఇందుమూలముగా తెలియజేయడమైనది

(సం) పి సుబ్బారావు,
పురపాలకసంఘ ఆరోగ్య శాఖాధికారి
మరియు కమిషనరు ఇన్‌ఛార్జి,
కాకినాడ.

చంద్రమణి ప్రొడక్షన్స్, మద్రాసు-17 వారు నిర్మించిన 35 ఎం.ఎం. తెలుగు కలర్ చిత్రం
మా ఇంటి రామాయణం

నా క్లయింట్లగు శ్రీ ఏజి గజేందర్ మరియు శ్రీమతి జి యూనీల (నివాసం నెం 4 సి. లోడిఖాన్ వీధి, త్యాగరాయనగర్, మద్రాసు) అను వారలు సీజేడ్ ఏరియాకు అనగా ఆంధ్రప్రదేశ్‌లో సాధారణంగా పిలువబడే అనంతపూరు, బళ్లారి, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలకు పై చిత్రానికి సంబంధించి సోల్ రీజ హెూల్డ్ రైట్సును కలిగి యున్నారు.

కావున పై ఐదు జిల్లాలలోను పై చిత్రమును ఎవరైనా విడుదలచేసినను, ప్రదర్శించినను, ఎక్స్‌ప్లాయిట్ చేసినను, వ్యాపారము చేసినను అట్టి వారు నా క్లయింట్ల హక్కులను భంగము కలిగించినట్లగును గావ వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనడమే కాకుండా నష్టపరిహారం కూడ వసూలు చేయబడును.

(సం ఆర్ ఏ రెంగా.
(ఏ గజేందర్, శ్రీమతి జి యూనీల తరపున న్యాయవాది)
58. లా చేంబర్స్
హైకోర్టు బిల్డింగ్స్, మద్రాసు. 600104

గ్రామాధికార్ల వ్యవస్థ రద్దునకు నిరసనగా కైకలూరు, మండవల్లి తాలూకాల గ్రామాధికార్ల సంఘం కార్యదర్శులు శ్రీయుతులు వి శ్రీరామమూర్తి, వి రాజేశ్వరరావు, జి వాసుదేవరావు, ఎన్. రామమోహనరావుల నాయకత్వంలో ఇటీవల బందరు కలక్టరేట్ ఎదుట గ్రామాధికార్లు రిలే నిరాహారదీక్ష జరిపారు.

పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ బడ్జెట్‌లో మూడున్నర కోట్లురూపాయల మిగులు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 21 పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ బడ్జెట్‌లో రు 3,46,45,410లు మిగులు చూపబడింది

పరిషత్ చైర్మన్ శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో 1984—85 సంవత్సరానికి బడ్జెట్ ఎమర్చించ బడింది.

ఈ బడ్జెట్ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. లక్ష్మీ నారాయణ అల్యాంగారావడం పట్ల పలువురు సభ్యులు ఆక్షేపణ తెలియ జేశారు.

మధ్యాహ్నం భోజన పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయించగా, పంట పాత్రల కొనుగోలు నిమిత్తం సమితికి వెయ్యి రూపాయిల వంతున జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుండి కేటాయించడం పట్ల ఎం.ఎల్ సి. శ్రీ డి. శివరామరాజు ఆక్షేపణ తెలిపారు.

ప్రభుత్వం ఉత్తర్వు అనుసరించి అలా కేటాయించ వలసి వచ్చిందని జిల్లా పరిషత్ అధికార్లు పేర్కొన్నారు.

బడ్జెట్ స్వరూపం.

1984—85 తాంచనా రూపాయిలు	
జమలు.	13,06,04,230
ఖర్చు	14,20,43,050
లోటు	1,14,35,820
83—84 ప్రారంభనిల్వ	4,60,81230
మిగులు.	3,46,45,410

నిమ్నజాతుల సంక్షేమానికి 15శాతం చొప్పున రు 7,87,500లు, స్త్రీ, శిశు సంక్షేమం నిమిత్తం 5 శాతంచొప్పున రు 2,62,500లు, గిరిజన సంక్షేమానికి 3 శాతం చొప్పున 1,57,500, సాధారణ నిధుల నుండి కేటాయించారు. ఉన్నత విద్యకు రు. 5 లక్షలు, ఉన్నత పాటశాల భవనాల నిర్మాణానికి రు 10 లక్షలు, పాటశాల మరుగుదొడ్లు నిర్మాణానికి రు రెండు లక్షల, మూత్ర విసర్జన శాలలకు ఒక లక్ష, పాటశాల భవనాల మరమతులకు మూడు లక్షల రూపాయలు కేటాయించారు.

గ్రామాలలో స్త్రీల మరుగుదొడ్లు నిర్మించడానికి రు 5 లక్షలు, మురుగు కాల్వలపై వంతెనల నిర్మించడానికి రు. 8,25,000లు, జిల్లా పరిషత్ కార్యాలయ భవనాల సముదాయానికి రు 15 లక్షలు కేటాయించ బడింది

జాతీయ చేపపిల్లల ఉత్పత్తి కేంద్ర నిర్మాణానికి రు. 7,50,000 లు కేటాయించ బడింది

రహదారులు నిర్వహణ, మరమతుల నిమిత్తం రు 84,04,200లుతు,పాన్లు వరదల వల్ల నష్టాల మరమతులకు ఒకకోటి అరవై నాలుగు లక్షల, ఇరవై ఎనిమిది వేల రూపాయలు ప్రభుత్వ నిధుల నుండి కేటాయించ బడింది

సుగర్ సెస్ నిధులు రు.29,67,000 కనీసవసర పథకం కు రు. 33, 62, 000 లు కేటాయించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలకు రు. 5 లక్షలు ఇచ్చారు.

మంచినీటి సరఫరా పథకాలకు సాధారణ ప్రాంతానికి రు. 35 లక్షలు, షెడ్యూల ప్రాంతానికి రు. 8 లక్షలు, గిరిజన ప్రాంతానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వ బడింది

బోర్‌వెల్ పథకంక్రింద రు 50లక్షలు, పెట్రల్ ఆస్సెంట్స్ పథకం క్రింద రు 20 లక్షలు, గొట్టాలు ద్వారా మంచి నీటిసరఫరాకు రు 5 లక్షలు,పంపుసెట్లుకు రు. 1,16,000 లు, పాడైపోయి సురక్షిత పథకములను బాగు చేయుటకన రు 5 లక్షలు కేటాయించబడింది

జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం క్రింద రహదారులకు రు. 65 లక్షలు, భవనాలకు రు. 35 లక్షలు, చిన్నతరహా నీటిపారుదలకు రు 5 లక్షలు, ఇరిగేషన్ పనుల అభివృద్ధికి రు. 7 లక్షలు, ఇతరములకు రు 88 లక్షలు కేటాయించబడింది

చిన్ననీటి వనరుల పునరుద్ధరణకు రు 4,40,600 లు కేటాయించారు.

ఈ బడ్జెట్ సమావేశానికి శాసన మండలి సభ్యులు శ్రీయుతులు ఆల్లూరి బాపినీడు, తాడేపల్లి మునయ్య, శాసన సభ్యులు, కె. వి వేకానంద, ఎం. లక్ష్మీనారాయణ, అబ్బయ్యరాజు, కోట భాస్కరరావు, శ్రీ కె. విద్యాధరరావు శ్రీమతి ప్రత్తి మనెమ్మ ప్రభృతులు హాజరైనారు.

సమితుల అధ్యక్షులు శ్రీయుతులు మాగంటి సుభాష్‌చంద్రబోస్, మందలపు సత్యనారాయణ, ఏనుబాబు, ఎం భావరాజు, రామరాజు, చావా రామకృష్ణ, సుబ్బారావు, ఆల్లూరి సర్వారాయుడు, ఆకినీడు రాజు గారు, ఎ. ఎస్ జాన్, వినోదరావు, భోగవిల్లి రాయుడు, వట్టి బంగారయ్య ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

రేపల్లె పురపాలక సంఘ సమావేశం

రేపల్లె, ఫిబ్రవరి 21: రేపల్లె పురపాలక సంఘ సమావేశం గత నెల 31న చైర్మన్ డాక్టరు మైనేని సీతారామయ్య అధ్యక్షతన జరిగింది. గత కొంత కాలముగ ఈ పురపాలక సంఘంలో తాత్కాలికోద్యోగులుగా పని చేస్తున్న గుమాస్తాలు, పెన్షనులు పన్నెండు మందిని పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. లక్షల అంజనేయులు మురికివాడల అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం వారిచ్చిన గ్రాంటులు మాత్రమే అంజనగా నిర్మాణాలకు వేలాయంచాలన్నారు. 8 వ వార్డులో మున్సిపల్ స్థలంపై శ్రీయుతులు వేములపల్లి సుబ్బారావు ప్రభృతుల రసవత్తరంగ చర్చ జరిపారు. మున్సిపల్ మార్కెట్టు పాటదారుల 40 వేల బకాయిని కమిషనరు వసూలు చేయడానికి సకల చర్యలు గైకొనవలెనని తీర్మానించారు. చైర్మన్ కమిషనరు చర్యలను గర్హించారు. పరిపాలన సంబంధ మైన తీర్మానములురామించారు. (క)

సంస్కృత కళాశాల సారస్వత సంఘం

రేపల్లె, ఫిబ్రవరి 21 శ్రీ శంకర సంస్కృత కళాశాల ఆవరణలో గత నెల 31 న మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ యం వి. యస్. కృష్ణజీరావు అధ్యక్షతన సారస్వత సంఘ సమావేశం జరిగింది కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యం వి ఆర్ యస్ శాస్త్రి స్వాగతం తెలిపారు. ముఖ్య అతిథిగా శ్రీ మెలవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు కళాశాల విద్యార్థి వి ఉదయ భాస్కరరావు విజయ విలాసం కావ్యాన్ని గూర్చి వివరించారు

డాక్టరు ఎ వి. రామాచార్యులు ఎయ్యి వక్తను సన్మానించారు. కళాశాల విద్యార్థి వందన సమర్పణ కావించారు. (క)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21· చైనామాజీ విదేశాంగ మంత్రి శ్రీ హువాంగ్‌హువాప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని నేడు కలుసుకున్నారు. ఇద్దరి మధ్య 30 నిముషాల సంభాషణలు జరిగాయి. శ్రీ హువా వెంట ఆయన భార్య కూడా వున్నారు.

సాంఘిక విప్లవ సాధన కృషి

పుత్తూరు, ఫిబ్రవరి 21: సాంఘిక విప్లవం సాధించడానికి, అంటరాని తనం నిర్మూలించడానికి, జాతీయ ఐక్యత పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కృషిచేస్తోందని, యువతీ యువకులు ముందుకు రావాలని సాంఘిక, సంక్షేమ శాఖ ప్రచార సాంస్కృతిక అధికారి, బండారు తెలిపారు.

తిరుపతి, త్యాగరాయ మండపంలో 16న నిర్వహించిన నాయనీ నాయకులు కుమారి శారద, జి ఆనంద్‌లచే విప్లవ సంగీతాలాపని నిర్వహించ బడింది. తదుపరి సాంఘిక విప్లవ చిత్రం "నవ్వతివి" ప్రదర్శించ బడింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు అంబేద్కర్ ఆర్టు అకాడమీ తరపున అఖిల భారత షెడ్యూలు కులాల అధ్యక్షులు, శ్రీ జె. బి. రాజు సారధ్యంలో నిర్వహించ బడింది

మొదట జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇ వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని వివరించారు తిరుపతి సబ్‌రీజియన్ సాంఘిక సంక్షేమ అధికారి, యం శంకర రెడ్డి వందన సమర్పణ చేశారు.

కనిగిరి ఎస్. జి ఓ. కాలనీ దుస్థితి

కనిగిరి, ఫిబ్రవరి 21· ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణ శివార్లలో గల ఎస్. జి. ఓ. కాలనీకి కనీస సౌకర్యాలు కరువైనట్లు కనిగిరి తాలూకా ఎస్. జి. వో సంఘనాయకులు శ్రీ సి హెచ్ ప్రకాశరావు, శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ కె క్రిహరి, శ్రీ ఎస్ కె. భాదర్ బాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు

సుమారు 1200 మంది నివసించే ఈ కాలనీలో కనీస సౌకర్యాలైన రోడ్లు, వీధి దీపాలతోపాటు మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేనందున మహిళలు అనేక అగచాట్లు పడుతున్నారు. ప్రస్తుతము కాలనీలో వేసిన గొట్టపు బావులు నీటి సౌకర్యంతీర్చలేక పోతున్నాయి.

కావున పంచాయతీవారు, జిల్లా అధికారులు ఈ కాలనీ దుస్థితి గమనించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పామూరు పరిస్థితి

కనిగిరి, ఫిబ్రవరి 21· ప్రకాశం జిల్లా కనిగిరి తాలూకా పామూరు పట్టణంలో వర్షాకాలం వస్తుందంటే ప్రజలు అనేక రకాలైన బాధలు పడాల్సి వస్తుంది పట్టణంలో ఏ వీధి చూసినా మురికి నీరు, బురదలో నడవక తప్పదు కొన్ని వీధులలో చెత్త, ఇతర మలిన పదార్థాలు గుట్టలు గుట్టలుగా వున్నాయి

కావున స్థానిక పంచాయతీవారు, జిల్లా అధికారులు ఈ విషయం గమనించి ప్రజా సౌకర్యం కలుగ చేయాలని పామూరు పట్టణ బి జె పి అధ్యక్షుడు శ్రీ పెనల రామారావు ఒక ప్రకటనలో కోరారు. (క)

'గుళికల గుట్టు రట్టు'

అత్తిలి, ఫిబ్రవరి 21 అత్తిలి సమీపంలోని కంచుమర్రు గ్రామంలో శ్రీ గంగిరెడ్డి అనే రైతు ఎలుకల నిర్మూలనకు విష గుళికలను బియ్యంలో కలిపి ఉంచగా, తాడు తెంపుకున్న పిడిగేదె తినడం వల్ల మరణిస్తుందను కున్నారు కాని అది ప్రతక డంతో విష గుళికల గుట్టు రట్టయ్యింది ఈ సంఘటన రైతాంగాన్ని ఆశ్చర్య పరిచింది.

గ్రామోద్యోగ వ్యవస్థ: శ్రీ సాంబశివరావు ఆరోపణ

కలిదిండి, ఫిబ్రవరి 21 కొన్ని తరాలుగా వుంటున్న గ్రామోద్యోగ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వములు కూడ ప్రజోపయోగమైనవిగా గుర్తించి వారిచే గ్రామ స్థాయి నుంచి కావలసిన అన్ని విధాల జవాబుదారీ అయిన పనులు చేయించుకున్నారు. వీరు చాలా సందర్భాలలో ప్రశంసలు కూడా పొంది వున్నారు ఈ "దేశం" ప్రభుత్వం వారుల్లు, రద్దులు చేయడంలో ఘనత వహించింది. అందులో భాగంగా యీ వ్యవస్థ కూడ రద్దు అయింది అని కలిదిండి ఫిర్కా గ్రామోద్యోగ సంఘ కన్వీనరు శ్రీ అడివి సాంబశివరావు పేర్కొన్నారు.

గ్రామోద్యోగులు ఇచ్చిన స్టాంపు పుస్తకాల వల్ల ఉపయోగం లేనందున రైతులు తీసుకోకడానికి నిరాకరించారు. అర్థరాత్రి అయినప్పటికీ ప్రొయని పుస్తకాలకి గ్రామాధికార్ల వద్దనుంచి పుస్తకం ఖరీదు కూడ వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయి. రైతులకి స్టాంప్ పుస్తకాలు ఇవ్వలేదనే వాదన సరి కాదు అని రావు వివరించారు.

42 లోక్‌సభ స్థానాలకు తె.దే. పోటీ: ఉపేంద్ర

కాకినాడ, ఫిబ్రవరి 21· రాష్ట్రంలోని మొత్తం 42 లోక్ సభ స్థానాలకు తెలుగుదేశం పార్టీ, తన అభ్యర్థులను పోటీకి నిల్పగల స్థితిలో వుంది కాని, లోక్‌సభ ఎన్నికలు ప్రకటించబడిన తగు సమయంలో, నిర్ణయం తీసుకోటం అవుతుందని, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర ఇక్కడ తెలియ చేశారు

మునిసిపల్ స్థాయిలో, అభివృద్ధి కార్యక్రమాలు చేబట్టటానికి, నిధులు పన్నాలు పెంచడం అవేది శుభోదర్కంగా అనుకూలంగా వుందని, చిరుమా టెక్కెట్ల ధరల పెంపుదల గురించి ప్రస్తావిస్తూ అడుగు పేర్కొన్నారు. హోటలు రేట్లు గురించి చెబుతూ, కేవలం సామాన్యులు ఎక్కువగా తీసుకొనే 7 రకాల టిఫిన్ బండారాల ధరలను మాత్రమే రాష్ట్రప్రభుత్వం నిర్ధారించిందని చెప్పారు. తమిళనాడు నిర్వహించిన చైతన్య యాత్ర నలవ, పేదైన ప్రజానీకం సేకరించబడని అడుగు అభిప్రాయం వెలిబుచ్చారు.

గ్రామాధికార్లరద్దు: రైతుల పాట్లు

కాకినాడలో గ్రామోదయ శిక్షణ ప్రారంభం

కాకినాడ, ఫిబ్రవరి 21· ఏదైనా పరిశ్రమ స్థాపించి సాంకేతిక, యాజమాన్య నిపుణులను యువకులను అవగాహన చేయవచ్చునని, సేత్రాజ జిల్లా పరిశ్రమల సంస్థ, హైదరాబాద్ ప్రొడక్షన్ కౌన్సిల్ సమిష్టి ఆధ్వర్యంలో నెలకొల్పబడిన గ్రామోదయ శిక్షణ ప్రారంభోత్సవం సందర్భంగా కాకినాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ బ్యోతుల సీతారామమూర్తి అధ్యక్షోపన్యాసం ఇస్తూ అన్నారు స్వయం ఉపాధితో కష్టపడి పని చేయాలని ఆయన సలహా యిచ్చారు.

శ్రీ బోసుకొండ గోపాల కృష్ణ శిక్షణను ప్రారంభించారు. ఇండస్ట్రీస్ సెంటర్ జనరల్ మేనేజరు శ్రీ ప్రసాదరావు తమ స్వాగతోపన్యాసంలో తూర్పు గోదావరి జిల్లాలోని నిరుద్యోగుల నుండి 5,000 దరఖాస్తులు వచ్చినట్లు, దానిలో 8 వ తరగతికి పైన చదివిన 18 నుండి 35 ఏళ్ళ వయసుగల 769 మందిని ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు రు. 25,000 ఆర్థిక సహాయం కూడా ఏర్పాటు చేసినట్లు, దీనిలో వాలుగింట ఒక వంతు సబ్సిడీగా వుంటుందని ఆయన అన్నారు. ప్రొడక్షన్ కౌన్సిల్ ప్రతినిధి శ్రీ ఆర్వ్‌శ్రీ శిక్షణా ప్రాముఖ్యతను వివరించారు. సేత్రాజ సంస్థ ప్రధాన కార్యనిర్వహణాధికారి శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు. (క)

ప్రజలకు అసౌకర్యం

రాజాపాలెం, ఫిబ్రవరి 21 రాజాపాలెం, సత్తెనపల్లి, పెదకూరపాడు తాలూకాలలోని ప్రజలు గ్రామోద్యోగులు లేనందున వారి పనులు చేయించు కొనడానికి చాలా ఇబ్బంది పడు తున్నారు. వీధివలి పెన్షన్ విషయంలోను, వృద్ధాప్య పెన్షను విషయంలోను, ల్యాండ్ వివరాలు తెలియక రిజిష్టర్లు చేయించుకొనుటలో సర్వే నెంబర్లు తెలియకను ప్రజలు బాధ పడుతున్నారు. రెండవ పంట వేసిన దానికి ప్రభుత్వ వివరణ యిచ్చు వారు లేరు. విలేజి అసిస్టెంట్లుగా తెలియని వారు చేయజోయే తెలియని తప్పులు జరుగకుండా చూడవలసిన ఉందని ప్రజలు భావిస్తున్నారు. (క)

45 రోజుల ఉచిత ట్రైల్

సొమ్ము వాపసుచ్చే హామీతో పాటు. జెనీత్ ఆర్ పరిధి రెండు బ్యాండ్ల ట్రాన్సిస్టర్ ఇప్పుడు ఫ్యాక్టరీ ధర రూ 140 (అన్ని పన్నులు) లకే లభిస్తున్నది. ఇంటిపట్టుగాని, ప్రయాణ సమయంలోగాని మీకు మంచి సహవాసి. రెండేండ్ల గ్యారంటీ. రైట్ సెన్స్ అనవసరం. భారతదేశంలో ఏ గ్రామము కైనా లేదా పట్టణానికైనా వంపబడును. నేడే మీ ఆర్డరును ఇంగ్లీషులో గాని హిందీలో గాని వంపండి.

DEEPAK ENTERPRISES(AP)
86, G bind Nagar Ambala Cantt. Ph. 22795

Andhra Pradesh State Electricity Board

రామగుండం థెర్మల్ 'బి' స్టేషన్, రామగుండం

టెండరు నోటీసు నెం. 3/1983—84 కు సవరణ

కోల్ హాండ్లింగ్ ప్లాంటుకు కన్వేయర్ బెల్టింగ్ మరమతుల నిమిత్తం టెండరు డాకుమెంట్లు విక్రయమునకు గడువు తేదీని 24-2-1984 సా. 5 గంటల వరకు పొడిగించబడినది ధరావతుతో పాటు టెండర్లను 25—2—1984 సా 4 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా 4 30 గంటలకు తెరువబడును. టెండరు ప్రకటనలోని యితర షరతులు , నిబంధనలలో మార్పు లేదు.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆర్.టి.పి.పి. సర్కిల్, రామగుండం.

DIPR No 120/Advt/II/C4/84

మునిసిపల్ ఆఫీసు, పాలకొల్లు

ఆర్ ఒ. సి. నెం 353/84—J1 తేది 15—2—1984

వేలం నోటీసు

1984—85 సం రంలో పాలకొల్లు మునిసిపల్ మార్కెట్లు, కబేళాలలో రుసుము వసూలుచేసుకొనే హక్కు మరియు కూలాయి చెరువులోని పన్నుగడ్డికోసుకొనే హక్కు ది. 7—3—1984 వ తేదీ బుధవారం ఉదయం 11 00 గంటలకు పాలకొల్లు మునిసిపల్ కమిషనరుగారిచేగానీ లేక వారి అధికారము పొందిన వారిచేగాని బహిరంగముగా మునిసిపల్ ఆఫీసు ఆవరణలో వేలం వేయబడును. అవసరమైనచో తరువాత దినములలో కూడ సదరు వేలము వేయబడును వేలం షరతులు తదితర వివరములు. ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును సాల్వెన్సీ సర్టిఫికేటు లేనివారుపాటలో పాల్గొనుటకు అనుమతించ బడరు.

వరుస నెం.	పాట వివరము	పాటకాలమందు కట్టవలసిన ధరావత్తు	పాటకాలమందు చూపవలసిన సాల్వెన్సీ మొత్తం
1.	శనివారపు సంత మార్కెట్టులో ఫీజువసూలు చేసుకొనే హక్కు	రూ 5,000	రూ. 1,00,000
2.	రోజువారీ మార్కెట్టులో ఫీజు వసూల చేసుకొనే హక్కు	2,500	50,000
3	పశువుల మార్కెట్టులో ఫీజు వసూల చేసుకొనే హక్కు	1,000	25,000
4.	గొర్రెల, మేకల వధశాలలో ఫీజు వసూల చేసుకొనే హక్కు	500	5,000
5.	పశువుల వధశాలలో ఫీజు వసూల చేసుకొనే హక్కు అందు గల చెత్త, పెంట తీసుకునే హక్కు.	500	5,000
6.	నిర్దేశింపబడిన స్థలములో పందులను చంపుటకు రుసుము వసూల చేసుకొనేహక్కు.	500	5,000
7.	హెడ్‌వాటరు వర్క్సులోని పచ్చగడి కోసుకునే హక్కు.	100	-

[సం.] యస్. సాంబశివరావయుడు,
కమిషనరు

మార్కాపురం మునిసిపాలిటి
టెండరు నోటీసు

అప్పర్ పైజు మెంటు నెం 8/83 84, A4 తేది 17_2_84

ఈ దిగువ తెలుపబడిన పనులకు సీలు వేసిన టెండరులు అర్హతగల కాంట్రాక్టర్ల వద్దనుండి ఆఫీసు పనిచేయు వేళయందు ది 6—3—84 సాయంత్రము 4 గంటలవరకు మున్సిపల్ కమిషనర్‌గారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని స్వీకరించబడును అదేరోజు సాయంత్రము 4 30 గం లకు హాజరైనట్టి టెండరుదారుల ఎదుటగాని లేక వారిచే నియమితులైన వారిచేగాని టెండర్లు తెరువబడును. టెండర ధరావతు సొమ్ము ది 5—3—84 తేదీ సాయంత్రము 4 గంటలలోపల మున్సిపల్ ట్రజరీలో నువకట్టి తగు రసీదు పొందవలెను టెండరు షెడ్యూలు అగిది ది. 29—2—84 తేదీలోపల మున్సిపల్ ట్రెజరీలో

మేలో మద్రాసులో తెలుగు మహాసభలు

మద్రాసు, ఫిబ్రవరి 21 : అంతర్జాతీయ తెలుగు సంస్థ మే మొదటి వారంలో ఇక్కడ నిర్వహించనున్న ద్వితీయ అఖిలభారత తెలుగు మహాసభలో దేశ మంతటి నుంచి దాదాపు 2 వేలమంది ప్రముఖ తెలుగు పండితులు పాల్గొనగలరని భావిస్తున్నారు. ఈ మహాసభ రెండు రోజులపాటు జరుగుతుంది.

అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు సోమవారంనాడు ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చాలా కాలంపాటు కలిసిమెలిసి జీవించిన తెలుగు, తమిళ ప్రజల ఉమ్మడి సాంస్కృతిక వారసత్వాన్ని ఈ సభలు వెలుగులోకి తెగంచనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వెలుపల నివసిస్తున్న తెలుగువారి సాంఘిక, సాంస్కృతిక అవసరాలను, సమస్యలను గురించి కూడా సభలో చర్చ జరగగలదని ఆయన చెప్పారు.

తెలుగు, తమిళ ప్రాంతాలలో సాంస్కృతిక అభివృద్ధికి తెలుగువారు చేసిన కృషిని ప్రతిబింబింపజేసే ప్రదర్శన కూడా మహాసభల సమయంలో ఏర్పాటు కాగలదని ఆయన తెలిపారు.

విదేశాలలో దేవాలయాల నిర్మాణం: రెండు కోట్ల టి.టి.డి. నిధి

తిరుపతి, ఫిబ్రవరి 21 : విదేశాలలో హిందూ దేవాలయాల నిర్మాణం కోసం టి. టి. డి. ఒక చంద్ర నిధిని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. 3 కోట్ల రూపాయల నిధికిగాను కోటి రూపాయలను బ్యాంకులో జమచేస్తారు. విగ్రహాలు శిల్పశాస్త్రాలు మొదలైనవే గాక, టి. టి. డి. వాస్తుశిల్ప కళాకారులను కూడా ఏర్పాటుచేస్తుంది. ప్రభుత్వం అనుమతించిన వెంటనే పథకం అమలులోకి వస్తుంది. శ్రీవారి మెట్టు నుంచి తిరుమలకు ఉద్యాన బాట నిర్మాణ పథకాన్ని త్వరలు చేయాలని టి. టి. డి. ట్రస్టు బోర్డు నిర్ణయించింది. టి. టి. డి. స్వర్ణోత్సవాలను మార్చి రెండవ వారానికి పొందూడా చేశారు. 35—74 కోట్ల ఆదాయంతో, 30—18 కోట్ల వ్యయంతో 1984—95 సంవత్సరానికి టి. టి. డి. బడ్జెట్‌ను సిద్ధం చేసింది.

పరిశ్రమ ప్రతిఘటనకు విజ్ఞప్తి

తిరుపతి, ఫిబ్రవరి 21 : రాయలసీమ ఉద్యమాన్ని చిత్తూరు జిల్లాకు కూడా వ్యాప్తి చేయడాన్ని ప్రతిఘటించాలని జిల్లా తెలుగుదేశం శాసన సభ్యులు నిర్ణయించుకున్నారు.

తెలుగుదేశంరాయలసీమను అలక్ష్యం చేసిన దుష్ప్రచారం రాజకీయ దురుద్దేశంతో

పండితముందు, తర్వాత

పిల్లిగుతగుమూగగుడు లకు నాన్నయుమైనగు ఆత్మ జీవితంలో అరోగ్యమునకు యశ్శునమునకు ఉత్తమ జాతిత్వంచేయుదురు.

భారతి ప్రముఖ సెక్స్ స్పెషలిస్టు Dr. RAI (BOVT REGD)

ఆదివారం సెలవు లేదు.

రాయ్ మెడికల్ హాల్ ESTD (1950)

విజయవాడ ఫోన్: 74658

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

రామగుండం డివిజన్, గోదావరి ఖని

శ్రీ గల్లా కనకయ్య, ఫ్రూమర్, నెం. 7A, ఇన్‌క్లైయిన్. | తేది: 15-10-1983 నుండి పనికి హాజరు కావడము లేదు.

చార్జిషీటు

ఈ క్రింద పేర్కొనబడిన అభియోగము మీపై మోపబడింది. మీ పేరుకు ఎదురుగా పేర్కొనబడిన తేదీ నుండి, మీరు మరుసటి అయిన నెలవు గాని, పై అధికారుల నుం. పూర్వానుమతి లేకుండానే వరుసగా పది రోజులకు మించి పనికి హాజరు అగుటలేదు. ఇది కంపెనీ నియమ నిబంధనావళి 16 (16) ప్రకారము నేరముగా పరిగణించబడును, ఈ నేరమునకు మిమ్ములను పని నుండి ఎందుకు బర్తరఫ్ చేయకూడదో ఈ ప్రకటన చేసిన మూడు దినముల లోపల లిఖితపూర్వక సంజాయిషీ ఇవ్వవలసినదిగా కోరడమైనది.

తి. 28-2-1984 ఉదయం 9 గంటలకు గోదావరి ఖని, నెం. A, ఇన్‌క్లైయిన్ ఆఫీసు వద్ద, పర్సనల్ ఆఫీసరు గారిచే పై విషయములో జరుగు విచారణకు మీరు మీ సాక్ష్యధారాలతో హాజరై, ఎందులకు నిన్ను పని నుండి బర్తరఫ్ చేయకూడదో తెలుపుకోగలరు.

సకాలములో మీరు లిఖితపూర్వకమైన సంజాయిషీ ఇవ్వకున్నను, సకాలములో విచారణకు హాజరు కాకున్నను మా దగ్గరి వున్న సాక్ష్యధారాలతో విచారణ జరిపి మీపై తగిన తర్వత తీసుకోబడును.

ఈ అభియోగమునకు దాఖలీటు మీ ఇంటి చిరునామాకు రిజిష్టరు పోస్టు ద్వారా పంపినను, మీ యింటి చిరునామా గల ప్రదేశములో లేకుండుటవలన తపాలా కార్యాలయములోనుండు బట్వాడా చేయలేక వాపసు చేసినందువలన ఈ ప్రకటన చేయడమైనది.

[సం] సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్,
గోదావరి ఖని. నెం. 7A, ఇన్‌క్లైయిన్.

SCO/GDK/ADVT/55/83-84

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor. S. Radhakrishna, Phones P. B. X. : 61247, 61248 & 75667.

రక్షణమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఫిబ్రవరి 18వ నైరుతి రంగంలోని యుద్ధవిమాన స్క్వాడ్రన్ని సందర్శించారు. అక్కడ మిగ్—23 యుద్ధ విమానం రెక్కలలో అమర్చబడే మారణాయుధాల గురించి ఎంటర్ ఫైస్ మార్షల్ సి.వి. గోలే రక్షణమంత్రికి వివరించినప్పటి ఫొటో.

క్రీడారంగం

ఆస్ట్రేలియా-భారత్ మహిళల క్రికెట్ పోటీ డ్రా

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : ఆస్ట్రేలియా— భారత మహిళల జట్ల మధ్య ఇక్కడ జరిగిన రెండు రోజుల క్రికెట్ పోటీ డ్రాగా ముగిసింది.

ఆస్ట్రేలియా 4 వికెట్లకు 205 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 108 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.

ప్రెసిడెంట్ XI జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 151 పరుగులు చేసింది. రజని వేణుగోపాల్ 50, మణిమాల 25 పరుగులు చేశారు. రెండవ ఇన్నింగ్స్‌లో 7 వికెట్లకు 86పరుగులు చేశారు. రేఖా ల్నేకర్ 34 పరుగులు చేశారు.

నున్న రళాశాలకు ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్

నున్న ఫిబ్రవరి 21 : ఇటీవల ముగిసిన కృష్ణా జిల్లా అంతర్ కళాశాలల పోటీలో నున్న కళాశాల ఆల్ రవుండ్ ఛాంపియన్‌షిప్ దక్కించుకుంది. ఈ కళాశాల ఈ ఘనతను సాధించడం వరుసగా ఇది రెండవ పర్యాయం. పోటీలు కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగాయి.

వాలీబాల్ పోటీలో నున్న కళాశాల విన్నర్స్‌గా, అవనిగడ్డ కళాశాల రన్నర్స్‌గా వచ్చాయి. కబాడీలో నున్న కళాశాల ప్రథమస్థానం, పైలవరం కళాశాల ద్వితీయస్థానం సంపాదించాయి.

సాఫ్ట్‌బాల్ పోటీలో అవనిగడ్డ కళాశాలకు ప్రథమస్థానం, నున్న కళాశాలకు ద్వితీయస్థానం, ఖో—ఖో పోటీలో కైకలూరు కళాశాలకు ప్రథమ స్థానం, కామునోలు కళాశాలకు ద్వితీయ స్థానం లభించాయి.

బాల్ బాడ్మింటన్ పోటీలో తిరువూరు కళాశాల విన్నర్స్‌గా, అవనిగడ్డ కళాశాల రన్నర్సుగా వచ్చాయి. ఫుట్‌బాల్ పోటీలో నున్న కళాశాల టైటిల్ సాధించింది.

ఫుట్‌బాల్ పోటీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 : అత్తిలి సూరిబాబు స్మారక ఫుట్‌బాల్ క్లబ్‌వారు రాష్ట్ర స్థాయి పోటీలను ఏప్రిల్ 6 నుండి 15 వరకు నిర్వహిస్తారు.

వివరాలకు : ఎస్. అప్పారావు, కార్యదర్శి, 21—21—5, సున్నపువీధి, విశాఖపట్నం—1 అనే చిరునామాకు వ్రాయవచ్చు. స్థానికులకు 30 రూపాయలు, ఇతరులకు 50 రూపాయలు ఎంట్రీ ఫీజు ఉంటుంది. ఎంట్రీలను మార్చి 23 లోగా పంపాలి.

టెన్నిస్ పోటీలు

విజయనగరం, ఫిబ్రవరి 21: 30వ సిటీ క్లబ్ వార్షిక టెన్నిస్ పోటీలు ఫిబ్రవరి 29 నుండి మార్చి 4 వరకు ఇక్కడ జరగనున్నాయి. పురుషుల సింగిల్స్, పురుషుల డబుల్స్, జూనియర్ సింగిల్స్, సబ్ జూనియర్స్, సింగిల్స్ పోటీలు జరుగుతాయని క్లబ్ గౌరవ కార్యదర్శి శ్రీ బి. నారాయణరావుదొర చెప్పారు.

గుంటూరులో టెన్నిస్ పోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 21 : గుంటూరు ఆఫీసర్స్ క్లబ్‌లో 23వ జాతీయ స్థాయి సిటీ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ టెన్నిస్ పోటీలను డిప్యూటీ కమిషనరుఆఫ్ కమర్షియల్ టాక్స్ శ్రీ కె. నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభ సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ స్వరన్‌జిత్‌సేన్ అధ్యక్షత వహించారు.

నిర్వాహక కార్యదర్శి శ్రీ ఆర్. కె. వి. రమణశాస్త్రి స్వాగతం పలుకుతూ వారం రోజులపాటు జరిగే ఈ పోటీలో దేశంలోని అగ్ర క్రీడాకారులు ఎందరో పాల్గొంటున్నారని తెలియజేశారు.

పురుషుల సింగిల్స్‌లో 64 మంది, పురుషుల డబుల్స్‌లో 24 జట్లు, వెట్రన్స్‌సింగ్ సింగిల్స్‌లో 12 మంది, వెట్రన్స్ డబుల్స్‌లో 8 జట్లు, జూనియర్ సింగిల్స్‌లో 20 మంది, సబ్ జూనియర్ సింగిల్స్‌లో 20 మంది పాల్గొనగలరు. సింగిల్స్‌లో 8 మంది పాల్గొంటున్నారని చెప్పారు.

సహాయ కార్యదర్శి శ్రీ ఎం. సీతారామారావు వందన సమర్పణ చేశారు.

నేటి ముఖ్య ఫలితాలు

పురుషుల సింగిల్స్—జాన్‌జెనర్జీ (కలకత్తా) 10—4 స్కోరుతో సి. శ్రీనివాస్ (గుంటూరు)పై గెలుపొందగా, ఐ. బుజ్జి (విశాఖ) 10—2 స్కోరుతో పి. విజయశంకర్ (గుంటూరు)పై గెలుపొందారు.

కె. వీరభద్రరావు (ఏలూరు) 10—7,స్కోరులో వి.కె.ఆనంద్ (గుంటూరు)ను వోడించగా, ఆర్. భాస్కర్ (గుంటూరు) 10—2 స్కోరుతో షమ్మీ ఎడ్రిస్ (ఎమ్మిగనూరు)ను వోడించారు.

పి. ఎల్. మిశ్రా (హైదరాబాద్) 10—3 స్కోరుతో ఎ. వి. సూర్యారావు (ఏలూరు)పై గెలుపొందారు. ఎ. కృష్ణ (హైదరాబాద్) 10—1 స్కోరుతో సి.హెచ్.రామమోహనరావు (విజయవాడ)పై గెలుపొందారు.

వెట్రన్ సింగిల్స్‌లో నిరిటి విజేత కె. వి. గోపాల్ పు (గుంటూరు) 9—1 స్కోరుతో ఎ. పున్నయ్య (గుంటూరు)పై గెలుపొందగా జె. వి.ఆంజనేయులు(ఏలూరు) 9—6 స్కోరుతో పి. రాజమ నోహరన్ (గుంటూరు)పై గెలుపొందారు. (క)

జి. సంజీవరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20: హైదరాబాద్ అస్సెస్టాస్ సిమెంట్స్ కార్మికుల సంఘం అధ్యక్షుడుగా రాష్ట్రీయ ఇ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి తిరిగి ఎన్నికయారు. ఈ పదవికి శ్రీ సంజీవరెడ్డితో, జనతా పక్షంవారు శ్రీ ఎ. నరేంద్రబాబు పోటీ పడినారు. ఈ ఎన్నికలో కార్మికులు ఆసక్తితో గమనించారు. చివరికి శ్రీ రెడ్డి 180 ఓట్ల ఆధిక్యతతో అస్సెస్టాస్ కార్మికసంఘం అధ్యక్షుడుగా రెండవసారి ఎన్నికయారు. ఆయన వరుసగా మూడుసార్లు జి. ఎం. ఎస్. నాయకుడిగా ఈ ఎన్నికలలో గెలిచారు.

ఈ విషయం తర్వాత కార్మికులు శ్రీ జి. జీవరెడ్డిని సనత్‌నగర్ ప్రాంతంలో బ్రహ్మాండంగా ఊరేగించారు. ఆ తర్వాత ఆ పూరోంపు మద్దేలించి, శ్రీ రెడ్డి మాట్లాడుతూ, కార్మికులందరూ మతవైషమ్యాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్న శక్తులను వమిలిపెట్టి, ఆ విధంగా వ్యవహరించాలని కోరారు, ఐ ఎన్. టి. యు. సి. వలన కార్మికుల సంక్షేమానికి పాటుపడుతుందని హామీ ఇచ్చారు.

"గురుద్వారాలను రక్షించుకోడానికి తరలిరండి": సిఖ్కులకు లోంగోవాల్ పిలుపు

అమృతసర్, ఫిబ్రవరి 21 : సిఖ్కు గురుద్వారాలను రక్షించుకోవడం కోసం నగరాలకు తరలి రావలసిందిగా గ్రామీణ ప్రాంతాలలోని సిఖ్కులకు, ఆత్మార్పణ దళాలకు ఆకాలీదల్ అధ్యక్షుడు సంత్ హరచంద్‌సింగ్ లోంగోవాల్ పిలుపునిచ్చారు.

హర్యానాలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా, తమను, తమ మతాన్ని రక్షించుకొనే బాధ్యత సిఖ్కులపై తప్పనిసరిగా పడిందని, సంత్ లోంగోవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

భజన్‌లాల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని ఆయన కోరారు.

పంజాబీల హృదయాలకు దెబ్బతగిలే విధంగా హర్యానా ముఖ్యమంత్రి ప్రకటనలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఇది ఇలా ఉండగా స్వర్ణ దేవాలయములో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. 24 గంటలపాటు కాపలా ఉండేందుకు సాయుధ వలంటీర్లను ఏర్పాటు చేశారు.

సత్యాగ్రహం వాయిదా

పాటియాలా, ఫిబ్రవరి 21 : పోలీసుల అత్యాచారాల పట్ల నిరసనగా తాము జరుపదలచిన సత్యాగ్రహాన్ని మార్చి 2కి వాయిదా వేసినట్లు, పంజాబ్ హిందూ సురక్షా సమితి, పంజాబ్ హిందూ సంఘటన ప్రకటించాయి. ఈ సత్యాగ్రహం అసలు నేడు ప్రారంభం కావలసి ఉంది.

ఇదిలా ఉండగా, పానిపట్ సంఘటనలపై మేజిస్ట్రేట్ దర్యాప్తునకు హర్యానా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనలో 8 మంది చనిపోయారు. వీరంతా అల్లర్లలో చనిపోయినవారని, పోలీసు కాల్పులలో మాత్రం కాదని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ గత రాత్రి తెలిపారు.

కేంద్రం సిఫారసు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : పంజాబ్, హర్యానా సంఘటనలను కేంద్రప్రభుత్వం చాలా విశితంగా గమనిస్తోంది. శాంతి భద్రతలను పరిరక్షించడానికి, ఉద్రిక్తతను సడలించడానికి కేంద్రం తన కృషిని తీవ్రతరం చేసింది.

హర్యానాలో అల్లర్లకు దిగేవారిని "కనిపిస్తే కాల్చివేయవలసిందిగా" రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేయడానికి హోం మంత్రి శ్రీ పీటీ ఆదేశాలేకారణమనిఅంటున్నారు.

సాహిత్య గోష్ఠి

చింతలపూడి, ఫిబ్రవరి 21: చింతలపూడి వికాస సాహితి వారి సాహిత్య గోష్ఠి ఈ నెలలో జరిగింది. తాలూకాలోని అనేక మంది ప్రముఖ రచయితలు, కవులు పాల్గొన్నారు. సాహిత్యంపై ప్రసంగించారు వికాస సాహితి తరపున ఒక కవితా సంకలనాన్ని వెలువరించాలని ఈ సమావేశం నిర్ణయించింది. కవితలు పంపగోరువారు తమ స్వంతచిరునామా కవరుతో మజరా కవి, వికాస సాహితి, చింతలపూడి అడ్రసుకు పంపవలసిందిగా కోరుతున్నారు. (క)

ఇం.కాం., తె.దే.లపై చెన్నారెడ్డి విమర్శ

కడప, ఫిబ్రవరి 20: రాష్ట్రం రాష్ట్రంలో అలుముకున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ప్రజాభిప్రాయాన్ని అవగాహన చేసుకునేందుకే తాను రాష్ట్రంలో పర్యటిస్తున్నానని డా. మర్రిచెన్నారెడ్డి అన్నారు.

జాతీయ అంతర్జాతీయ నాయకులాలు వస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి యిస్తున్న ప్రకటనలు వివక్షతా రహితంగా వుంటున్నవని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం యిక్కడ రాజకీయ కార్యకర్తల సదస్సులో పాల్గొంటూ, కేంద్రంలో సమర్థ ప్రభుత్వ పరిపాలన వున్నప్పుడు సమర్థ ప్రభుత్వంలేని రాష్ట్రాలకు కూడా కడుపు నిండా అన్నం పెట్టాయి చిందని అయితే ప్రస్తుతము అధికారములో వుంటున్న కాంగ్రెస్(ఐ) అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో గతంలో వున్న ప్రభుత్వ కేంద్రాలను మార్చడమే ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం ప్రదానంగా చేపట్టిందని ఆయన సమర్థించారు.

కొందలాల వ్యవసాయ సమస్యలు యిదివరకు వ్యయతో కూడుకొన్నవని, దీనికి ప్రవేశ పెట్టడము తొందిరపాటు చర్యఅని ఆయన అన్నారు. ప్రజలు రాజకీయంగా ఎంతో ఎదిగారని, ప్రజాస్థాయికి రాజకీయ నాయకులు ఎదగవలసిన అవసరము ఎంతైనా వుందని. ప్రజల భావాలను అనుగుణంగా నాయకులు మసలుకోవలసిన అవసరం ఏర్పడిందని యిందుకు భిన్నంగా ప్రవర్తిస్తే పోరాటం మొదలవనీ వుంటుందని చరిత్ర ఎన్నోసార్లు రుజువు చేసిందని ఆయన గుర్తు చేశారు.

అలంబాన్ పల్లిలో పోలీసులు కాల్పులు జరిపిన ప్రాంతాన్ని తాను సందర్శించడాన్ని మృతులిద్దరు సంతాపం అతని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెల్పుతూ ముఖ్యమంత్రి ఈ సంఘటన సందర్భంగా పోలీసు అధికారులను వెంటనే బదిలీ చేయడంపట న్యాయవిచారణకు ఉత్తర్వు చేయడంలేదు డా. చెన్నారెడ్డి హర్షం వెలిబుచ్చారు.

కడపజిల్లా వినాకార మార్కెటింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు శ్రీ టి. తిమ్మేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. మాజీమంత్రి శ్రీ టి. పురుషోత్తం మాజీ శాసనసభ్యుడు శ్రీ అహ్మద్ హుస్సేన్ న్యాయవాది శ్రీ జి. హనుమంతరెడ్డి విద్యార్థి నాయకుడు శ్రీ శంకరరెడ్డి కూడా ప్రసంగించారు. (కం)

తమిళనాడులో కాంగ్రెస్ (ఐ) పటిష్ఠతకు కృషి : శివాజీ గణేశన్

మద్రాసు, ఫిబ్రవరి 21 : తమిళనాడులోకాంగ్రెసు (ఐ) పార్టీని పునః సంవిధానం చేయడానికి పూర్తిగా రాజకీయాల్లో తన దృష్టిని కేంద్రీకరించాలని తాను నిర్ణయించుకున్నట్లు ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ శివాజీగణేశన్ చెప్పారు. తమిళనాడులో కాంగ్రెసు (ఐ) తన కాళ్లపీద తాను నిలబడాలని, ప్రాంతీయ పార్టీలతో ఎలాంటి పొత్తు కుదుర్చుకోరాదన్నది తన స్వంత అభిప్రాయమని ఆయన అన్నారు.

రాజకీయాల ద్వారా తాను ఇప్పుడు తన ప్రతిభను చూపించగలనని ఆయన అన్నారు.

తాను ఏడాదికి అయిదు సినిమాల్లోనే నటిస్తానని, కాంగ్రెసును తమిళనాడులో మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయగలనని ఆయన అన్నారు.

తమిళనాడులో కాంగ్రెస్ (ఐ) తన స్వంతకాళ్లపై నిలబడాలని, ఏ పార్టీతోను పొత్తు పెట్టుకోరాదన్న తన వ్యక్తిగత అభిప్రాయమని, శ్రీమతి ఇందిరాగాంధి అడిగితే తప్పక తన అభిప్రాయం చెప్పగలనని, అయితే అధిష్టానవర్గం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని శ్రీ శివాజీ గణేశన్ అన్నారు.

తిరువండూర్, పెరియకిలం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్(ఐ) డిపాజిట్లు కోల్పోయిన విషయం ఆయన ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతాల్లో పార్టీ పటిష్టంగాలేదనిఅన్నారు.

అక్కడ మేము అవకాశాన్ని పోగొట్టుకున్నాం. బక్కత లేకపోవడం తమిళనాడు పార్టీలోఉన్న సమస్య అని ఆయన అన్నారు.

—:o:—

వడ్లమూడి వద్ద బస్సుప్రమాదంలో యువకుని మృతి

నూజివీడు, ఫిబ్రవరి 21: జూపూడి నుండి తెనాలి వస్తున్న ఆర్. టి.సి.బస్సు (సంగం డైరీ) వడ్లమూడి వద్ద ఎదురుగా సైకిల్ మీద వస్తున్న పి. తిర్నశర్మ (18) ను ఢీకొనుటచేత అతడు మృతి చెందాడు.

ఈ కేసును చేబ్రోలు సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ వి. కోటేశ్వరరావు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల కథనం ప్రకారం ఆర్.టి.సి. బస్సు తెనాలి వైపు వస్తుండగా ఎదురుగా నారాకోడూరు వెడుతున్న లారీ వెనుక భాగాన్నే ఉన్న సైకిళ్ళను బస్సుకి ఢీకొనడం చేత బస్సు యొక్క అద్దములు పగిలి ముఖభాగమంతా రక్తసిక్తమై ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చడానికి తీసుకు వెడుతుండగా దారిలో మరణించాడు. శవాన్ని వైద్య పరీక్షకు పంపారు. (క)

సాంఘిక సంక్షేమ శాఖ, కాకినాడ

స్వల్పకాలిక టెండరు నోటీసు

ఎస్ 4/155×84 తేది. 18-2-84

ఈ దిగువ తెలియజేసిన వస్తువులు సరఫరా చేయుటకు నిర్ణీత ఫారములలో సీలుచేయబడిన టెండర్లు, కవరుపై వివరములు వ్రాసి తి 4—3—84 వ సాయంకాలం ఆరు గంటల లోపున కోరబడుచున్నవి. టెండరు తి 5—3—84 ఉదయం గం 10.30 లకు కాకినాడ కలక్టరువారి చాంబర్సు లో కలక్టరు వారిచే తెరువబడును.

1. అల్యూమినియం మరియు ఇత్తడి వంట సామాగ్రి
2. దుప్పట్లు
3. కాలిక్యులేటర్లు (ఇంజినీరింగ్
4. 1 మరియు 2 వ తరగతి బాలబాలికల దుస్తులు
5. 1 మరియు 2 వ తరగతి విద్యార్థులకు స్కూలు బేగులు
6. స్టెయిన్‌లెస్ స్టీలు సామానులు.
7. బి. సి. బకెట్లు.
8. క్రీడ సామాగ్రి.
9. పెట్రోమాక్స్ లైట్లు (బ్రైటెక్సు కంపెనీ)
10. గోడ గడియారములు.
11. కాటాలు (తూనిక రాళ్లతో సహా)

పై బిడ్డములకు టెండరు ఫారములు విడివిడిగా కాకినాడ సాంఘిక సంక్షేమశాఖ వారి కార్యాలయములో జారీ చేయబడును.

అన్నిగల టెండరు దాఖలు ప్రతి బిడ్డమునకు రూ. 2 ల వంతున (వాపసు యివ్వబడదు) చలాన ద్వారా. "088 సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్‌ఫేర్. 15 రిసీట్సు అప్ స్క్రీప్సు ఫర్ వెల్‌ఫేర్ అప్ యస్సీస్, యస్టీస్ అండ్ వోబీసీస్ 01 రిసీట్సు అప్ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్."

మరియు రెండు పైసలు. 040 సేల్స్ ఎ. పి. జి. ఎస్. టి. అక్ట్ పద్దులకు చెల్లించి తీసుకొన్న చలానాలు కాకినాడ సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకుల వారికి యిచ్చి టెండరు ఫారములు పొందవచ్చును.

ప్రతి టెండరుదారుడు మొత్తం ఖరీదులో రెండువేల శాతము ఇ. యం. డి.ని అసిస్టెంట్ అకౌంటెంట్సు ఆఫీసరు, ఆఫీసు ఆఫ్ ది డిప్యూటీ డైరక్టరు, సోషల్‌వెల్‌ఫేర్ ఆఫీసు కాకినాడ వారిపేర డివాండు డ్రాఫ్టు రూపంలో కాకినాడలో చెల్లించబడే ఏ షెడ్యూల్డ్ బ్యాంకు నందైన తీసుకొని టెండరు ఫారములో పేరే కవరులో జతపరచి పంపవలెను.

(సం.) జి. తిమ్మప్ప,
కలక్టరు మరియు ఛైర్మన్ తరపున,
సర్వేజి కమిటీఆఫ్ సోషల్ వెల్‌ఫేర్, కాకినాడ.

నూజివీడుపురపాలకసంఘం

ప్రకటన

ఆర్. ఒ. సి. నెం. 3957/83/A2 తేది 17—2—1984

ఇందు మూలముగా నూజివీడు మునిసిపల్ ఏరియాలోని యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టపు సెక్షను 83 ప్రకారము నూజివీడు పురపాలక సంఘం వారు తి. 5-12-83 తేది గల వారి యొక్క తీర్మానము నెం. 48 లో 1965 వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము సెక్షన్లు 81 మరియు 85 ల మేరకు నూజివీడు మునిసిపల్ ఏరియాలో ఆస్తి పన్నులు అనగా భవనములపై పన్ను, ఖాళీ స్థలములపై పన్ను మరియు వ్యవసాయ భూములపై పన్ను విధించుటకు ప్రతిపాదించియున్నారు.

సెక్షను 81 (2) ప్రావిజో ప్రకారము కౌన్సిల్ వారి యొక్క ప్రతిపాదన 9—12—83 వ తేదీన స్థానికముగాను మరియు ఈనాడు దినపత్రికలో 9.12.83 తేదీన ప్రకటించి సదరు పన్నుల విధింపుకు ప్రకటించిన తేది నుండి నెల రోజుల లోపల ఎట్టి అభ్యంతరములున్నను కౌన్సిల్ వారి పరిశీలనకు సంపుకొనవలసినదిగా కోరియున్నారు.

ఎట్టి అభ్యంతరములు రానందున నూజివీడు మునిసిపల్ కౌన్సిల్‌వారు 16—2—84 తేది గల నెంబరు 81 గల తీర్మానములో ఆస్తి పన్నులను 1.4.84 నుండి రుందుకు అనుబంధించిన షెడ్యూలులో పొదుపరించిన రేట్లు ప్రకారము విధించుటకు తీర్మానించి వున్నారు.

షెడ్యూలు

తి. 1—4—84 నుండి నూజివీడు మునిసిపల్ ఏరియాలో భవనములు వానిచే ఆక్రమింపబడి లేదా అనుసరించబడి వున్న ఖాళీ స్థలములలో కలిసి భవనముల పై విధించబడుటకర్హ సంవత్సర ఆస్తి పన్ను (భవనముల మీద పన్ను)

పన్ను వివరము	నివాస గృహముల పై విధించు అర్ధ సంవత్సరపు పన్ను, యొక్క రేటు (అద్దె విలువపై)	నివాసేతర గృహముల పై విధించు అర్ధసంవత్సరపు పన్నుయొక్క రేటు (అద్దెవిలువపై)
1. సాధారణ పనులకు పన్ను	4%	5%
2. నీటి సరఫరా మరియు మురికి నీరు పన్ను(నీటి సరఫరాకు మురికినీరుకు 3 : 1నిష్పత్తిలో విభజించబడును.)	3%	4%
3. విద్యుద్దీపముల నిర్వహణ పన్ను	3%	3%
4. పారిశుధ్యపు పన్ను	1%	2%
	11%	14%

(గంథాలయపు సెస్సు ఆస్తి పన్ను పై పూర్తి రూపాయకు 0.08 పైసల చొప్పున నివాస గృహముల పన్ను పై మరియు నివాసేతర గృహములకు పన్ను పై విధించబడును.

నోటు:— పెంపరి అద్దె విలువ 5 (అయిదు) మరియు లోపు వున్న భవనములకు పన్ను మినహాయింపు యివ్వబడినది.

2. ఆస్తి పన్ను (ఖాళీ స్థలములపై పన్ను)

	కాపిటల్ విలువపై 100 రూ. విలువపై
1. సాధారణ పనులకు పన్ను	0—30 పై
2. నీటిసరఫరా మరియు మురికి నీరు పారుదలకు 3 : 1 నిష్పత్తిప్రకారము	0—30 పై
3. విద్యుద్దీపముల పన్ను.	0—10 పై
4. పారిశుధ్యపు పన్ను	0—10 పై

(గంథాలయ సెస్సు పూర్తి రూపాయి ఆస్తి పన్ను పై 0—08 పైసలు విధించబడును.

3. ఆస్తి పన్ను (వ్యవసాయ భూముల పై పన్ను)

ప్రభుత్వమునకు చెల్లించు భూమి శిస్తులో 1/3 వంతు అనగా రూపాయికి 20 పైసలు చొప్పున దానిపై ప్రతి రెండు రూపాయలకు 0—08 పైసల గ్రంథాలయ సెస్సు.

[సం.] పి. రామమోహనరావు,
ప్రత్యేక అధికారి,

నిజాంపట్నం బూముల సమస్య పరిశీలనకు మండలి సభా సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21: గుంటూరు జిల్లా నిజాం పట్నంలో మాజీ సైనికులు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూమి ఎవరి కబ్జాలో వున్నదనే విషయాన్ని విచారించి నిర్ధారించడానికి ఒక సభా సంఘాన్ని నియమించాలని సూచిస్తూ శాసన మండలి సంగళవారం ఒక తీర్మానం ఆమోదించింది. సభా సంఘం అవసరం లేదనే రెవిన్యూ మంత్రి శ్రీ పి. మహేంద్ర నాథ్ అభిప్రాయాన్ని త్రోసి పుచ్చి ఈ తీర్మానం చేయబడింది.

ఈ విషయమై ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు అక్. వెంకట్రామయ్య, ఎం. జె. మాణిక్యరావు, ఎం.బాల కృష్ణమ్మ, డి. రవరావురాజు, డి. రామిరెడ్డి ఎ. శ్యామసుందరరావు ఆడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ జవాబిస్తూ 1950 లో నిజాం పట్నంలో 822 ఎకరాలు రాజకీయ బాధితులకు, 750 ఎకరాలు మాజీ సైనికులకు, 715 ఎకరాలు భూమి లేని పేదలకు మొత్తం 2287 ఎకరాలు ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. అయితే భూమి అంత నిస్తీర్ణం లేదని అనుమానం వచ్చి 1957 లో మరో సారి సర్వే చేయగా ఒక్కొక్కవర్గం వారికి 500 ఎకరాల చొప్పున లభించగలదని తేలింది.

అయితే తమ భూమిలో నుంచి 230 ఎకరాలు పరాధీనమై వుందని మాజీ సైనికులు ఫిర్యాదు చేశారని ఆయనచెప్పారు. ఈ 230 ఎకరాల భూమి, భూమిలేని పేదల ఆధీనంలో వుందని, వీరిని తొలగించడం సరికాదనే జిల్లా కలెక్టరు అభిప్రాయాన్ని ప్రభుత్వం అంగీకరించిందని ఆయన అన్నారు.

కాగా, ఈ భూమి పేదల ఆధీనంలోగాక భూస్వాముల ఆధీనంలో వుందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య, శ్రీ ఎం.జి. మాణిక్యరావు (ఎస్), శ్రీ ముప్పనేని శేషగిరిరావు (ఇండి) అన్నారు.

ఈ విషయాన్ని సమీక్షించడానికి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య కమిషనర్‌ను ఆదేశించాలని, అయిన నిచేయడి తరువాతనే అయిందని మంత్రితెలిపారు. దీనితో సభ్యులు తృప్తి పడలేదు. ఈ విషయం చర్చించడానికి సభా సంఘాన్ని నియమించాలని కోరారు. సభాసంఘం అవసరం లేదనే మంత్రి వాదాన్ని సభ్యులు త్రోసి పుచ్చారు. చివరకు సభాసంఘాన్ని నియమించాలని సూచిస్తూ శ్రీ వి.రామారావు (బి.జె.పి.) ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

నెల్లూరు చెరువు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెల్లూరు, ఫిబ్రవరి 21 : నెల్లూరు చెరువు క్రింద ఇటీవల కురిసిన వర్షాల ఫలితంగా కాలువ పొరుతున్నందున వరి కుప్పలు 2 అ. నీటిలో మునిగిపోయాయి. నెల్లూరు చెరువు పల్లపు కాలువ, మట్టి కాలువ పొరడంతో కొండయ్యపాలెం పొలాలు జలమయమయ్యాయి. ఈ ప్రాంతంలో ఎక్కువగ మధ్యతరగతి రైతులు కౌలుదారులు, దేవాలయ భూముల కౌలుదారులు, హరిజన, గిరిజన రైతులు నానా బాధలకు గురైనారు.

అంతేకాక రెండో పంటకు పోసుకున్న నార్లు పూర్తిగా మునగటంతో నెల్లూరు చెరువు క్రింద రైతులు పూర్తిగా నష్టపోతున్నారు.

అందుచేత ప్రభుత్వం, విత్తనాలు సబ్సిడీ పద్ధతిన సరఫరా చేయాలనీ, తడిసిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తోడ్పడాలనీ, రెండవకారు రైతులకు బ్యాంకుల ద్వారా బుణాలివ్వాలనీ, నెల్లూరు పట్టణ సి. పి. ఐ. ముఖ్యులు శ్రీ జి. వెంకటరెడ్డి, తెలుగుదేశం కార్యకర్త శ్రీ అరిగెలదోడ్ కోదండరామయ్య పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. (వి)

బైపాస్ రోడ్డుకై విజ్ఞప్తి

బాపట్ల, ఫిబ్రవరి 21: బాపట్ల పట్టణానికి 5 కి. మీ. దూరంలో సముద్ర తీరం వద్ద సూర్యలంక ఎయిర్ పోర్టు స్టేషన్ వుంది. దీనితాలూకు భారీ శకటాలు రైల్వే స్టేషన్ నుంచి పట్టణం మధ్యగా రద్దీగా వుండే బజార్ల నుంచి అనేక మెలికలు తిరుగుతూ అతి ప్రయాసతో నడుపుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. ఎట్టి ప్రమాదమైనా ఎప్పుడైనా జరగవచ్చు. ఈ విషయం అటు ప్రభుత్వానికి గాని ఇటుమున్సిపాలిటీ వారికి గాని పట్టినట్లు లేదు.

ఈ భారీ శకటాలు రైల్వే స్టేషన్ నుంచి సునాయాసంగా వెళ్లాలంటే ఒక బైపాస్ రోడ్డు అవసరం. దీని ఖర్చు ప్రభుత్వం భరించాల్సిందే. లేదా మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేసి పని పూర్తి చేయించాలి. రోడ్డుకు ఇరువైపులా బైపాస్ తుమ్మ చెట్ల పొదలు దట్టంగా వుండి ఒక్క వాహనం మాత్రమే పోగలుగుతున్నది. వాటిని తొలగించి రోడ్డు వెడల్పు చేయాల్సిన అవసరం వుంది. పర్వదినాల్లో సముద్ర స్నానానికి వచ్చే శకటాలు, ఆర్. టి. సి. బస్సులు ఎక్కడివక్కడ ఆగిపోయి గంటల తరబడి ప్రజలు ఇక్కట్లు పాలవుతున్నారు. ఎయిర్ పోర్టు స్టేషన్ కోసమైనా రోడ్డు బాగుపడుతుందేమో నని ప్రజలు ఎదురు చూస్తున్నారు. (వి)

గుజరాత్ బడ్జెట్‌లో రు 51 కోట్ల లోటు

గాంధినగర్, ఫిబ్రవరి 21 : 1984—85 బడ్జెట్‌ను గుజరాత్ ఆరిక మంత్రి శ్రీ సనత్‌మెహతా నేడు శాసన సభలో ప్రవేశపెట్టారు. కొత్త బడ్జెట్‌లో 50.65 కోట్ల రూపాయలు లోటుఉంది.

నెల్లూరుకౌన్సిల్ సమావేశం: తె. దే. సభ్యుల నిష్క్రమణ

నెల్లూరు, ఫిబ్రవరి 21: ఈ ఏడాది బడ్జెట్‌లో ఏర్పాటు లేనప్పటికీ, ఇంకా అనేక పనులు పూర్తి కావలసి వున్నప్పటికీ మరో 7 లక్షల రూపాయలు ఖర్చుకాగల పనులను సోమవారం వాడు నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించింది.

కౌన్సిల్ అత్యవసర సమావేశానికి చైర్మన్ శ్రీ ఎస్. మాలకొండయ్య అధ్యక్షత వహించారు.

వైస్ చైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి నాయకత్వంలో 7 గురు తెలుగుదేశం కౌన్సిలర్లు తమ అనుమతిని తెలియజేస్తూ సమావేశం నుండి నిష్క్రమించారు.

చైర్మన్ వర్గం ప్రతిపక్ష సభ్యులు మొత్తం 14 మంది ఒక వైపు, తెలుగుదేశంసభ్యులు 7 గురు మరో వైపు ఈ విషయం పై వివాదం పడ్డారు.

కొత్త పనులకు బడ్జెట్ ప్రతిపాదన వుందా, ఎజెండాలో ఈ పనులను చేర్చారా అని శ్రీ వివేకానందరెడ్డి ప్రశ్నించారు.

బడ్జెట్‌లో ప్రతిపాదన వుందని, దాన్ని వివరించవలసిన అవసరం లేదని చైర్మన్ చెప్పారు.

చైర్మన్ నియంతృతత్వ వ్యవహారిస్తున్నారని వైస్ చైర్మన్, తె. దే. సభ్యులఆన్నారు ఈ పనులను చెందర్లు పిలిచి యిచ్చేదీ, నామినేషన్ పద్ధతి పై యిచ్చేదీ చైర్మన్ చెప్పడం లేదని అంటూ తె. దే. సభ్యులు, సమావేశం నుండి నిష్క్రమించారు.

వారు నిష్క్రమించిన తరువాతఎజెండాలోని అంశాలన్నింటినీ చైర్మన్ ఆమోదించారు.

చైర్మన్ తనకు అనుకూలమైన వారికి నామినేషన్ పద్ధతిపై పనులను అప్పగిస్తున్నారని శ్రీ వివేకానందరెడ్డి పత్రికల వారితో చెప్పారు.

ఇప్పుడు కొత్తగా ఆమోదించినపనులు అత్యవసరమైనవి కావని, వాహనాల రద్దీ లేని కపాడిపాలెం రోడ్డులో స్పీడ్ బ్రేకర్లను మంజూరు చేయడమే దీనికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. (వి)

—o:o—

చెరకు పిప్పితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి: తమిళనాడు ఆలోచన

మద్రాసు, ఫిబ్రవరి 21 : రాష్ట్రంలో సహకార చక్కెర మిల్లుల నుంచి వచ్చే చెరకుపిప్పిని ఉపయోగించి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. పాన్నియన్ నేడు శాసనసభలో తెలిపారు.

తిరుచిరాపల్లిలోని భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ ఇందుకు సంబంధించి తయారుచేసిన నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

గాలిలో కాల్పులు: హత్య నివారణ

నెల్లూరు, ఫిబ్రవరి 21: ఈ నెల 17 సాయంత్రం బిట్రగుంటకు చెందిన నల్లబోయిన త్రిమోతి మరి 24 గురు మారణాయుధాలు, గొడ్డళ్లు, బల్లెములు, కత్తులు తీసుకొని సతుపతి తిరుపాల్ అను వానిని హత్య చేయాలనే తలంపుతో దాడి చేశారు. తిరుపాల్, అతని సోదరుడు, భార్య, బిడ్డలతోనూ, యితర స్త్రీలతో పారిపోయి, బిట్రగుంట పోలీస్ స్టేషన్‌కు వచ్చి రక్షణ కోరాడు.

అతనికొరకై ప్రత్యర్థులు పోలీస్ స్టేషన్‌పై దాడి చేసినప్పుడు పోలీస్ హెచ్చరించినా ఫలితం లేనందున పోలీసులు ముందు లాఠీ చార్జీ చేసి దాని వల్లా ప్రయోజనం లేనందున మూకను చెల్లాచెదరు చేయడానికి గాలిలోకి తుపాకులు పేల్చారు. ఎవరూ గాయపడలేదు. బిట్రగుంట పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

సారా అమ్మకంలో వచ్చిన తగాదాలే కారణమని పోలీస్ సూపరింటెండెంట్ అన్నారు,

కరాచీ విమానాశ్రయంలో పెద్ద అగ్నిప్రమాదం

కరాచి, ఫిబ్రవరి 21 : కరాచీ విమానాశ్రయంలో జరిగిన పెద్ద అగ్నిప్రమాదంలో ఒక భవనం తీవ్రంగా (టెర్మినల్ 1 భవనం) తీవ్రంగా దెబ్బతినింది. పొగొట్టుకొన్న వస్తువులను ఉంచే డిపో దగ్ధం అయింది. అందులో వందలాది సామానులు ఉన్నట్లు పేర్కొనబడింది. అగ్నిప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ కావచ్చని అంటున్నారు. అయితే విధ్వంసక చర్య కాదని గట్టిగా చెప్పలేమని కూడా వారు పేర్కొన్నారు. ప్రేలుడు జరిగిన శబ్దం వినపడినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

కరాచీనగరంలో అన్ని ప్రాంతాల నుంచి రప్పించిన సుమారు 35 అగ్నిమాపక శకటాలకు ఈ మంటలను ఆర్పటానికి 3 గంటలు పట్టింది. కరాచీ నుంచి బయలుదేరినవి, కరాచీ రావలసిన విమానాలను వేరే మార్గాలకు మరలించటంగాని, రద్దు చేయటంగాని జరిగింది.

ఇక్కడకు వచ్చే, వెళ్లే అంతర్జాతీయ విమానాల ప్రయాణికులకు ఉద్దేశించిన విశ్రాంతిశాలలకు జరిగిన నష్టం సుమారు 50 లక్షల డాలర్లు ఉంటుందని విమానాశ్రయ అధికారులు చెప్పారు.

మంటలను ఆర్ప యత్నించిన అగ్నిమాపక సిబ్బంది సుమారు అయిదారు వందల మందిలో ఒక డజనుమంది గాయపడ్డారని అధికారులు తరువాత చెప్పినట్లు రాయిటర్ భోగట్టా. పాకిస్తానులో ఏ విమానాశ్రయానికీ దేశ విభజన తర్వాత ఇంత పెద్ద అగ్నిప్రమాదం జరగలేదని, పాకిస్తాన్ రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ అఫ్తబ్ అహమద్‌ఖాన్ రాయిటర్ వార్తా సంస్థకి తెలిపారు.

అసెంబ్లీలో చిరుకత్తితో తిరుగాడే యువకుని నిర్బంధం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : ఇవాళ అసెంబ్లీలో, తన దగ్గర చిన్న కత్తిని ఉంచుకున్న ఒక యువకుని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

రాత్రి మంత్రివర్గం నుంచి తొలగించబడిన మంత్రి శ్రీ ఎం. రామచంద్రరావు మద్దతుదారులు వూరేగింపు ప్రదర్శన సాగించిన దృష్ట్యా అసెంబ్లీ వద్ద భద్రత ఏర్పాట్లు ఎక్కువ కట్టుదిట్టం చేయబడినవి.

ఆ యువకుని ప్రశ్నలు వేసిన పిమ్మట మందలించి వదలివేయటం జరిగిందని, పోలీసు తెలిపారు.

22 న చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

పొన్నూరు, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారికాంగ్రెస్ కార్యవర్గం సమావేశం ఫిబ్రవరి 22 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని మునిసిపల్ అధ్యక్షుల మండలి భవనం లో జరుగుతుంది. శ్రీ ముప్పన రామారావు అధ్యక్షత వహిస్తారు.

—o:o—

కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్

విజయవాడ, ఫిబ్రవరి 21 : నరిహాడు భద్రతాదళం అధికారుల బృందం తమ దళంలో కానిస్టేబుళ్ళను రిక్రూట్ చేసుకోడానికి యీ నెల 22, 23 తేదీలలో, కృష్ణా జిల్లాకు వస్తున్నారు. శారీరక విద్యార్హతలు కలవారు రిక్రూట్‌మెంట్‌కు హాజరుకావచ్చు.

సహకార హోటళ్లు

(1 వ పేజీ తరువాయి)

ఆయన అన్నారు.

హోటల్ యజమానులు స్వంత డబ్బుతో హోటళ్లు పెట్టడం లేదని, ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక సహాయం తీసుకున్నారని ముఖ్యమంత్రి అంటూ, వారు ప్రభుత్వ విధానాలను సమర్థించకుండా ఆశతో వ్యాపారాత్మకంగా లాభాలు ఆర్జించడానికే ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

సహేనా వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో మండలాలను నిర్ణయించాలన్న సూచనను పరిశీలిస్తామని శ్రీ రామారావు చెప్పారు.

హోటళ్లపై పెత్తనంచేసే అధికారం పోలీసులకు యివ్వలేదని, కేవలం పౌర సరఫరాల శాఖ, రెవిన్యూ శాఖల వారికే యివ్వబడిందని ఆయన చెప్పారు.

మహిళపట్ల అమర్యాద: ఉన్నతాధికారి సస్పెన్షన్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : సాంఘిక సంక్షేమ శాఖలో ఉప కార్యదర్శిగా ఉన్న ఐ. ఏ. ఎస్. అధికారి శ్రీ ఎ. పి. రావు ఒక స్త్రీ పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించారనే ఆరోపణపై సస్పెండ్ చేయబడినట్లు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు శాసనసభలో వెల్లడించారు.

జనవరి 18వ తేది రాత్రి మాజీ మునిసిపల్ కమిషనర్ శ్రీ కె. లక్ష్మణరావు ఇంటిలో ఆయన భార్య పట్ల ఐ. ఏ. ఎస్. అధికారి అమర్యాదకరంగా ప్రవర్తించినట్లు, ఆరోపణ వచ్చిందని, నగర పోలీసు కమిషనర్ ప్రభుత్వానికి తెలియజేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ లక్ష్మణరావు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై అధికారిని అరెస్ట్ చేసి, అతనిపై కేసు నమోదు చేశారని, అధికారి వ్యక్తిగత పూచీకత్తుమీద విడుదలయ్యారని శ్రీ రామారావు చెప్పారు.

అధికారి సస్పెన్షన్‌ను ముఖ్యమంత్రి గట్టిగా సమర్థించారు. అధికారి అప్పుడు తప్పుతాగి ఉన్నాడనీ, అతనిపై తగిన చర్య తీసుకోవడం అవసరమనీ ముఖ్యమంత్రి అన్నారు.

కేసు దర్యాప్తులో ఉన్నందున ఇంకా వివరాలను వెల్లడించడానికి శ్రీ రామారావు నిరాకరించారు.

కావలెను

ఒక ప్రముఖ వార్తాపత్రికసంస్థ వెలువరించే దిన,వార,మాస పత్రికలకి ఖమ్మం / ప్రకాశం జిల్లాలలో చందాదారులను చేర్చేందుకు సేల్స్ ప్రమోటర్‌లు కావాలి. ఈ రంగంలో అనుభవం గల స్థానికులకి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దరఖాస్తులను, బాక్సు నెం. 7, C/o ఆంధ్రపత్రిక, విజయవాడ-2కి పంపాలి.

టి. పి. ఎస్. హౌసింగ్ ప్రదర్శనలు

HOUSING PVT. LTD.

హైదరాబాద్‌లో ఇంటి స్థలము (ప్లాటు) గజము రూ. 22/50, రూ. 27/–, రూ.31/50, రూ 36/–, రూ.70/–లేక ఒక చక్కని ఇంటిని E.W.S. Rs. 29,000/–, L.I.G. Rs. 53,000/–, M.I.G. Rs. 75,000/– రేంజిలో ఎంపికచేసి, 3 నుండి 15 సంవత్సరాల సులభ వాయిదా పద్ధతులలో స్వంతం చేసుకొని ఎన్నో పట్టణాలలో గల మా వేలాది కస్టమర్లలలో మీరు ఒకరు కండి. ఈ ధరలు ఇంటి స్థలము, రిజిస్ట్రేషన్ ఖర్చులు, రోడ్ డెవలప్‌మెంట్, నీటి సదుపాయం, విద్యుచ్ఛక్తి మొదలయిన వాటితో కలిపి.

ఎగ్జిబిషన్‌లో బుక్ చేసిన వారికి ప్రత్యేక తగ్గింపు. మీ డబ్బుకు నూరు శాతము గ్యారంటీ మరియు మీ పెట్టుబడి ఊహించనంత త్వరగా ఎన్నో రెట్లు పెరగగల సువర్ణావకాశం.

వివరములకు ఈ క్రింది హౌసింగ్ ఎగ్జిబిషన్‌లను దర్శించండి.

18 ఫిబ్రవరి నుండి 28 ఫిబ్రవరి వరకు హోటల్ మానసరోవర్, కాకినాడ-1.

25 ఫిబ్రవరి నుండి మార్చి 4, 1984 వరకు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపము, జామ్‌పేట, రాజమండ్రి-3.

మార్చి 4 నుండి 14 వరకు హోటల్ దాల్ఫిన్, విశాఖపట్టణము.

రిజిస్టర్డ్ ఆఫీసు : టి.పి.ఎస్. హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 2-2-140, MG రోడ్, సికిందరాబాద్.
హెడ్ ఆఫీసు : 114, కాబా కాంప్లెక్స్, 61, రాణిగంజ్, సికిందరాబాద్. Tel 73722.